జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 28 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 51 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్టి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు

- కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీ
- ఎక్స్ వేదికగా వెల్లడించిన లెఫ్టినెంట్ గవర్నర్

న్యూఢిల్లీ,ఏప్రిల్27(ప్రజాజ్యోతి): కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ లో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటుకానున్నట్టు లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా సోమవారంనాడు

మిగతా1 2లో..

## త్వరలోనే తెలంగాణలో సర్ ప్రక్రియ

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

హైదరాబాద్,ఏప్రిల్27(ప్రజాజ్యోతి): త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పక్రియను భారత ఎన్నికల సంఘం నిర్వహించనున్నదని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం త్వరలో

మిగతా 2లో..



## బీఆర్ఎస్‌కు గతమే..
# భవిష్యత్ లేదు

**ఉద్యమంలో ఏది మాట్లాడినా చెల్లింది**

- కవిత పార్టీ కుటుంబ గూడుపుఠాణి
- కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలనే కోరుకుంటా
- ఆయన చావాలని తానెప్పుడూ కోరుకోలేదు
- కాళేశ్వరంపై సీబీఐ విచారణ తరువాతే చర్యలు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్27(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది.. భవిష్యత్ లేదని, ఉద్యమ సమయంలో అప్పుడు ఎలా మాట్లాడినా ప్రజలు సహించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్‌గా మాట్లాడారు. కవిత కొత్త పార్టీ ఏర్పాటుపైనా ఆయన స్పందించారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటే అని విమర్శించారు. వాళ్లు తెచ్చిపెట్టుకున్న నటనను ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పార్టీకి మనుగడ లేదు. అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారు. కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో సంబంధాలు లేవు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి. ఆయన చావును నేనెందుకు కోరుకుంటానన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే మాకు మంచిది. ఆయన మరమనిషో కాదో.. కుటుంబ సభ్యులకే తెలుసు. వివక్ష లేని పాలన మాది.. మాకు ప్రతిపక్షమే లేదు అని సీఎం అన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను

మిగతా 2లో..

## మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

- మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రాధాన్యం
- మహిళలను అన్నరంగాల్లో ఆదర్శంగా నిలిపాం
- మహిళాభివృద్ధికి తెలంగాణ బ్రాండ్ కావాలి
- గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నాం
- మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు
- అన్నిరంగాల్లో మహిళా రిజర్వేషన్ల కాంగ్రెస్ ఘనతే
- స్పందన బృందాల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్27(ప్రజాజ్యోతి): అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు, చిన్నారులకు రక్షణ మొదటి ప్రాముఖ్యతగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ దేశంలో, నగరంలో వీరికి రక్షణ ఉంటుందో.. అక్కడ అభివృద్ధి ఎక్కువగా జరుగుతుందన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో

మిగతా 2లో..

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్

**ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా**

**హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తదితరులు**



హైదరాబాద్,ఏప్రిల్27(ప్రజాజ్యోతి): ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్ లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రమాణ స్వీకారం అనంతరం

మిగతా 12లో..

## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం

- సెంట్రల్ హాలును త్వరగా పూర్తి చేయాలి
- పబ్లిక్ గార్డెన్‌లో సభ్యులకు క్లబ్ ఏర్పాటు
- స్పీకర్, మండలి చైర్మన్‌తో సీఎం సమీక్ష

హైదరాబాద్,ఏప్రిల్27(ప్రజాజ్యోతి): అసెంబ్లీ ప్రాంగణం పార్లమెంట్ తరహాలో పనితీరు ఉండేలా అవసరమైన మార్పులు చేపట్టాల్సి ఉందని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో చేపట్టాల్సిన పనులపైన శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్

మిగతా 12లో..

## సీనియర్ పాత్రికేయుడు మధుసూధన్ మృతి

**సిఎం రేవంత్, భట్టి తీవ్ర సంతాపం**

హైదరాబాద్,ఏప్రిల్27(ప్రజాజ్యోతి): ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మారబోయిన మధుసూదన్ గుండెపోటుతో మృతి చెందారు. అపోలో స్పెక్ట్రా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.

మిగతా 2లో..

## త్యాగాల పునాదులపై ఏర్పడ్డదే
# బీఆర్ఎస్

- 14 ఏళ్ల పోరాటంలో తెలంగాణ ను ఐక్యం చేసిన జెండా
- ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ వ్యాప్తంగా ఊరూరా ఎగిరిన బీఆర్ఎస్ జెండా
- అలుపెరగని పోరాటంతో లక్ష్యసాధన
- తెలంగాణ కలను సాకారం చేసిన బిఆర్ఎస్
- పార్టీ ఆవిర్భావం సందర్భంగా కేటీఆర్, హరీష్ ట్వీట్లు



హైదరాబాద్,ఏప్రిల్27(ప్రజాజ్యోతి): దశాబ్దాలుగా అన్యాయనికి గుర్రై నెత్తురు మండిన జాతి ఎత్తిన జెండానే గులాబీ జెండా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జై కేసీఆర్, జైతెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. స్వీయ రాజకీయ శక్తిగా ఎదిగనప్పుడే సమస్యలకు చరమగీతం పాడవచ్చన్నారు. కేసీఆర్25 ఏండ్ల క్రితం జలదృశ్యంలో గులాబీ జెండా ఎత్తిపట్టారని గుర్తు చేశారు. 14 ఏండ్ల తన పోరాటంతో తెలంగాణ జాతిని ఐక్యం చేసి

మిగతా 12లో..

## ఏడుగురు ఆప్ ఎంపీల విలీనానికి రాజముద్ర

- బీజేపీలో చేరినట్లుగా గుర్తించిన రాజ్యసభ ఛైర్మన్
- రాజ్యసభలో 113కు చేరిన బీజేపీ సంఖ్యాబలం



న్యూఢిల్లీ,ఏప్రిల్27(ప్రజాజ్యోతి): ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలో విలీనమవ్వడానికి రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయంతో రాజ్యసభలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ఈ విలీనంతో బీజేపీ సంఖ్యాబలం 113కి పెరిగింది. ఆప్ సభ్యుల సంఖ్య గణనీయంగా

మిగతా 2లో..

## మరో ఆయిల్ టాంకర్‌పై ఇరాన్ దాడి

**మంత్రి మన్‌దీప్ సింగ్ రణ్‌ధావా వెల్లడి**

న్యూఢిల్లీ,ఏప్రిల్27(ప్రజాజ్యోతి): ఒమన్ తీరానికి సమీపంలో మరో ఆయిల్ ట్యాంకర్‌ను ఇరాన్ దళాలు టార్గెట్ చేశాయి. ఈ విషయాన్ని కేంద్రం వెల్లడించింది. షినాస్ పోర్టు సరిహద్దుకు సమీపంలో టోగో దేశ జెండా కలిగిన నౌక ఎమ్‌టీ సిరోన్‌పై ఏప్రిల్ 25న ఈ దాడి జరిగిందని తెలిపింది. ఇరాన్ టార్గెట్ చేసిన నౌకలో భారత సిబ్బంది కూడా ఉన్నారని కేంద్ర ఓడరేవులు, నౌకారవాణా,

మిగతా 12లో..



## రాష్ట్రంలో దైన్యంగా
# రైతుల పరిస్థితి

- ధాన్యం కోనే దిక్కుల లేకుండా పోయింది
- బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలు దుర్మార్గం
- ఒక్కరు కూడా ఎదిరించి మాట్లాడలేక పోయారు
- బీఆర్ఎస్ ఎంపీలు ఉంటే రణరంగం సృష్టించేవారు
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- స్థాయి కమిటీ మినహా అన్ని కమిటీలు రద్దు
- కొత్త కమిటీలు నియమించాలని కేసీఆర్ ఆదేశం



హైదరాబాద్,ఏప్రిల్27: రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేతకావట్లేదని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావడం లేదు. తెలంగాణ గురించి ఎంపీ తేజస్వి సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్, భాజపా ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదు. బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లు. కాళేశ్వరంపై రాజ్యసభలో సీఆర్ పాటిల్ మాట్లాడితే సురేశ్‌రెడ్డి గట్టిగా ఖండించారు. తెలంగాణ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్, భాజపా నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సమయంలో.. హైదరాబాద్ విషయంలో రాజీ పడాలని సోనియా గాంధీ ఎన్నో సార్లు చెప్పారు. కానీ.. నేను ఎప్పుడూ రాజీ పడలేదు.. అది నా చిత్తశుద్ధి అని కేసీఆర్ అన్నారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా బ్రిటిషర్లు భారత్, పాకిస్థాన్‌ను వేరుచేసినట్టు అత్యంత చెత్త విధానంతో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరుచేశారంటూ తేజస్వి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోనే ఉన్న కేంద్రమంత్రులు

మిగతా 2లో..

## బ్రిక్స్ కంపెనీలో కుప్పకూలిన క్రేన్

**ముగ్గురు కార్మికుల దుర్మరణం**

రంగారెడ్డి,ఏప్రిల్27(ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. శంకర్ పల్లి మండలం మహాలింగాపురం దగ్గర ఉన్న ఏసీసీ సిమెంట్ బ్రిక్స్ కంపెనీలో ప్రమాదవశాత్తూ క్రేన్ కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులు మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో మొత్తం 10 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడ్డ కార్మికులను తోటి సిబ్బంది వెంటనే ఆసుపత్రికి తరలించారు.

# సంపాదకీయం

## శాంతి చర్చల పేరుతో దొంగాట!

ప్రపంచం శాంతిగా ఉండడం అటు అమెరికాకుకు, ఇటు ఇజ్రాయిల్‌కు ఇష్టం లేనట్లుగా ఉంది. తానో శాంతి కాముకుడినని చెప్పుకున్న ట్రంప్ చేస్తున్న చర్యలు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచాన్ని అశాంతిలోకి నెట్టాయి. దాదాపు రెండు నెలలు కావస్తుందో. ఇరాన్‌పై దాడిని ప్రారంభించిన ఫిబ్రవరి 28 నుంచి ఎప్రిల్ 28 వరకు ..పరిస్థితులు గమనిస్తూ ఇద్దరూ రావణ కుంభకర్ణుల్లా ప్రపంచం మీద విరుచుకు పడుతున్నారు. ఇరాన్ ప్రత్యక్షంగా మిగతా దేశాలు పరోక్షంగా తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అయినా రక్తం మరిగిన పులిలా ఈ ఇద్దరూ తమ పంతాన్ని వీడడం లేదు. యుద్ధ ముగింపు కోసం ఆడుతున్న నాటకాలు ప్రజలు గమనిస్తు న్నారు. శాంతి చర్చల పేరిట ఇరాన్‌ను గుప్పిట పెట్టుకోవాలని చూస్తున్నారు. గల్ఫ్ చమురు ఉత్పత్తిలో ఎదురవుతున్న అంతరాయం అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను కుదిపేస్తోంది. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తలెత్తడానికి ముందు ఉత్పత్తి అయిన ముడి చమురుతో పోలిస్తే రోజుకు సుమారు 14.5 మిలియన్ బ్యారల్స్ ఉత్పత్తి నిలిచిపోయింది. అంటే ఘర్షణకు ముందు జరిగిన ఉత్పత్తిలో 57 శాతం పడిపోయిందని తెలుస్తోంది. పనిలోపనిగా భారత్ చైనాలను నరక కూపాలని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన మూర్ఖత్వాన్ని బయటపెట్టాయి. ఇరాన్‌పై ఒత్తడి పెంచడం తప్ప ఇప్పటి వరకు జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. రసాయన ఆయుధాలు ఉన్నాయని గతంలో ఇరాక్‌పై దాడి చేసి, ఇరాక్ అధ్యక్షుడు సద్దం హుస్సేన్‌ను బలి తీసుకున్నారు. అక్కడ రసాయన ఆయుధాలు లేవని తేలింది. ఇప్పుడు ఇరాన్‌లో యురేనియం ఉందని, అణ్వాయుధాలు ఉన్నాయని బుకాయించి ఇరాన్‌పై పనిగట్టుకుని దాడి చేశారు. దేశాధినేత ఖమేనని మట్టుపెట్టారు. రెండు నెలలుగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం ఏర్పడ్డా పట్టించుకోవడం లేదు. స్వదేశంంలో ట్రంప్‌కు విపరీతమైన వ్యతిరేకత వస్తున్నా లెక్క చేయడం లేదు. ఈ క్రమంలో ఇస్లామాబాద్ వేదికగా శాంతి చర్చలు ముందుకు సాగడం లేదు. అమెరికా, ఇజ్రాయిల్ డబుల్‌గేమ్ ఆడుతున్నాయనే చర్చ నడుస్తోంది. ఓ వైపు శాంతి చర్చలంటూ దౌత్యం నడుపుతూ.. మరోవైపు అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకల్ని మెహరింప జేస్తోంది. హర్మూజ్‌పై పట్టు సాధించే ప్రయత్నం చేస్తోంది. ఇరాన్‌ను దిగ్బంధించే యత్నాలను యానుకో లేదు. ఇరాన్, అమెరికా మధ్య చాలా అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరినా, కొన్ని విషయాలు ఒప్పందానికి అడ్డంకిగా మారాయని తెలుస్తోంది. ముఖ్యంగా 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధిని నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఇరాన్ అంగీకరించాల్సిందేనని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఇదే అంశంపై విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయకూడదన్నదే తమ ఏకైక లక్ష్యమని ట్రంప్ వెల్లడించారు. లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా, ఇజ్రాయిల్ వైమానిక దాడులతో జనావాసాలపై విరుచుకుపడుతూనే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాతో శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్నదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు.శాంతి చర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పెజెష్కియాన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన పాక్ ప్రధానితో చెప్పినట్లు ఓ మీడియా వెల్లడించింది. ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించడం అసాధ్యమని పేజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షలను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదన్న తన షరతును ట్రంప్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇరాన్ తమను టెలిఫోన్‌లో సంప్రదించవచ్చునని, వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మాట్లాడవచ్చునని ట్రంప్ చెప్పారు. హోర్ముజ్ జలసంధి నుంచి మందుపాతరలను తొలగించే పనిలో అమెరికా నౌకాదళం నిమగ్నమైందని ట్రంప్ తెలిపారు. ఇస్లామాబాద్ నుంచి వెళ్లిపోయిన తర్వాత ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందించారు. ఇప్పటికే తాము ఒక ఫ్రేమ్ వర్క్‌ను పాకిస్తాన్‌కు అందించామని తెలిపారు. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఇది ఒక మంచి మార్గమని ఆయన చెప్పారు. శాంతి చర్చలపై అమెరికాకు నిజంగా ఆసక్తి ఉందా అన్నది అనుమాన మేనని కూడా అన్నారు. ఇకపోతే త్తిడి, బెదిరింపు, స్వాధీనాల నడుమ ఒప్పందం ఎలా సాధ్యపడుతుందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రశ్నించారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో జరిపిన టెలిఫోన్ సంభాషణ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్య చేశారని ఇరాన్‌కు చెందిన మెహర్ వార్తా సంస్థ తెలిపింది. చర్చలు, కాల్పుల విరమణ సందర్భాల్లో అమెరికా పదేపదే ఉల్లంఘనలకు పాల్పడుతూనే ఉన్నదని, నిర్బంధాలకు తెగబడుతోందని ఆయన అన్నారు. ఇరాన్ ఓడరేవులపై నిషేధం కాల్పుల విరమణ అవగాహనకు తూట్లు పొడవడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ శుద్ధి చేసిన 400 కిలోల యురేనియంను తనకు అప్పగించాలని అమెరికా కోరుతుండగా ఇరాన్ ససేమిరా అంటోంది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా ఆంక్షలు ఎత్తివేసే వరకూ హోర్ముజ్ జలసంధిని దిగ్బంధిస్తామని ఇరాన్ తేల్చి చెప్పింది. ఒప్పందం కుదిరే వరకూ నిర్బంధం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటున్నారు. మొత్తంగా చర్చల పీటముడి వీడేలా లేదు. ప్రపంచం ప్రశాంతంగా నిద్రపోయేలా కూడా లేదు.

## రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

మొదటిపేజీ తరువాయి..

కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా 16మంది రాష్ట్ర ఎంపీలు ఎవరూ దానిపై కనీసం అభ్యంతరం తెలుపకుండా మౌనంగా ఉ న్నారని.. అదే పార్లమెంట్‌లో మన ఎంపీలు ఉండుంటే తేజస్వి సూర్య మాట్లాడిన మాటలకు రణరంగం చేసేవాళ్లు అని పార్టీ అంతర్గత సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ 16 మంది కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణలో పుట్టలేదా? వాళ్లకు తెలంగాణ పౌరుషం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీ తేజస్వి సూర్య అనే వెధవ మాట్లాడిన మాటలను ఎందుకు ఎండగట్టలేదని నిలదీశారు. అదే ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉ న్నా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పించేటోళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండి పౌరుషంగా లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగం నుంచి ఇతర అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా నిలబెట్టామని కేసీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం భూముల కబ్జాల్లో నంబర్‌వన్, కూలగొట్టడంలో నంబర్‌వన్‌గా నిలబట్టే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయలేని స్థితిలో చేతకానితనంతో ఉన్నదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లు లేకపోవడం వల్ల రైతన్నలు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే తీవ్రంగా బాధ అవుతుందని అన్నారు. చిల్లర కూతలు, చిల్లర మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి, మంత్రులను చూస్తే జాలి వేస్తుందని అన్నారు. ఇక ఈ అంతర్గత సమావేశంలోనే జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ కార్యవర్గానికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని పార్టీ జనరల్ సెక్రటరీగా ప్రకటించారు.

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ రాష్ట్ర స్థాయి కమిటీ మినహా అన్ని కమిటీలను రద్దు చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే అన్ని స్థాయిల కమిటీలను నియమించాలని కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త కమిటీలకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ బాధ్యతలను కేటీఆర్‌కు అప్పగించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కేసీఆర్ సూచించారు. బుక్ మీదనే కాకుండా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో సభ్యత్వాలు నమోదు చేయాలని ఆదేశించారు.

## బీఆర్ఎస్‌కు గతమే.. భవిష్యత్ లేదు



మొదటిపేజీ తరువాయి..

హైకోర్టు తప్పుపట్టలేదని సీఎం అన్నారు. సాంకేతిక లోపాలున్నాయని మాత్రమే చెప్పిందని.. నివేదిక ఆధారంగా చర్యలు వద్దని కోర్టు చెప్పిందన్నారు. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ తర్వాతే చర్యలు ఉంటాయన్నారు.మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్యంపై తాను ఎప్పుడూ నెగటివ్‌గా ఆలోచించలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ తనకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని, శత్రువు కాదని అన్నారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉండటం తనకే మంచిదని, రాజకీయంగా ఎదుర్కోవడం సులభమవుతుందని వ్యాఖ్యానించారు. విశ్రాంతి తీసుకుంటున్న ప్రజా ప్రతినిధి గురించి చెడు కోరుకోవడం తన స్వభావం కాదని తెలిపారు. కేసీఆర్‌కు గాయమైనప్పుడు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించానని, అసెంబ్లీకి వచ్చినప్పుడు కూడా ఆయన్ను కలిసి యోగక్షేమాలు అడిగానని రేవంత్ రెడ్డి తెలిపారు. రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా గౌరవం ఉందని పేర్కొన్నారు. కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన కుటుంబ సభ్యులే కోరుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ బతికి ఉంటే తమకు అధికారం రాదని ఆయన కుటుంబ సభ్యులే భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలని మంత్రులతో ప్రకటనలు చేయించారని ఆరోపించారు. అధికార పంపకాల విషయంలో తేడాలు రావడంతో కుటుంబంలో విభేదాలు వచ్చాయని అన్నారు. అయితే, వాళ్లంతా ఒక్కటేనని వ్యాఖ్యానించారు. అనుబంధ సంఘాలను ప్రభుత్వంపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను ఇప్పటికే రెండుసార్లు ఓడించానని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్‌కు ఓటమి కొత్త విషయం కాదని, అలాగే గెలుపు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదని అన్నారు. మహేష్ గౌడ్ వర్సెస్ కేసీఆర్‌గా జరిగిన స్థానిక సంస్థల పోరులో కూడా కేసీఆర్ ఓటమి చవిచూశారని గుర్తు చేశారు. తాము వివక్ష లేకుండా ప్రభుత్వం నడుపుతున్నామని, అన్ని వర్గాల ప్రజలకూ సమన్యాయం చేస్తూ పాలన కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

స్పందన బృందాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు పెద్దపీట వేసింది. గతంలో షీ టీమ్స్ ఏర్పాటు చేస్తే.. 'స్టాండ్ విత్ హర్' అని ప్రత్యేక కార్యక్రమం చేపట్టాం. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ పోలీసులు స్పందన పేరుతో మరో కార్యక్రమం తీసుకొచ్చారు. వారికి తక్షణ రక్షణ కోసం ఈ టీమ్స్ పని చేస్తాయి. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ముందుంది అని చెప్పేందుకే నేను ఈ కార్యక్రమానికి హాజరయ్యానని సీఎం అన్నారు. అమెరికా లాంటి దేశాల్లోనే మహిళలకు ఓటు హక్కు వచ్చేందుకు ఎన్నో ఏళ్లు పట్టింది. స్వాతంత్య్రం రాగానే భారత్‌లో మహిళలకు నెహ్రూ సమాన హక్కు కల్పించారు. ఇప్పుడు అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థాయిల్లో ఉ న్నారు. కానీ ఇంకా కొన్ని చోట్ల వారిపై వివక్ష ఉంది. కానీ మనదేశంలో దేశ ప్రధాని గా, లోక్ సభ స్పీకర్ గా, రాష్ట్రాల గవర్నర్లు, న్యాయమూర్తులు గా మహిళలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది.. మహిళా విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చి పరిపాలన లో కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యం చేసిందన్నారు. చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ల కోసం 2013 లోనే బిల్లును కాంగ్రెస్ ఆమోదించిందని గుర్తు చేశారు. ఇప్పటికి కొన్ని విషయాల్లో మహిళలపైన వివక్ష ఉంది.. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే మహిళలకు రక్షణ కల్పించాలి, పిల్లలకు భద్ర త ఇవ్వాలని మా ప్రభుత్వం భావించిందన్నారు. స్పందన ద్వారా తక్షణమే బాదిత మహిళలకు మానసిక భద్రత కల్పిస్తారు.. సమస్య వచ్చినప్పుడు నా పక్కన నిలబడుతుందన్న విశ్వాసాన్ని మా ప్రభుత్వం కల్పిస్తోంది.. తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న సందేశం ఇవ్వడం కోసం నేను ఈ కార్యక్రమంలో పాల్గొన్నాను.. సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించడం కాదు.. అసలు సమస్యనే రాకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత మనపైన ఉ ందన్నారు. మహిళల బాధలో అండగా నిలబడి ధైర్యాన్ని ఇచ్చే సామాజిక బాధ్యత అందరిపైన ఉందని, ప్రభుత్వ ప్రతి సంక్షేమ కార్యక్రమాల్లో మహిళలకు పెద్ద పీట వేస్తున్నాం అని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళలపేరుతో ఇస్తున్నాం.. మహిళకు ఆర్థిక స్వాలంబన వచ్చినప్పుడు కుటుంబం సమాజంలో నిలబడుతుంది..మహిళా సాధికారిత ను అమలు చేయడం ముఖ్యం.. 67 లక్షల మంది స్వయం సహాయక మహిళా సంఘాలకు 60 వేల కోట్ల రూపాయల బ్యాంక్ రుణాలను అందజేశాం.. రాష్ట్రంలోని కోటీ మంది మహిళలకు సారె పేరుతో ఇందిరమ్మ చీరలు ఇచ్చాం.. 28 నెలల్లో మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేసింది.. ఉచిత బస్సు ప్రయాణాన్ని పకడ్బందీగా అమలు చేయడం వల్ల ఆడబిడ్డలకు 10 వేల కోట్లు ఆదా చేసుకున్నారు.. స్వయం సహాయక సంఘాలకు 1000 బస్సులను కొనిచ్చి ఆర్టీసీకి లీజు ఇప్పించాం.. 1000. మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్ల ను స్వయం సహాయక మహిళలకు ఇప్పించాం.. ప్రభుత్వ ఆఫీసుల్లో ఇందిరమ్మ క్యాంటీన్లను స్వయం సహాయక మహిళలతో ఏర్పాటు చేయించాం.. అన్ని జిల్లాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలకు భవనాలు ఏర్పాటు చేశామని సిఎం రేవంత్ అన్నారు. నారాయణపేటలో స్వయం సహాయక మహిళా సంఘాలతో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయించాం.. 26 వేల ప్రభుత్వ పాఠశాలల నిర్వహరణను మహిళా సంఘాలకే అప్పగించాం..26 లక్షల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ లు కుట్టే బాధ్యతను స్వయం సహాయక మహిళలకు ఇచ్చాం..హైటెక్ సిటీ దగ్గర 1000 కోట్ల విలువ చేసే మూడున్నర ఎకరాల్లో మహిళా శక్తి స్టాల్స్ ను ఏర్పాటు చేశాం.. అమెజాన్ తో ఒప్పందం చేసుకుని ఆడబిడ్డల తయారు చేసే ఉత్పత్తులను అమ్మే విధంగా చేశాం.. 2034 నాటికి వన్ ట్రిలియన్ , 20247 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గా చేయాలని ప్రభుత్వం లక్ష్యం గా పెట్టుకుందని,ఇది జరగాలంటే మహిళలకు భద్రత ఉండాలని సిఎం అన్నారు. సమాజం నిలబడాలంటే మహిళలు తమ కాళ్లపైన తాము నిలబడాలి.. ఎంత ఆర్థిక ప్రగతి సాధించినా పిల్లలు సరైన దారిలో నడవకపోతే అంతా వృథా.. పంజాబ్ లాంటి రాష్ట్రంలో మన కళ్ల ముందే డ్రగ్స్ వల్ల యువత నిర్వీర్యం అయింది.. వ్యసనాలబారి న పడి ఆ రాష్ట్రం కోలుకోని స్థితిలో ఉంది.. స్కూల్స్ ముందు చిన్న చిన్న దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నారు.. మత్తుకు బానిసలైన వారు, గంజాయి తీసుకుంటున్న వారే ఎక్కువ మంది మహిళలు, చిన్న పిల్లలపైన అకృత్యాలకు పాల్పడుతున్నారు.. ఈగల్ ఫోర్స్ ను మా ప్రభుత్వం తీసుకువచ్చి డ్రగ్స్ పైన కఠినంగా వ్యవహరిస్తోంది.. ఎంత పెద్ద వారు ఉన్నా, సెలబ్రేటీల్స్ ఉన్నా , ప్రజా ప్రతినిధులు ఉన్నా వదలకుండా అరెస్టు చేస్తున్నాం.. ఇటీవల డ్రగ్స్ కేసులో ప్రజాప్రతినిధులను కూడా అరెస్టు చేశాం.

## లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌కు ఎల్జీ ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ప్రకటించారు. ఇదొక చరిత్రాత్మకమైన రోజని, ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని పేర్కొన్నారు. ప్రస్తుతం లద్దాఖ్‌లో లెహ్, కార్గిల్ జిల్లాలు ఉన్నాయి. కొత్తగా ఆమోదించిన ఐదు జిల్లాలతో వీటి సంఖ్య ఏడుకు చేరుకుంటుందని సక్సేనా తెలిపారు. కొత్తగా ఏర్పడనున్న జిల్లాల పేర్లను నుబ్రా, షామ్, చాంగ్‌థాంగ్, జన్‌స్కర్, ద్రాస్‌గా ఆయన పేర్కొన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో పరిపాలనా సౌలభ్యం పెరుగుతుందని, వృద్ధి, ఉపాధికి కొత్త మార్గాలు ఏర్పడతాయని తెలిపారు. పాలనను నేరుగా ప్రజల దగ్గరకు తీసుకు వెళ్లడంతో ఈ ప్రాంతం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ పరివర్తనాత్మక నిర్ణయానికి 2024 ఆగస్టులో హోం శాఖ ఆమోదం తెలిపిందని అన్నారు. ఏరియా పరంగా లద్దాఖ్ అతిపెద్ద కేంద్ర పాలిత ప్రాంతం కాగా, జనాభా పరంగా చిన్నది. చైనా, పాకిస్థాన్‌తో 86,904 చదరపు కిలోమీటర్ల సరిహద్దు కలిగి ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఇక్కడ 2.74 లక్షల జనాభా ఉన్నారు. కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను రద్దు చేసిన తర్వాత 2019 ఆగస్టు 5న జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా కేంద్ర ప్రభుత్వం విభజించింది. లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతం నేరుగా కేంద్ర హోం శాఖ పాలనలో ఉంది.

## త్వరలోనే తెలంగాణలో సర్ ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి..

విడుదల చేయనుంది. చట్టం ప్రకారం ఓటర్ల జాబితాను సవరించడానికి భారత ఎన్నికల సంఘానికి అధికారాలు ఉన్నాయి. ఓటర్ల జాబితా సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఎన్నికకు ముందు లేదా అవసరాన్ని బట్టి సవరణ చేయాలని కమిషన్ ఆదేశిస్తుంది. ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో తరచూ జరిగే వలసల వల్ల ఓటర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేరు నమోదు చేసుకోవడం, మరణించిన ఓటర్ల పేర్లు తొలగించకపోవడం వల్ల పలు సమస్యలు ఏర్పడ్డాయన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ఈ ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను భారత ఎన్నికల సంఘం చేపట్టిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉ న్న ఓటర్ల జాబితాలో నమోదైన ఓటర్ల వివరాలను 2002లో జరిగిన చివరి సవరణద్వారా ఉన్న వారి పేర్లు లేదా వారి బంధువుల పేర్లతో సరిపోల్చే పక్రియను నిర్వహిస్తున్నారు. ఈ వివరాలను ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారంలో నమోదు చేయాలి. ఓటర్లు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్ ఎంపిక ద్వారా




తెలుసుకోవచ్చు. పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్ల జాబితా రూపంలో కూడా అందుబాటులో ఉంది. తమ పోలింగ్ స్టేషన్ తెలిసిన వారు కూడా తమ పేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇక ఓటరు పేరు 2002 ఎన్నికల జాబితాలో కనపడకపోతే, అతను/ఆమె ఆ సమయంలో నమోదు కాలేదని అర్థం. అటువంటి సందర్భంలో, వారి తల్లిదండ్రులు లేదా తాతముత్తాతల వివరాలను వెతికి, వాటిని ఎన్యుమరేషన్ ఫారంలో నమోదు చేసుకోవాలని సూచించారు. 2002 ఓటర్ల జాబితా ముద్రిత ప్రతులు బూత్ లెవెల్ ఆఫీసర్ వద్ద అందుబాటులో ఉంటాయని, వారు మీకు సహాయం చేస్తారని తెలిపారు. ఎన్యుమరేషన్ దశలో ఓటర్లు ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదు. అయితే, 2002 జాబితాతో సరిపోల్చలేని ఓటర్లకు నోటీసులు జారీ చేయబడతాయన్నారు. వారి అర్హతను నిరూపించడానికి పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.

## ఏడుగురు ఆప్ ఎంపీల విలీనానికి రాజముద్ర

మొదటిపేజీ తరువాయి..

తగ్గింది. ఆప్ నుంచి రాఘవ్ చద్దా, సాందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతీ మాలివాల్ సహా ఏడుగురు రాజ్యసభ సభ్యులు బీజేపీలోకి ఫిరాయించారు. వీరి విలీనానికి రాజ్యసభ ఛైర్మన్ ఆమోదం తెలపడంతో వారంతా బీజేపీ సభ్యులయ్యారు. విలీనం తర్వాత తమను బీజేపీ ఎంపీలుగానే పరిగణించాలని కోరుతూ ఈ ఏడుగురూ రాజ్యసభ ఛైర్మన్‌కు వినతి పత్రం సమర్పించారు. దానికి తాజాగా ఆమోదం లభించింది. కాగా, తమ పార్టీ నుంచి బీజేపీలోకి ఫిరాయించిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలను సస్పెండ్ చేయాలని కోరుతూ ఆప్ ఆదివారం రాజ్యసభ ఛైర్మన్‌కు వినతిపత్రం సమర్పించింది. కేంద్ర సంస్థలను ఉపయోగించి తమ నాయకులను ఒత్తిడి చేసి బీజేపీలోకి చేర్చుకున్నారని ఆరోపించింది. ఈ అంశంపై చట్టపరమైన పోరాటం కూడా కొనసాగుతుందని తెలిపింది. ఆ పార్టీకి చెందిన ఏడుగురు ఎంపీలు ఇటీవల బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే ఆ విలీన పక్రియను సోమవారం రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదించారు. దీంతో రాజ్యసభ వెబ్‌సైట్ ప్రకారం.. ఆమ్ ఆద్మీ పార్టీ



ఎంపీల సంఖ్య 10 నుంచి మూడుకు పడిపోయింది. ఇక బీజేపీ సంఖ్య 106 నుంచి 113కు చేరింది. ఇక రాజ్యసభలో ఎన్డీఏ బలం ఇప్పడు 141 నుంచి 148కి పెరిగింది. దీంతో రాజ్యసభలో మెజారిటీ మార్క్ అయిన 123 సంఖ్యకు బీజేపీ చేరువు అవుతున్నట్లు తెలుస్తోంది. బీజేపీలో చేరినట్లు ఆమ్ ఆద్మీ పార్టీలు సమర్పించిన విలీన లేఖపై రాజ్యసభ ఛైర్మెన్ రాధాకృష్ణన్ న్యాయపరమైన అభిప్రాయాన్ని తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏడుగురు ఆప్ ఎంపీలు ఆ లేఖపై సంతకం చేశారు. అయితే ఆ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీల సంఖ్యలో 2/3 మెజారిటీ ఉన్నది. దీంతో ఎంపీల విలీన పక్రియకు దాదాపు క్లియరెన్స్ వచ్చేసింది. రాఘవ్ చద్దా, సందీప్ పాతక్, స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్, విక్రమ్‌జీత్ సాహ్నే, అశోక్ మిట్టల్, రాజేందర్ గుప్తాలు బీజేపీలో చేరారు. ఆప్ ఎంపీలు రాసిన లేఖ రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్‌కు తగినట్లు ఉందని రాజ్యసభ్య ఛైర్మెన్ భావిస్తున్నట్లు తెలిసింది. ఆ షెడ్యూల్ ప్రకారం 2/3 మెజారిటీ ఉంటే, విలీనాన్ని ఆమోదించవచ్చు. మరోవైపు ఆ ఏడుగురు ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఛైర్మెన్‌ను కోరిన విషయం తెలిసిందే.

## సీనియర్ పాత్రికేయుడు మధుసూధన్ మృతి

మొదటిపేజీ తరువాయి..

ఈనాడు, ఆంధ్రజ్యోతి వంటి సంస్థల్లో ఆయన సీనియర్ జర్నలిస్టుగా కీలక బాధ్యతలను నిర్వర్తించారు. ఆయనకు భార్య, కుమారుడు ఉ న్నారు. మధుసూదన్ మృతి పట్ల ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిజాయతీ గల పాత్రికేయుడిని కోల్పోవడం బాధాకరంగా ఉందన్నారు. మధుసూదన్ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన హఠాన్మరణం తీవ్రంగా కలచివేసిందన్నారు. సమాచార కమిషనర్ ముకుంద రెడ్డి కూడా సంతాపం ప్రకటించారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 27, (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ జల కుమారి, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మితో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ అధికారిక ప్రతినిధిగా పాముల వసంతరావు నియామకం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 27, (ప్రజాజ్యోతి) :** ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా అధికారిక ప్రతినిధిగా పాముల వసంతరావు ను నియమిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సయ్యద్ హైదర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సమస్యలపై గళం ఎత్తడానికి వసంతరావు సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు వసంతరావు పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ నియామకం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ బి. శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్, అబ్దుల్ సాదిక్, ట్రెజరర్ అరవింద్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అపూర్వం .. ఆత్మీయం...

- రెండు దశాబ్దాల తర్వాత కలిసిన 2002--03 బ్యాచ్ విద్యార్థులు
- మంచిర్యాల జిల్లా కేంద్రంలో వేడుక
- జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆడి పాడిన పూర్వ విద్యార్థులు



**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసి ఒకే పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్నారు. ఉన్నత చదువుల కోసం విడిపోయి, వివిధ ఉద్యోగాలు, వృత్తులు, హోదాల్లో స్థిరపడ్డారు. దాదాపు 23 ఏళ్ల తర్వాత అందరూ ఒకే వేదికపైకి చేరుకొని అపూర్వ వేడుకను ఆత్మీయంగా జరుపు కున్నారు. నస్పూర్ లోని బొమ్మరిల్లు ఫంక్షన్ హాల్‌లో శ్రీ సాందిపాని పాఠశాల 2002--03 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ, స్నేహితులతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇన్నేళ్ల తర్వాత ఇలా కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. వివిధ కారణాలతో మృతిచెందిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పి తమ ఎదుగుదలకు మార్గం చూపిన కరెస్పాండెంట్ రాజేంద్ర పాణితో పాటు గురువులను సన్మానించారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల మధ్య నాటి మధుర స్మృతులను గుర్తుచేసు కున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన దాట్ల రమేష్, సంధినేని సతీష్ యాదవ్, తోడే సతీశ్వర్ రెడ్డి, శ్యామ్, జిల్లా శ్రావణ్ కుమార్, సుష్మా రెడ్డి, గాదె రమేష్, అన్న సతీష్, పద్మ, సుదిష్ణ, మహేష్ లను తోటి స్నేహితులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మల్లేత్తుల శ్రీనివాస్ యాదవ్, రేగండ్ల ఉపేందర్, సంజీవ్, సంపత్, భానేష్, మల్లిక్, భూమయ్య, రవీందర్ రెడ్డి తదితరులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

- మంచిర్యాల జిల్లా గోమాత ఆరాధన ఉద్యమ కమిటీ నాయకులు



**మంచిర్యాల, 27 ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** గోమాత ఆరాధన ఉద్యమ ఆహ్వానం కార్యక్రమంలో భాగంగా గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని గోమాత ఆరాధన ఉద్యమ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే గోసేవకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాలలో సేకరించిన సంతకాల పత్రాలను తహసీల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్, దేశ ప్రధానమంత్రి, రాష్ట్రపతికి పంపించాలని నిర్ణయించారు. గో సంరక్షణ జిల్లా ప్రభారి వేముల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఈ సంతకాల పత్రాలను మంచిర్యాల తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్ణకంటి రవీందర్, రామగిరి శ్రీనివాస్, నాగారపు సంతోష్, గంప చంద్రశేఖర్, శ్రీపతి సదయ్య, రావుల హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిశీధి చీకట్లలో నవోదయపు కాంతిపుంజం - అఖిల్ మహాజన్

◆ అక్రమార్కుల గుండెల్లో అఖిల్ సింహగర్జన ◆ సైబర్ క్రైమ్‌పై సమరభేరి ◆ ఖాకీ కిడ్స్ తో విద్యార్థులకు చేరువ
◆ భూ మాఫియా గుండెల్లో గుబులు ◆ బ్లాక్ మెయిలర్ల భరతం ◆ ఆకతాయిల ఆట కట్టుకు పోలీస్ అక్క
◆ అబలల ఆపదకు అభయ ◆ ఉద్యోగ బాధ్యతల్లో ఉత్తముడిగా అఖిల్ మహాజన్ సేవాగాథ ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

**బోథ్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** అడవుల ఆవరణలో విస్తరించిన అదిలాబాద్ జిల్లా... ఆదివాసుల జీవన గాథలు, బాధలు, ఆశలు, ఆవేదనల సమాహారం. దశాబ్దాలుగా అన్యాయం, అరాచకం, అసాంఘిక శక్తుల దోపిడీ మధ్య జీవిస్తున్న ఈ నేల ఎన్నో కథలను మోస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు న్యాయం అందించేందుకు, వారి బాధలను వినిపించేందుకు ముందుకు వచ్చిన ఒక అధికారి పేరు నేడు ప్రతి ఇంట్లో వినిపిస్తోంది -- ఆయనే ఆదిలాబాద్ జిల్లా పోలీస్ బాస్ ఎస్పీ అఖిల్ మహాజన్. సామాన్య ప్రజానీకానికి అండగా నిలవాలని సంకల్పంతో అడుగుపెట్టిన ఆయన, తన పనితీరుతోనే ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. అణగారిన వర్గాల సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుంటూ, వారి గొంతుకగా మారడం ఆయన సేవల ప్రత్యేకత. పేద ప్రజల కన్నీటిని తుడిచే కర్చీఫ్‌గా, మూగబోయిన గొంతుకలకు స్వరంగా, న్యాయం కోసం ఎదురుచూసే వారికి ధైర్యంగా నిలిచే వ్యక్తిగా ఆయన ఎదిగారు. జిల్లాలో పెరుగుతున్న సైబర్ క్రైమ్‌కు కట్టడి వేయడంలో అఖిల్ మహాజన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మోసాలకు అడ్డుకట్ట వేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా కొత్త మార్గాన్ని చూపుతున్నారు. మరోవైపు యువతను చెడు దారిలోకి నెడుతున్న గంజాయి వ్యాప్తిపై ఆయన గర్జన స్పష్టంగా వినిపిస్తోంది. కఠిన చర్యలతో పాటు చైతన్య కార్యక్రమాలు చేపట్టి, సమాజాన్ని రక్షించే దిశగా కృషి చేస్తున్నారు. ప్రమాదాల నివారణలో కూడా ఆయన ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాలు, సహజ విపత్తులు వంటి అంశాల్లో ముందస్తు చర్యలు చేపట్టి, ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు కృషి చేస్తున్నారు. భూ మాఫియాల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ, పేదల భూములను రక్షించే చర్యలు చేపట్టడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచారు. అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు పరిష్కారం



చూపుతూ, పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని స్థాపించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకుని, వేగంగా స్పందించడం ఆయన పని తీరులో ప్రత్యేకత. అందుకే ఆయనను ప్రజలు "అధికారుల్లో ఆపద్బాంధవుడు"గా అభివర్ణిస్తున్నారు. అఖిల్ మహాజన్ కేవలం ఒక అధికారి మాత్రమే కాదు, ప్రజల ఆశలకు ప్రతిరూపం. ఆయన సేవలు ఎడారిలో ఓయాసిస్సులా, చీకట్లో మిణుగురులా ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. "ఇలాంటి అధికారి ఒక్కరు ఉంటే చాలు జిల్లా రూపురేఖలు మారిపోతాయి" అన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. దశాబ్దాలు గడిచినా ఆయన చేసిన సేవలను ఈ నేల మరవదని ప్రజలు భావిస్తున్నారు. న్యాయం, నీతి, నిజాయితీకి ప్రతీకగా నిలిచిన అఖిల్ మహాజన్, అదిలాబాద్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన సేవలకు కృతజ్ఞతగా ప్రజలు నిరాజనాలు అర్పిస్తూ, మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

- మంచిర్యాల జిల్లాలో పలు ప్రాంతాల్లో వేడుకలు - మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు చేత జెండా ఆవిష్కరణ



**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం మంచిర్యాల జిల్లాలో పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్), పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఆదేశాల మేరకు జిల్లాలో వేడుకలు నిర్వహించారు. నస్పూర్ పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ, కేసీఆర్ చేపట్టిన దీక్షలు, ఉద్యమాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలంటే అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జెండా ఆవిష్కరణ అనంతరం నిర్వహించిన సమావేశంలో పార్టీ సిద్ధాంతాలు, గతంలో ప్రజలకు చేసిన సేవలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలపై నాయకులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు, మండల, గ్రామ స్థాయి నాయకులు, యువజన, విద్యార్థి, మహిళా విభాగాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ స్థాపన లక్ష్యాలను స్మరించుకుంటూ సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించారు.

# చెన్నూర్ రాజకీయాల్లో "భారీ ట్విస్ట్" అంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం

**కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చెన్న సూర్యనారాయణ**




**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** వజ్రాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం పూర్తిగా అబద్ధమని కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ చెన్న సూర్యనారాయణ తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ, "చెన్నూర్ రాజకీయాల్లో భారీ ట్విస్ట్" అంటూ ప్రచారం చేస్తున్న వార్తలకు ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. చెన్నూర్ పట్టణంలో కాంగ్రెస్ అసమ్మతి నేతల రహస్య సమావేశం జరిగిందన్న ప్రచారం అసత్యమని, అలాంటి సమావేశం ఎక్కడా జరగలేదని ఆయన తెలిపారు. చెన్నూర్ ఎమ్మెల్యే, మంత్రి వివేక్ వెంకటస్వామి పై స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి ఉందని నిరూపించాలని సవాల్ విసిరారు. ఆధారాలు లేకుండా పనికిమాలిన ప్రచారం చేయడం దుర్మార్గ చర్య అని విమర్శించారు. పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు, ప్రాధాన్యత తప్పకుండా ఉంటుందని, అసమ్మతి అనే విషయం చెన్నూరులో అసలు లేదని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ అధిష్టానం మార్గదర్శకాల ప్రకారం సీనియర్ నేతలకు తగిన పదవులు లభిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రచారం చేస్తున్నట్లుగా కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని, అసమ్మతి నేతలు పార్టీకి రాజీనామా చేయబోతు న్నారన్న వార్తలు పూర్తిగా అబద్ధాలేనని కొట్టిపారేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొ న్నప్పటికీ, పార్టీ కోసం నిలబడి పనిచేసి గెలుపు సాధించారని గుర్తు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో అందరూ ఐక్యంగా పనిచేస్తూ చెన్నూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు, అనుబంధ పత్రికలు అసత్య ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని చిన్న సూర్యనారాయణ అన్నారు.

# జర్మనీ అవకాశాలపై దృష్టి

- నైపుణ్యాలు, భాషా శిక్షణతో యువతను విదేశాలకు పంపాలి - మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలోని చదువుకున్న యువతలో విదేశీ ఉపాధిపై ఆసక్తి పెంచేందుకు, ముఖ్యంగా జర్మనీ కు అవసరమైన నైపుణ్యాలు మరియు భాషా ప్రావీణ్యంతో పెద్ద సంఖ్యలో యువతను శిక్షణ ఇచ్చి విదేశాలకు పంపే దిశగా చర్యలు తీసుకోవాలని కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. విజయవంత మైన ప్లేస్‌మెంట్‌లు ఇతర యువతను కూడా విదేశీ ఉద్యోగాల వైపు ఆకర్షిస్తాయని ఆయన అన్నారు. క్యాపాసిటీ బిల్డింగ్ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, "ట్రైనర్స్‌కు శిక్షణ" (ట్రైనింగ్ ది ట్రైనర్స్) అత్యంత అవసరమని మంత్రి చెప్పారు. భాషా బోధన కోసం నైపుణ్యం కలిగిన ట్రైనర్లను వెంటనే నియమించాలని, ముఖ్యంగా జర్మన్ భాషా శిక్షణను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.

సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో తెలంగాణ ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ (తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ -- టామ్‌కామ్) బోర్డు సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో విదేశీ ఉపాధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. జర్మనీలో నైపుణ్య కార్మికులు మరియు చదువుకున్న యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు., ఈ అవకాశాలను తెలంగాణ యువత వినియోగించు కునేలా టామ్‌కామ్ చురుగ్గా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర యువతకు విదేశీ ఉపాధి అవకాశాలను అందించే విశ్వసనీయ అధికారిక సంస్థ టామ్‌కామ్ అని ఆయన స్పష్టం చేశారు. గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ -- జీసీసీ) దేశాల్లో కార్మికుల నియామకాలపై జరుగుతున్న చర్యల గురించి అధికారులు మంత్రికి వివరించారు. విదేశాల్లో పనిచేస్తున్న కార్మికుల నుంచి నిరంతరం అభిప్రాయాలను సేకరించి, నివేదికలు సమర్పించాలని మంత్రి ఆదేశించారు. ప్రతి దేశానికి ప్రత్యేకమైన సంస్కృతి ఉంటుందని, ఆ దేశాల సంస్కృతిపై కూడా యువతకు అవగాహన కల్పించేలా శిక్షణ ఇవ్వాలని మంత్రి సూచించారు. టామ్‌కామ్ ద్వారా శిక్షణ మరియు నియామకాల విషయంలో లక్ష్యాధారిత ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. టామ్‌కామ్ పనితీరును, సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచాలని, విదేశీ ఉపాధి కార్యక్రమాల్లో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి అన్నారు. రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలను కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పునరుద్ఘాటించారు.

## ఘనంగా జన్మదినోత్సవం



**లోకేశ్వరం ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** బిజెపి రాష్ట్ర రథసారథి రామచంద్రరావు జన్మదిన వేడుకలు అట్టహాసంగా మండల కేంద్రంలో బిజెపి కార్యకర్తలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సాయన్న మాట్లాడుతూ పార్టీ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న రాష్ట్ర బిజెపి రథసారథి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని బిజెపి మండల అధ్యక్షుడు అన్నాడు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్ మాజీ సర్పంచ్ శ్రీధర్ నాయకులు రాజశేఖర్ పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌కు సన్మానం



**లోకేశ్వరం ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** లోకేశ్వర్ మండలానికి నూతన తాసిల్దార్‌గా నియమితులైన సూర్యరావుకు మండల బిజెపి శాఖ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు ఇటీవల పదవి విరమణ పొందిన తాసిల్దార్ భోజన్న సేవలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాయన్న బిజెపి నిర్మల్ జిల్లా కార్యదర్శి నల్ల రమేష్ మాజీ సర్పంచ్ శ్రీధర్ నాయకులు రాజశేఖర్ పృథ్వి మాజీ సర్పంచ్ భాస్కర్ సొసైటీ డైరెక్టర్ వెంకటరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రక్కసి కోరల నుండి విముక్తి

**పర్యావరణ బాటలో పల్లెలు**



**సోనాల. ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** ఒకప్పుడు ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు, విసిరేసిన బాటిళ్లతో దర్శనమిచ్చిన ఆ పల్లెలు ఇప్పుడు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహం, గ్రామస్థుల పట్టుదలతో అనేక గ్రామాలు 'ప్లాస్టిక్ రహిత గ్రామాలు'గా రూపాంతరం చెందుతూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇదే కోవలోకి సోనాల సైతం ఆదర్శశీగా నిలుస్తుంది. సోనాల మండలకేంద్రంలోని శివ ఆలయానికి ఉప్పు విట్టల్ గారు 100 స్టీల్ ప్లేట్స్‌ని బహుకరిశీచారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంగారెడ్డి, గంగాధర్, బాలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గంజా గస్తి బ్యానర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ జానకీ షర్మిల




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 27, (ప్రజాజ్యోతి) :** గంజా గస్తీ బ్యానర్ను జిల్లా ఎస్పీ పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. గంజా వ్యాప్తిని పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, గంజా వినియోగం రవాణా విక్రయాలపై కట్టుదిట్టమైన ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. యువతను గంజా వంటి మాదక ద్రవ్యాలనుంచి దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ అన్నారు.

## ఆరోగ్య సేవలపై డీఎంహెచ్‌ఓ సమీక్ష



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా. ఎస్. అనిత పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి వైద్య సేవలను సమీక్షించారు. భీమారం, చెన్నూర్, కోటపల్లి, కుందారం కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. క్యాచప్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేసి మిస్ అయిన పిల్లలకు టీకాలు అందించాలని ఆదేశించారు. గ్రామీణ, వలస ప్రాంతాలు మరియు పట్టణ బస్తీల్లో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని తెలిపారు. ఎండాకాలంలో వడదెబ్బ నివారణకు చర్యలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ మరియు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి టీకాలు అందేలా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటుగా జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గో సంరక్షణకు ఉద్యమం: హిందూ వాహిని

వనపర్తి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): భారతదేశంలో గో ఆరాధన, గో సంరక్షణ ప్రపంచ మానవాళికి మేలు చేస్తాయని హిందూ వాహిని పాలమూరు విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ పేర్కొన్నారు. ఆవులు, ఎద్దులను వధించకూడదనే డిమాండ్‌తో గో సమ్మాన్, ఆహ్వాన్, అభియాన్ ఆధ్వర్యంలో హిందూ వాహిని నేతలు పోరాటానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రాల్లో సంతకాల సేకరణ చేపట్టి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అభిలాష్ హౌదేకార్ మాట్లాడుతూ, భారత దేశంలో గో ఆరాధన, గో సంరక్షణ ప్రపంచ మానవాళికి మేలు



చేస్తాయని పేర్కొన్నారు. మనిషి జీవనానికి ఆవులు, ఎద్దులు ఎంతో ముఖ్యమని, వ్యవసాయానికి మాత్రమే కాకుండా గోమూత్రం, ఇతర ఉత్పత్తుల ద్వారా సేంద్రియ వ్యవసాయం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. హిందువులకు ఆవు ఆరాధ్యదైవమని, గోవులో సకల దేవతలు నివసిస్తారని విశ్వాసం ఉందన్నారు. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గో ఆరాధన ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 27న గో ఆరాధన దినోత్సవంగా నిర్వహిస్తూ మండల కేంద్రాల్లో సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రికి విజ్ఞప్తులు పంపించేందుకు స్థానిక ఎంఆర్‌ఓకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వాలు గో చట్టం అమలు, గో పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయకపోతే దేశవ్యాప్తంగా ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. తదనంతరం వనపర్తి ఎంఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ సంస్థకు చెందిన వనపర్తి, గద్వాల్ జిల్లా ఇన్‌చార్జ్ హేమంత్, విశ్వక్సేన గోశాల ట్రస్ట్ రామచార్యులు, హిందూ వాహిని పట్టణ కన్వీనర్ నంద, మణి, నిఖిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 61 ఫిర్యాదులు

గద్వాల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ (రెవిన్యూ) అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ





మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో పాటు అదనపు కలెక్టర్ నర్సింగరావు (స్థానిక సంస్థలు),ఆర్డీఓ శ్రీనివాసరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహార లోప నివారణే పోషణ్ పక్వాడ లక్ష్యం: అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): చిన్నారులు, గర్భిణీలు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని అధిగమించ





డమే పోషణ్ పక్వాడ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, డీఎస్పీ బాలాజీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం, ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన, చిన్నారులకు అక్షరాభ్యాసం, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు పోషకాహారం ప్రాధాన్యతపై అధికారులు అవగాహన కల్పించారు. ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో ప్రభుత్వం పోషణ్ పక్వాడ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం పై అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పోషణ్ పక్వాడ ప్రతిజ్ఞ చేయించి, అందరిలో పోషకాహారం పై అవగాహన పెంపొందించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను అధికారులు పరిశీలించారు. బాలామృతంతో తయారు చేసిన సున్నుండలు, ఇతర పోషకాహార వంటకాలను చిన్నారులకు అందించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో యాదయ్య, డీఆర్‌డీఓ ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

### - జనగణనలో స్వీయ నమోదు కీలకం: అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పిలుపు

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): జనగణన–2027లో భాగంగా చేపట్టిన స్వీయ జనగణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్)లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ కోరారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ సమక్షంలో జిల్లా అధికారులు, అంగన్వాడి సిబ్బందికి సెల్ఫ్ ఎన్యుమరేషన్‌పై అవగాహన కల్పించారు. అనంతరం స్మార్ట్ ఫోన్ల ద్వారా వారందరితో స్వీయ నమోదు ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు మొదటి విడత సెల్ఫ్ ఎన్యుమరేషన్ కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు https://se.census.gov.in వెబ్‌సైట్‌ను వినియోగించుకుని స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్వీయ జనగణనలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశం

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ బిఎల్వోలకు సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 66 శాతం మాత్రమే పూర్తయిందని, మిగిలిన పనిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ యాదయ్య, డీఆర్‌డీఓ పీడీ ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర శాఖల అధికారులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# సవాళ్లను ఎదుర్కొంటేనే సరికొత్త జీవితం:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రతి మనిషి జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వస్తుందని,అందులోనూ బాల్య దశలో ఎదురైన సవాళ్లను ఎదుర్కొని సరికొత్త జీవితాన్ని ఆవిష్కరించుకున్న యువత మార్గదర్శ ఉన్న ప్రస్తుత సమాజంలో చిన్నతనంలోనే ఎంతో క్షోభను అనుభవించిన ఈ పిల్లలు చదువులో రాణించి తమ భావి జీవితాన్ని గొప్పగా మలుచుకోవడం సంతోషకరమన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న మానవ వనరులను సద్వినియోగం చేసుకునేందుకు తమ వంతుగా సహకరించాలని కోరారు.అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ,బాల్య వివాహాల ప్రతిపాదన నుంచి విముక్తులై ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకొని ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు ముందుకెళ్తున్న విద్యార్థులకు





కులుగా నిలుస్తారని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా నిర్వహిస్తున్న ఆఫ్టర్ కేర్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంను సోమవారం ఐడిఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించారు.అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావులతో కలిసి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ,బాల్యవివాహాలను,బాలకార్మిక వ్యవస్థను ఎదుర్కొని విద్యార్థులు సాగించిన ఈ అద్భుత ప్రయాణం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయోజకులుగా చేయడానికి బాగా చదివిస్తుంటారని,వారిలో కొంతమంది వ్యసనాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు.ఇలాంటి పరిస్థితులు చేసుకుని తమ లక్ష్యాల వైపు పరుగులు తీస్తున్న ఈ విద్యార్థుల ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు.కొంతమంది నర్సులు,పోలీసు, తదితర ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్లడం గర్వకారణమన్నారు.40 ఏళ్ల కిందటితో పోలిస్తే ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని,వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఇటీవలే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగిందని,భవిష్యత్తులో తప్పకుండా అది సాకారం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.అధికారులు కూడా తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తూనే సామాజిక బాధ్యతగా తమ చుట్టుపక్కల నిరాదరణకు గురైన పిల్లలను చేరదీసి వారు జీవితంలో ఉన్నత శిఖరాలకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. చదువుతోనే జీవితంలో ఏదైనా సాధించవచ్చని, ముఖ్యంగా అమ్మాయిల స్వతంత్ర జీవనానికి,సాధికారత సాధించేందుకు మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం మిషన్ వాత్సల్య పథకంలో విద్యనభ్యసించిన యువతకు ఆఫ్టర్ కేర్ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు సర్టిఫికెట్స్ ను అందజేశారు.అంతకుముందు పలువురు విద్యార్థులు సామాజిక రుగ్మతల కారణంగా తాము ఎదుర్కొన్న అనుభవాలను,తమ భవిష్యత్తు లక్ష్యాల గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస రావు,డిడబ్ల్యుఓ సునంద,జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మఖ్తల్ ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### -బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది: మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): పార్టీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తూ ప్రజల తరపున ప్రశ్నిస్తూ పార్టీ కోసం పని చేస్తున్న ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆ పార్టీ టౌన్ అధ్యక్షులు జుట్ల హన్మంతు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జండా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొని బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమ సంస్థగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని సాధించి, రాష్ట్రం పురోగతి సాధించిన గులాబీ జెండా 25 వసంతాలు పూర్తిచేసుకుని 26 వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. అదే హుందాతనంతో పది సంవత్సరాలు రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు అందించి తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందన్నారు. ఈ రోజు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా పల్లెలు, పట్నాలు, ఆయా ప్రాంతాల పార్టీల కార్యాలయాల్లో పార్టీ శ్రేణులు గులాబీ జెండాలు ఎగరవేసి పటాకులు కాల్చి, స్వీట్లు పంచి పెట్టి సంబురాలు జరుపుకుంటున్నారు. పార్టీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తున్న నిజమైన బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. మళ్లీ తెలంగాణ



రాష్ట్రంలో ప్రజలు కోరుకుంటున్న ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా,రాజుల ఆశిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఎరుకలి మొగిలప్ప, రాములు, జట్ల శంకర్, నరసింహా రెడ్డి,ఈశ్వర్ యాదవ్,నేతాజీ రెడ్డి,అంబ్రేష్,రఘు, మైమూద్ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా – కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు

### "2028లో కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేస్తాం" – పార్టీ నేతల సంకల్పం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, కార్పొరేటర్లు నవకాంత్, కుర్వ సత్యం, మధుమోహన్, ఈశ్వరయ్యతో పాటు సీనియర్ నాయకులు నరేష్, జహంగీర్, తాటి గణేష్, శ్రీనివాస్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, పాల సతీష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్ 14 సంవత్సరాల పోరాటంతో తెలంగాణ జాతిని ఐక్యం చేసి సబ్బండ వర్ణాలను ఒకే తాటిపైకి



తెచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో అరాచక పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. అణగారిన వర్గాల తరఫున పోరాడుతున్నది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్, బీజేపీ నుంచి రక్షించుకునేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 2028లో మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులపై వెంటనే చర్యలు – కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాలు

### 102 వినతుల స్వీకరణ... బాలల భద్రత, డ్రగ్స్ నిరోధంపై ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజావాణిలో అర్జిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియతో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అర్జిదారుల సమస్యలను సావధానంగా విని, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, మున్సిపల్, సంక్షేమం, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రవాణా, బ్యాంకింగ్, పోలీస్, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు చెందిన మొత్తం 102 వినతులను అధికారులు నమోదు చేసుకున్నారు.

**బాలల భద్రత – డ్రగ్స్ నిరోధంపై అవగాహన**

ప్రజావాణి అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో, ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు బాలల భద్రత, మాదక ద్రవ్యాల నివారణపై విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామ స్థాయిలో ఆంగన్‌వాడీ సిబ్బందిని భాగస్వామ్యం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు.

**రైతు వారోత్సవం నిర్వహణ**

మే 4 నుండి 9 వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలకు సంబంధించిన రోజువారీ షెడ్యూల్‌ను సిద్ధం చేసి, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అధికారులను ఆదేశించారు.

**మే 2న నియోజకవర్గ స్థాయి సమావేశాలు**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 2న నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించాలని, ఆయా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని సమావేశాలను విజయవంతం చేయాలని అన్నారు.

**సెన్సస్ స్వీయ గణనకు సూచనలు**

జనాభా గణనలో భాగంగా మే 10లోపు సెన్సస్ పోర్టల్‌లో స్వీయ గణన పూర్తి చేయాలని జిల్లా అధికారులకు కలెక్టర్ సూచించారు. అవగాహన కోసం సెల్ఫీలు తీసుకుని షేర్ చేయాలని సూచించారు.

**దిశా సమావేశం 28న**

ఏప్రిల్ 28న జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఉదయం 10 గంటలకు హాజరై కేంద్ర ప్రభుత్వ పథకాలపై నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్ రెడ్డి, ఆర్డీవో నవీన్, జెడ్పి సిఇఓ, ఇన్‌చార్జ్ డిపిఓ వెంకట్ రెడ్డి, డిఆర్‌డిఓ నరసింహులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థిని సన్మానించిన జనసేన నేత

### -విద్యార్థిని జాన్వీ పటేల్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: మణికంఠ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): మఖ్తల్ నియోజకవర్గానికి చెందిన జాన్వీ పటేల్ అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ఐదవ ర్యాంకు సాధించి ఈ ప్రాంత విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త అమృత్,పూజ పటేల్



దంపతుల కుమార్తె జాన్వీ పటేల్ హైదరాబాద్ లో నారా భువనేశ్వరి వారి ప్రముఖ విద్యా సంస్థ అయినటువంటి ఎన్ టి ఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 5 వ ర్యాంక్ సాధించిన సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ పార్టీ నాయకులతో కలిసి ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి ఐదవ ర్యాంకు సాధించిన విద్యార్థిని జాన్వీ పటేల్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు మరింత ఉన్నత చదువులు చదివి భవిష్యతులో మంచి హోదాలో ఉండాలని సమాజానికి మఖ్తల్ నియోజక అభివృద్ధికి తోడ్పడాలని తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకరావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ జనసేన ముఖ్య నాయకులు బాదేపల్లి నరేష్ గౌడ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిగండ్లలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం గుడిగండ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన జెండా కార్యక్రమంలో మఖ్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజలు తిరగబడే రోజులు మొదలయ్యాయని, గుడిగండ్ల గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ జెండాను ఎగరడవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సమక్షంలో ఆయా పార్టీలకు



చెందిన నాయకులు,యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసు గుప్తా, రాజుల ఆశిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహా గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు జుట్ల హన్మంతు,అవుసలి నరసింహులు,విష్ణువర్ధన్ రెడ్డి,కుమ్మరి భాస్కర్, ఏ.నరసింహ,డి.రవి వర్మ, కడప రమేష్, సి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గో సంరక్షణకు ఉద్యమం: హిందూ వాహిని

వనపర్తి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): భారతదేశంలో గో ఆరాధన, గో సంరక్షణ ప్రపంచ మానవాళికి మేలు చేస్తాయని హిందూ వాహిని పాలమూరు విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ పేర్కొన్నారు. ఆవులు, ఎద్దులను వధించకూడదనే డిమాండ్‌తో గో సమ్మాన్, ఆహ్వాన్, అభియాన్ ఆధ్వర్యంలో హిందూ వాహిని నేతలు పోరాటానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రాల్లో సంతకాల సేకరణ చేపట్టి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అభిలాష్ హౌదేకార్ మాట్లాడుతూ, భారత దేశంలో గో ఆరాధన, గో సంరక్షణ ప్రపంచ మానవాళికి మేలు



చేస్తాయని పేర్కొన్నారు. మనిషి జీవనానికి ఆవులు, ఎద్దులు ఎంతో ముఖ్యమని, వ్యవసాయానికి మాత్రమే కాకుండా గోమూత్రం, ఇతర ఉత్పత్తుల ద్వారా సేంద్రియ వ్యవసాయం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. హిందువులకు ఆవు ఆరాధ్యదైవమని, గోవులో సకల దేవతలు నివసిస్తారని విశ్వాసం ఉందన్నారు. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గో ఆరాధన ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 27న గో ఆరాధన దినోత్సవంగా నిర్వహిస్తూ మండల కేంద్రాల్లో సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రికి విజ్ఞప్తులు పంపించేందుకు స్థానిక ఎంఆర్‌ఓకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వాలు గో చట్టం అమలు, గో పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయకపోతే దేశవ్యాప్తంగా ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. తదనంతరం వనపర్తి ఎంఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ సంస్థకు చెందిన వనపర్తి, గద్వాల్ జిల్లా ఇన్‌చార్జ్ హేమంత్, విశ్వక్సేన గోశాల ట్రస్ట్ రామచార్యులు, హిందూ వాహిని పట్టణ కన్వీనర్ నంద, మణి, నిఖిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 61 ఫిర్యాదులు

గద్వాల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ (రెవిన్యూ) అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ





మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో పాటు అదనపు కలెక్టర్ నర్సింగరావు (స్థానిక సంస్థలు),ఆర్డీఓ శ్రీనివాసరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోషకాహార లోప నివారణే పోషణ్ పక్వాడ లక్ష్యం: అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): చిన్నారులు, గర్భిణీలు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని అధిగమించ





డమే పోషణ్ పక్వాడ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, డీఎస్పీ బాలాజీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం, ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన, చిన్నారులకు అక్షరాభ్యాసం, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు పోషకాహారం ప్రాధాన్యతపై అధికారులు అవగాహన కల్పించారు. ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో ప్రభుత్వం పోషణ్ పక్వాడ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం పై అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పోషణ్ పక్వాడ ప్రతిజ్ఞ చేయించి, అందరిలో పోషకాహారం పై అవగాహన పెంపొందించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను అధికారులు పరిశీలించారు. బాలామృతంతో తయారు చేసిన సున్నుండలు, ఇతర పోషకాహార వంటకాలను చిన్నారులకు అందించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో యాదయ్య, డీఆర్‌డీఓ ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

## - జనగణనలో స్వీయ నమోదు కీలకం: అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పిలుపు

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): జనగణన–2027లో భాగంగా చేపట్టిన స్వీయ జనగణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్)లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ కోరారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ సమక్షంలో జిల్లా అధికారులు, అంగన్వాడి సిబ్బందికి సెల్ఫ్ ఎన్యుమరేషన్‌పై అవగాహన కల్పించారు. అనంతరం స్మార్ట్ ఫోన్ల ద్వారా వారందరితో స్వీయ నమోదు ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు మొదటి విడత సెల్ఫ్ ఎన్యుమరేషన్ కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు https://se.census.gov.in వెబ్‌సైట్‌ను వినియోగించుకుని స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్వీయ జనగణనలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశం

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ బిఎల్వోలకు సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 66 శాతం మాత్రమే పూర్తయిందని, మిగిలిన పనిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ యాదయ్య, డీఆర్‌డీఓ పీడీ ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర శాఖల అధికారులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# సవాళ్లను ఎదుర్కొంటేనే సరికొత్త జీవితం:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రతి మనిషి జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వస్తుందని,అందులోనూ బాల్య దశలో ఎదురైన సవాళ్లను ఎదుర్కొని సరికొత్త జీవితాన్ని ఆవిష్కరించుకున్న యువత మార్గదర్శ





కులుగా నిలుస్తారని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా నిర్వహిస్తున్న ఆఫ్టర్ కేర్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంను సోమవారం ఐడిఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించారు.అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావులతో కలిసి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ,బాల్యవివాహాలను,బాలకార్మిక వ్యవస్థను ఎదుర్కొని విద్యార్థులు సాగించిన ఈ అద్భుత ప్రయాణం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయోజకులుగా చేయడానికి బాగా చదివిస్తుంటారని,వారిలో కొంతమంది వ్యసనాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు.ఇలాంటి పరిస్థితులు ఉన్న ప్రస్తుత సమాజంలో చిన్నతనంలోనే ఎంతో క్షోభను అనుభవించిన ఈ పిల్లలు చదువులో రాణించి తమ భావి జీవితాన్ని గొప్పగా మలుచుకోవడం సంతోషకరమన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాల వైపు పరుగులు తీస్తున్న ఈ విద్యార్థుల ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు.కొంతమంది నర్సులు,పోలీసు, తదితర ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్లడం గర్వకారణమన్నారు.40 ఏళ్ల కిందటితో పోలిస్తే ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని,వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఇటీవలే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగిందని,భవిష్యత్తులో తప్పకుండా అది సాకారం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.అధికారులు కూడా తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తూనే సామాజిక బాధ్యతగా తమ చుట్టుపక్కల నిరాదరణకు గురైన పిల్లలను చేరదీసి వారు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు తమ వంతుగా సహకరించాలని కోరారు.అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ,బాల్య వివాహాల ప్రతిపాదన నుంచి విముక్తులై ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకొని ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు ముందుకెళ్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. చదువుతోనే జీవితంలో ఏదైనా సాధించవచ్చని, ముఖ్యంగా అమ్మాయిల స్వతంత్ర జీవనానికి,సాధికారత సాధించేందుకు మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం మిషన్ వాత్సల్య పథకంలో విద్యనభ్యసించిన యువతకు ఆఫ్టర్ కేర్ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు సర్టిఫికెట్స్ ను అందజేశారు.అంతకుముందు పలువురు విద్యార్థులు సామాజిక రుగ్మతల కారణంగా తాము ఎదుర్కొన్న అనుభవాలను,తమ భవిష్యత్తు లక్ష్యాల గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు,డిడబ్ల్యుఓ సునంద,జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మఖ్తల్ ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## -బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది: మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): పార్టీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తూ ప్రజల తరపున ప్రశ్నిస్తూ పార్టీ కోసం పని చేస్తున్న ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం





రాంమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆ పార్టీ టౌన్ అధ్యక్షులు జుట్ల హన్మంతు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జండా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొని బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమ సంస్థగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని సాధించి, రాష్ట్రం పురోగతి సాధించిన గులాబీ జెండా 25 వసంతాలు పూర్తిచేసుకుని 26 వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. అదే హుందాతనంతో పది సంవత్సరాలు రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు అందించి తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందన్నారు. ఈ రోజు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా పల్లెలు, పట్నాలు, ఆయా ప్రాంతాల పార్టీల కార్యాలయాల్లో పార్టీ శ్రేణులు గులాబీ జెండాలు ఎగరవేసి పటాకులు కాల్చి, స్వీట్లు పంచి పెట్టి సంబురాలు జరుపుకుంటున్నారు. పార్టీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తున్న నిజమైన బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకుంటున్న ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా,రాజుల ఆశిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఎరుకలి మొగిలప్ప, రాములు, జట్ల శంకర్, నరసింహా రెడ్డి,ఈశ్వర్ యాదవ్,నేతాజీ రెడ్డి,అంబ్రేష్,రఘు, మైముద్ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా – కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు

## "2028లో కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేస్తాం" – పార్టీ నేతల సంకల్పం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, కార్పొరేటర్లు నవకాంత్, కుర్వ సత్యం, మధుమోహన్, ఈశ్వరయ్యతో పాటు సీనియర్ నాయకులు నరేష్, జహంగీర్, తాటి గణేష్, శ్రీనివాస్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, పాల సతీష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్ 14 సంవత్సరాల పోరాటంతో తెలంగాణ జాతిని ఐక్యం చేసి సబ్బండ వర్ణాలను ఒకే తాటిపైకి




తెచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ఆరాచక పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. అణగారిన వర్గాల తరఫున పోరాడుతున్నది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్, బీజేపీ నుంచి రక్షించుకునేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 2028లో మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులపై వెంటనే చర్యలు – కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాలు

## 102 వినతుల స్వీకరణ... బాలల భద్రత, డ్రగ్స్ నిరోధంపై ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజావాణిలో అర్జిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియతో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అర్జిదారుల సమస్యలను సావధానంగా విని, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, మున్సిపల్, సంక్షేమం, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రవాణా, బ్యాంకింగ్, పోలీస్, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు చెందిన మొత్తం 102 వినతులను అధికారులు నమోదు చేసుకున్నారు.

బాలల భద్రత – డ్రగ్స్ నిరోధంపై అవగాహన

ప్రజావాణి అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో, ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు బాలల భద్రత, మాదక ద్రవ్యాల నివారణపై విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామ స్థాయిలో అంగన్‌వాడీ సిబ్బందిని భాగస్వామ్యం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు.

రైతు వారోత్సవం నిర్వహణ

మే 4 నుండి 9 వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలకు సంబంధించిన రోజువారీ షెడ్యూల్‌ను సిద్ధం చేసి, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అధికారులను ఆదేశించారు.

మే 2న నియోజకవర్గ స్థాయి సమావేశాలు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 2న నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించాలని, ఆయా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని సమావేశాలను విజయవంతం చేయాలని అన్నారు.

సెన్సస్ స్వీయ గణనకు సూచనలు

జనాభా గణనలో భాగంగా మే 10లోపు సెన్సస్ పోర్టల్‌లో స్వీయ గణన పూర్తి చేయాలని జిల్లా అధికారులకు కలెక్టర్ సూచించారు. అవగాహన కోసం సెల్ఫీలు తీసుకుని షేర్ చేయాలని సూచించారు.

దిశా సమావేశం 28న

ఏప్రిల్ 28న జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఉదయం 10 గంటలకు హాజరై కేంద్ర ప్రభుత్వ పథకాలపై నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్ రెడ్డి, ఆర్డీవో నవీన్, జెడ్పి సిఇఓ, ఇన్‌చార్జ్ డిపిఓ వెంకట్ రెడ్డి, డిఆర్‌డిఓ నరసింహులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థిని సన్మానించిన జనసేన నేత

## -విద్యార్థిని జాన్వీ పటేల్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి: మణికంఠ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): మఖ్తల్ నియోజకవర్గానికి చెందిన జాన్వీ పటేల్ అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ఐదవ ర్యాంకు సాధించి ఈ ప్రాంత విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త అమృత్,పూజ పటేల్



దంపతుల కుమార్తె జాన్వీ పటేల్ హైదరాబాద్ లో నారా భువనేశ్వరి వారి ప్రముఖ విద్యా సంస్థ అయినటువంటి ఎన్ టి ఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 5 వ ర్యాంక్ సాధించిన సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ పార్టీ నాయకులతో కలిసి ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి ఐదవ ర్యాంకు సాధించిన విద్యార్థిని జాన్వీ పటేల్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు మరింత ఉన్నత చదువులు చదివి భవిష్యతులో మంచి హోదాలో ఉండాలని సమాజానికి మఖ్తల్ నియోజక అభివృద్ధికి తోడ్పడాలని తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకరావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ జనసేన ముఖ్య నాయకులు బాదేపల్లి నరేష్ గౌడ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిగండ్లలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం గుడిగండ్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన జెండా కార్యక్రమంలో మఖ్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజలు తిరగబడే రోజులు మొదలయ్యాయని, గుడిగండ్ల గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ జెండాను ఎగరడవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సమక్షంలో ఆయా పార్టీలకు



చెందిన నాయకులు,యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాసు గుప్తా, రాజుల ఆశిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు జుట్ల హన్మంతు,అవుసలి నరసింహులు,విష్ణువర్దన్ రెడ్డి,కుమ్మరి భాస్కర్, ఏ.నరసింహ,డి.రవి వర్మ, కడప రమేష్, సి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శవ రాజకీయం తగదు

• ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 27,(ప్రజాజ్యోతి) :** హనుమకొండ డిసిసి భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయంగా ప్రశ్నించడం సహజమే కానీ శవ రాజకీయం చేయడం తగదని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందని, ఇటీవల మరణించిన కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బీజేపీ నేతలు, ముఖ్యంగా బండి సంజయ్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శిస్తూ, కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఎలాంటి లాభం చేకూరలేదన్నారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీపై కూడా విమర్శలు గుప్పిస్తూ, గతంలో వారి పాలనలో ఆర్టీసీ ఆస్తులు అమ్ముకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దామెర, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా దామెర మండలం తక్కళ్ళపహాడ్ గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు దాడి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, నాయకులు పార్టీ స్థాపన లక్ష్యాలు, సాధించిన విజయాలు, భవిష్యత్ కార్యాచరణపై ప్రసంగించారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పార్టీ పాత్రను కొనియాడుతూ, భవిష్యత్తులో ప్రజలకు సేవ చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు స్థానిక సర్పంచ్ దాడి వసంత, వార్డ్ సభ్యులు కొత్తపల్లి మల్లేష్, మాజీ ఉప సర్పంచ్ మార్థ కోటి, మాజీ వార్డ్ మెంబర్లు సీనియర్ నాయకులు దాడి సంపత్, దాడి శరబంధం, కడారి మల్లేష్, చెప్పురి రాజేందర్, సార రాజు, దాడి బిక్షపతి (ఎల్ఐసి), గుడిసె సైదులు, దాడి సుధాకర్, కొత్త పెల్లి మొగిలి, కొత్తపల్లి సురేందర్, కామగోని రాజు, బండారి రాజేందర్, వేల్పుల సంపత్, సార హరిబాబు, గోగ్గుర రమేష్, కొత్తపల్లి మల్లయ్య, కొత్తపల్లి ఐలయ్య, కొత్తపల్లి మల్లయ్య, కొండేటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భద్రతకు సమిష్టి కృషి అవసరం

• జిల్లా కలెక్టర్ డా.సత్య శారద
• యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పిలుపు




**వరంగల్, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి) :** ప్రజా పాలన ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఐదవ థీమ్ కింద ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా వరంగల్ ఎంజీఎం వద్ద గల ఐఎంఈ హాల్లో సోమవారం నిర్వహించిన తొలి రోజు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం యువతపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ, యువత డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ గృహాల్లోని పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్యశ్రీ కార్డులు, క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ బాలల రక్షణకు కట్టుబడి ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిడబ్ల్యుఓ రాజమణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిబిసిడిఓ పుష్పలత, డిఎంహెచ్వో సాంబశివరావు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి ఏర్పోర్ట్ 27 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వా లని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోం తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 247 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డిఆర్‌డిఓ నూరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల బంద్ విజయవంతం



• డీలర్ల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన
• ఎఫ్ఓఎల్ విధానంలోనే ఎరువుల సరఫరా చేయాలి
• లింక్ ప్రొడక్ట్స్ రద్దు చేయాలి
• డీలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి
• నాగుర్ల వెంకటేశ్వర్లు



**వరంగల్ సిటీ ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి) :** డీలర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎరువులు, పురుగుమందులు, విత్తనాల దుకాణాలు సోమవారం బంద్ నిర్వహించాయి. జాతీయ అసోసియేషన్ పిలుపు మేరకు ఈ ఆందోళన చేపట్టినట్లు తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. వరంగల్ జిల్లా అసోసియేషన్ భవనంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరువుల కంపెనీలు ఫ్రైట్ ఆన్ లొకేషన్ (ఎఫ్ఓఎల్) విధానం సక్రమంగా అమలు చేయకపోవడంతో పాటు యూరియా, కాంప్లెక్స్ ఎరువులపై లింక్ ప్రొడక్ట్స్ పేరుతో బలవంతపు విక్రయాలు చేస్తున్నాయని ఆరోపించారు. హెచ్‌టీ బీటీ విత్తనాలు, గడువు ముగిసిన స్టాక్స్ వంటి సమస్యలు డీలర్లను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని చెప్పారు. డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ బంద్ నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చలవిడిగా లైసెన్సులు మంజూరు చేయకుండా చర్యలు తీసుకోవాలని, బినామీ లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అవగాహన కలిగిన వ్యక్తులు, గుర్తింపు పొందిన సంస్థలకే లైసెన్సులు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైల్వే బ్రేక్ పాయింట్ కారణంగా దూర ప్రాంతాలకు సరుకు రవాణా చేయాల్సి రావడంతో రవాణా ఖర్చులు పెరిగి డీలర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. మార్క్‌ఫెడ్‌కు ఎఫ్ఓఎల్ సౌకర్యం ఉన్నప్పటికీ ప్రైవేటు డీలర్లకు అందకపోవడం అన్యాయమని విమర్శించారు. రైతులకు ఉపయోగపడని విత్తనాలు, మందుల విషయంలో డీలర్లపై కాకుండా తయారీ సంస్థలపై చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలపై కట్టుదిట్టమైన నిఘా అవసరమని సూచించారు. రైతులు ఆన్‌లైన్ లేదా బయటి రాష్ట్రాల నుంచి విత్తనాలు, మందులు కొనుగోలు చేయకుండా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. డీలర్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం డీలర్ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రైతు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు గౌరీశెట్టి నాగరాజు,పున్నమి రాజేందర్ రెడ్డి,గాయత్రి రాంచంద్ర రెడ్డి,గుర్రం మధుసుదన్ రావు, జిల్లా నాయకులు అమూల్య ప్రవీణ్, పరమేశ్వర్, హరిందర్, రాజేశ్వర్ రావు, రాజేంద్ర యాదవ్, యాదగిరి, జగన్, సంపత్ రెడ్డి, నారాయణ రెడ్డి, ఎలందర్ రెడ్డి, వెంకన్న, పైడి, ఆనందంతో పాటు అనేకమంది డీలర్ లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం







### కాంగ్రెస్‌పై చల్లా ధర్మారెడ్డి ఘాటు విమర్శలు

**పరకాల,ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి) :** పరకాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి ఉత్సాహభరితంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టిన గులాబీ జెండా నేడు తెలంగాణ అభివృద్ధికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్ల నిబద్ధత, ఐక్యత ఉంటే బిఆర్ఎస్ మరింత శక్తివంతమవుతుందని స్పష్టం చేశారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డ ఆయన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు లేకపోవడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో నిర్లక్ష్యం, సంక్షేమ పథకాల అమలులో జాప్యం వంటి అంశాలు ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని అన్నారు. ధరల పెరుగుదల, ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారం, పరిపాలనలో అయోమయం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై మరింత ఉత్సాహంగా పోరాటం చేస్తుందని, ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధుకు పార్టీ నాయకులు, యువత, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతర పర్యవేక్షణ అవసరం

• టోకెన్ పద్ధతిని పాటించాలి కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి
• వేసవి జాగ్రత్తలు తీసుకోండి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ టోకెన్ పద్ధతి ప్రకారం గా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పెంబర్తిలో ఏర్పాటు చేసిన ఐకేపీ, పిఎసిఎస్‌కి సంబందించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు మూడు దశల్లో టోకెన్ పద్ధతి ని పెట్టడం జరిగిందని, దీనిని ఆయా శాఖల అధికారులు తూ. చ తప్పకుండ పాటించాలని తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తేమ శాతం వచ్చిన ధాన్యం వేగంగా కొనుగోలు అవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం బస్తాలను తరలించాలన్నారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా తగు లారీలను నిర్వాహకులు కేంద్రాలకు సరైన సమయంలో వచ్చేలా పర్యవేక్షణ చేయాలనీ కలెక్టర్ సూచించారు. వేసవి ఎండల నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇచ్చిన టోకెన్ ల ఆధారంగా కేంద్రాలకు రావాలన్నారు. కేంద్రాలలో తాగు నీరు, నీడ తదితర మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## గుత్తికోయ గూడాల సమస్యలు పరిష్కారీశీచాలి



**ఏటూరునాగారం, ప్రజా జ్యోతి ఏప్రిల్ 27 :** మండలంలోని గుత్తికోయ గూడాల్లో తలెత్తుతున్న మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారించాలి నీ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు అన్నారు. సోమ వారం మండల కేంద్రంలో అటవీ శాఖ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకుడు చిటమట రఘు ఆధ్వర్యంలో గుత్తికోయ గూడెం వాసులతో కలిసి ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గూడాల్లో తీవ్రంగా ఉన్న తాగునీటి కొరత, రోడ్డు సౌకర్యం లేకపోవడం, విద్యుత్ సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని నాయకులు కోరారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి సమస్య మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో బోరింగులు వేయడానికి అనుమతి ఇవ్వాలని వారు అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్పందించిన ఆఫ్ డి ఓ.కొత్తగా పోడు (అడవిని నరికే చర్యలు) చేయకుండా పాత పోడు భూముల్లోనే వ్యవసాయం కొనసాగిస్తే, ఆ గూడాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. అయితే కొత్తగా అడవిని నరికే చర్యలు కొనసాగితే అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. గుత్తికోయ గూడాల్లో నివసిస్తున్న ప్రజలు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించడంతో సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## డ్రగ్స్‌కు బానిసలై యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

– ఏటూరునాగారంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహణ



**ఏటూరునాగారం, ప్రజాజ్యోతి ఏప్రిల్ 27 :** డ్రగ్స్ కు బానిసలై యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దునీ ఏటూరు నాగారం ఎస్ ఐ మహేష్. మంగపేట ఎస్ ఐ సూరి అన్నారు. ములుగు జిల్లా ఎస్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్. ఏటూరు నాగారం ఏ ఎస్పీ మనన్ భట్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ పర్యవేక్షణలో డ్రగ్స్ వినియోగాన్ని నిరోధించాలనే లక్ష్యంతో ఏటూరునాగారం సర్కిల్ పరిధిలోని ఎస్సైలు ఏటూరు నాగారం. ఎస్ ఐ.మహేష్. మంగపేట ఎస్ ఐ సూరి ఆధ్వర్యంలో సోమవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఏటూరునాగారం బస్ స్టాండ్ నుండి వై జంక్షన్ వరకు సాగింది. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, యువత భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాల గురించి ప్రజలకు తెలియజేస్తూ, "డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన జీవితానికి అవును చెప్పండి" అనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రజలకు డ్రగ్స్ వినియోగం ఎంత ప్రమాదకరమో వివరించి, యువత తప్పుదారి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన పెంపొందించుకోవడం విశేషంగా నిలిచింది. పోలీసులు ప్రజల సహకారం ఎంతో అవసరమని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ ర్యాలీ ద్వారా సమాజంలో డ్రగ్స్ పై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది స్థానిక ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## విధుల్లో చేరిన ట్రైనీ ఐఏఎస్ సాయి శివాని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఎప్రిల్ 27, (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లాకు శిక్షణలో భాగంగా ట్రైనీ ఐఏఎస్ అధికారి సాయి శివాని సోమవారం హన్మకొండ కలెక్టరేట్లో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో పలువురు అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శిక్షణ కాలంలో భాగంగా పరిపాలన, రెవెన్యూ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల నిర్వహణ తదితర అంశాలపై ప్రాయోగిక అవగాహన పొందేందుకు ట్రైనీ కలెక్టర్ సాయి శివాని వివిధ శాఖల పనితీరును పరిశించనున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

– జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి
– ప్రజావాణికి వచ్చిన అర్జీలు 162



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి అందిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలతో పాటు ట్రైనీ ఐఏఎస్ సాయి శివానీ, జిల్లా అదనపు కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు మున్సిపల్, రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌరసరఫరాలు, ఇతర శాఖలకు సంబంధించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 162 అర్జీలను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డిఆర్డిఓ మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

◆ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు కలిగించే వారిపై చర్యలు తప్పవు
◆ కొనుగోలు ప్రక్రియ, రవాణా వేగవంతంగా జరగాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని, రైతులకు ఇబ్బందులు కలిగితే అందుకు కారణం అయిన వారిపైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ మీద సోమవారం మినీ కాన్ఫరెన్స్ హల్ లో వ్యవసాయ, ఐకేపీ, సివిల్ సప్లై, రవాణ, మార్కెటింగ్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు సంబంధిత అధికారులు అలర్ట్ గా ఉండాలని., అలసత్వం, నిర్లక్ష్యం వహించి రైతులకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులను కలిగిస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేసారు. ఏఈఓ లు , సివిల్ సప్లై శాఖ అధికారులు ప్రతీ కొనుగోలు కేంద్రాన్ని నిరంతరం సందర్శించి అక్కడ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుందని పర్యవేక్షించాలని, ఎలాంటి సమస్య లు రాకుండా చూడాలన్నారు. ఏ రోజూ కొనుగోలు జరిగిన ధాన్యం ఆ రోజే ట్యాగ్ చేసిన మిల్లులకు వెంటనే దిగుమతి అయ్యే విధంగా, లారీల కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతీ కేంద్రంలో ధాన్యం కొనుగోలు ఎంత జరిగింది మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలకు సంబంధించిన సమగ్ర నివేదికని ఏ రోజుకు ఆరోజు సమర్పించాలని సివిల్ సప్లై డిఎంని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, సివిల్ సప్లై, రవాణా సంబంధిత శాఖల అధికారులు సమన్వయము గా పని చేసి జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా బాధ్యత యుతం గా వ్యవహారించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోం, జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, సివిల్ సప్లై డి ఏం హతీ రామ్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామ కృష్ణ, ఇంచార్జి డిఆర్డిఓ నూరోద్దీన్, ఇంచార్జి డిసిఎస్ఓ పావని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

భువనగిరి,ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి): తెలంగాణ ఆత్మగౌరవం కోసం అసాధ్య మని,అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును, సుసాధ్యం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే. 2001, ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగురవేసిన గులాబీ జెండా తదనంతరం రాజకీయ పార్టీగా,అభివృద్ధి సాధించిన తెలంగాణ రాష్ట్రానికి తొలి





ముఖ్యమంత్రి అయి, రాష్ట్రాన్ని అనేక రంగాలలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపి దేశానికే,ఆదర్శవంత రాష్ట్రంగా సంక్షేమ పథకాలు తెచ్చి కొన్ని అనివార్య కారణా లవల్ల,కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీల వలన మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటమికి గురికావడం జరిగింది.కానీ రానున్న, రోజులలో బిఆర్ఎస్ పార్టీని అధికారం లోకి తీసుకు రావడానికి ప్రతి ఒక్కరం కంకణ బద్ధులమై పని చేస్తామని,యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేసి అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు,సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమ రేందర్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,కౌన్సిలర్ చీమల రాజు సీనియర్ నాయకులు ఇట్టబోయిన గోపాల్ చెన్న మహేష్ శెట్టి బాలయ్య కాజా అజీముద్దీన్ తాడూరు బిక్షపతి ఎన్నబోయిన జాంగిర్ రత్నపురం పద్మ, ఎండి ఇస్మాయిల్,ఎండీ నాజీమ్ శాగంటి నరసింహ,గుజ్జ పవన్ హనుమంతు వెంకటేష్ అంజద్,పెంట నితీష్,ఎర్రోజు నరేష్,కొత్త సత్యం,గడ్డం యాదగిరి, సైదులు,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లిలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

దేవరకొండ ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి): బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గుడిపల్లి మండల కేంద్రంలో గుడిపల్లి గ్రామ సర్పంచి కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం, సామాజిక సేవా దృక్పథంతో పలు





కార్యక్రమాలు చేపట్టారు.గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లారు. ఎండల తీవ్రత దృష్ట్యా, అక్కడ పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఉపశమనం కలిగించేలా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేళ సామాన్య ప్రజల చెంతకు చేరి, వారికి చిన్నపాటి సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతు నిలువు దోపిడిని వెంటనే అరికట్టాలి

### నూనె వెంకట్ స్వామి డిమాండ్

నార్కట్ పల్లి, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి): అనేక సంవత్సరాల తరబడి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో ఎన్నడూ లేని విధంగా జిల్లా ప్రభుత్వ అధికారుల అండతో క్వింటాకు అదనంగా 5 కేజీల ధాన్యాన్ని మిల్లర్లు దోపిడీ చేయడానికి, అధికారులు జీవోలను విడుదల చేయడం



విస్తుబోయే అంశమని 25 క్వింటాళ్లు అమ్ముకునే ప్రతి రైతు 3000 రూపాయలు నష్టపోతున్నాడని, 50 క్వింటాల్ల రైతు 6000 రూపాయలు చొప్పున, 100 క్వింటాల ధాన్యాన్ని అమ్ముకునే ప్రతి రైతు 12 వేల రూపాయల చొప్పున దోపిడీకి గురవుతున్నాడని, ఇట్టి దోపిడీని చట్టబద్ధం చేసి రైతుల వద్ద ప్రతి క్వింటాకు 5 కేజీల ధాన్యాన్ని దోపిడీ చేయడాన్ని ఆపకపోతే అన్ని తహసిల్దార్ కార్యాలయాల ముందు రైతాంగంచే ధర్నాలు నిర్వహిస్తామని" ప్రజా పోరాట సమితి (పి ఆర్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి హెచ్చరించారు.మండలం లోనిమాంద్ర, జువ్విగూడెం, తొండ్లయి, నెమ్మని, చిన్న తుమ్మల గూడెం, అమ్మనబోలు, పల్లెపహాడ్ మొదలైన గ్రామాలలో ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించి రైతాంగం యొక్క అభిప్రాయాలను సేకరించి, ఆయన పై విధంగా మాట్లాడారు.ధాన్య కొనుగోలు కేంద్రాల ప్రత్యక్ష పరిశీలనలో పి అర్ పి ఎస్ జిల్లా నాయకులు గాదె ఎల్లేష్, దొండ నరసింహ యాదవ్, తిరగమల్ల యాదగిరి, రాపోలు రంగయ్య, కొమ్ము యాదగిరి, బొల్లు యాదగిరి, బొబ్బిలి మల్లేష్ యాదవ్, చల్ల సతీషు, ఏర్పుల లింగస్వామి యాదవ్, గాదె లింగయ్య, ఆదిమల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ ఉద్యమం దేశానికే ఆదర్శం

### ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు .. గ్రామ గ్రామాన రెపరెపలాడిన గులాబీ జెండా

తుంగతుర్తి, ఏప్రిల్ 27,(ప్రజా జ్యోతి): తెలంగాణ ఆత్మ గౌరవ జెండా ఎగిరిన చారిత్రాత్మక రోజు అని, అసాధ్యమని అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అని ఆ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య గులాబీ జెండా ఎగరవేయగా,మండల పరిధిలోని అన్ని గ్రామ స్థాయిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు గులాబీ జెండాను ఎగర వేసి పార్టీ ఆవిర్భావాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ నాయకత్వానికి మద్దతు తెలిపారు. గ్రామాల్లో పలుచోట్ల కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యకర్తల నినాదాలతో ఊరంతా సందడి చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ....2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగర వేసిన గులాబీ జెండా నేడు తెలంగాణ ప్రగతి ఆత్మ గౌరవానికి ప్రత్యేకంగా నిలిచిందన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి కేసీఆర్ బీఆర్ఎస్ ను స్థాపించారన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరిందన్నారు.అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేసినట్లు తెలిపారు. కుట్రలు, ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని కాంగ్రెస్ చూసిందనీ,రాష్ట్రం సిద్ధించాక కేసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమైందన్నారు. 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించిందనీ,ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఇప్పటికీ కేసిఆర్ మీద నమ్మకం ఉందనీ,కేసీఆరే మళ్లీ సీఎం కావాలని కోరుకుంటోందన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా మళ్లీ బంపర్ మెజారిటీతో అధికారంలోకి వస్తాం అని ఆశ భావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ జెండా మోసిన కార్యకర్తలకు పాధాభివందనం అన్నారు. అమరవీరుల త్యాగం మరువలేనిదనీ,వారి ఆకాంక్షల సాధనే ధ్యేయంగా బీఆర్ఎస్ ముందుకెళ్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీను, తునికి సాయిలు, మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి,బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు కుంచాల శ్రీనివాసరెడ్డి, తప్పట్ల ఎల్లయ్య, చింతకుంట్ల మనోజ్, మేడుదుల రమేష్, మాతంగి వెంకటమ్మ కరుణాకర్, మల్యాల రాములు, గాజుల యాదగిరి, గుండ గాని దుర్గయ్య, కొండగడుపుల నాగయ్య, గొపగాని రమేష్, తడకమల్ల రవికుమార్, గొప్పగాని శ్రీను, రవి నాయక్, రచ్చ నవిన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సారూ...మీ కాళ్లు మొక్కుతాం...నీకు దండం..

### గ్రామానికి నిధులు ఇచ్చి అభివృద్ధి చేయండి..!

### అభివృద్ధి నిధుల కోసం కోసం దండం పెట్టి వేడుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

తుంగతుర్తి, ఏప్రిల్ 27,(ప్రజా జ్యోతి): గ్రామ అభివృద్ధికి సిడిపి నిధులు కేటాయించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మందుల సామెల్ ను వినమ్రంగా అభ్యర్థించారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ



ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య మాట్లాడుతూ... ఎమ్మెల్యే సారూ... మీ కాళ్లు మొక్కుతాం...మీకు దండం పెడతాం... మా గ్రామానికి సిడిపి నిధులు ఇచ్చి అభివృద్ధికి తోడ్పడండి అంటూ తమ బాధలను వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రాథమిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని, ముఖ్యంగా రహదారులు, తాగునీరు, డ్రైనేజీ సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వివరించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామంలో ఎక్కడ చూసినా గత బిఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో నాటి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ చేసిన అభివృద్ధి, వాటికి గుర్తులుగా నాడు వేసిన శిలాఫలకాలు కనిపిస్తున్నాయి తప్ప నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న గ్రామంలో ఎక్కడ అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని ఎద్దేవ చేశారు. మీ పార్టీ నాయకులు అభివృద్ధి కోసం మిమ్మల్ని అడగకపోయినా... గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే బిఆర్ఎస్ పార్టీ నాయకులుగా, గ్రామస్తులుగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నామని అన్నారు. సిడిపి నిధులు కేటాయిస్తే గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక దళిత బిడ్డగా వేడుకుంటున్న గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి గ్రామంలో ఒక్క శిలా ఫలకమైన ఏర్పాటు చేయాలని వేడుకొన్నారు.తమ సమస్యలను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

నాంపల్లి, ఏప్రిల్,27(ప్రజా జ్యోతి): బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో భాగంగా సోమవారం మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాంపల్లి గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం ప్రధాన ఎజెండాలుగా బీఆర్ఎస్ పార్టీ దేశానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో సుంకిశాల మాజీ సర్పంచ్ రాములు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ బెల్లి సత్తయ్య, ముఖ్య కార్యకర్తలు కామిశెట్టి పాండు, గౌరు కిరణ్, గంజి సంజీవ, కస్తూరి రాము, గండూరి నరేందర్ పాల్గొన్నారు.

## సాయిగూడెంలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఆలేరు ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి



భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం సాయిగూడెం గ్రామంలో సోమవారం గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ స్థాపన లక్ష్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం పట్ల బిఆర్ఎస్ కట్టుబాటును నేతలు వివరించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బీజని బాల్ రాజు, ఊదరి రాములు, బండి శీను, పుట్ట పవన్, కొండ చంద్రారెడ్డి, ఇంజరాజు, ముద్దేపాక నరసయ్య, ముద్దేపాక లక్ష్మయ్య, సంగి స్వామి, చింతకాయల రవి, ముత్యం రామచందర్, అల్వాల బాలకృష్ణ, ఆలేటి శ్రీకాంత్, బోగారం మురళి, అల్వాల చంటి, ఆలేటి కర్ణాకర్, కట్టెగొమ్మల సిద్ధారెడ్డి, బీజని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

- మిన్నంటిన బీఆర్ఎస్ సంబరాలు
- ప్రజల ఆకాంక్షలకు నిలువుటద్దం మన పార్టీ
- కౌన్సిలర్ నకిరేకంటి రమణ సైదులు

నాగార్జునసాగర్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి: భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాగార్జున సాగర్ లో ఆ పార్టీ శ్రేణులు అత్యంత ఉత్సాహంగా సోమవారం నిర్వహించారు. పైలాన్ కాలనీలోని పిల్లర్ వద్ద 8వ



వార్డు కౌన్సిలర్ నకిరేకంటి రమణ,బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సైదులు,పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి,కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అలాగే హిల్ కాలనీ ఐదవ వార్డు మెయిన్ బజార్లో పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన మలిదశఉద్యమకారుడు మాజీ కౌన్సిలర్ హీరే కార్ రమేష్ జి,ఏడవ వార్డులోని బైపాస్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ ఏడవ వార్డు ఇంచార్జ్ సయ్యద్ మక్సుద్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు,ఈ సందర్భంగా కౌన్సిలర్ నకిరేకంటి రమణ సైదులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దశాబ్దాల కల స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమ నేత కేసీఆర్ ప్రాణాలకు తెగించి నాడు 27,ఏప్రిల్,2001,జెండా ఎత్తారు.నేడు రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికే దిక్సూచిలా నిలిచిందంటే అది మన పార్టీ నాయకత్వం వల్లే సాధ్యమైంది.పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ ను కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల లోనే ప్రజలను ఆగం ఆగం చేసిందని,విమర్శిం చారు,మళ్లీ ఆంధ్ర నాయకుల కనుసనల్లో తెలంగాణను ఉంచే ప్రయత్నం చేస్తుందని చెబుతూ,2029 ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారం చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారూ.అనంతరం మలిదశ ఉద్యమకారుడు మాజీ కౌన్సిలర్ రమేష్ జి మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యేంతవరకు విశ్రమించేది లేదని ఎలాంటి ఉద్యమాలకైనా పోరాటాల కైనా కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు రాబోయే రోజుల్లో కేసీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ పోతుందని ఆశాభావం



వ్యక్తం చేశారు, అలాగే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక గా, నీళ్లు, నిధులు నియామకాలే లక్ష్యంగా పుట్టిన పార్టీ మన తెలంగాణ రాష్ట్ర సమితి,నేడు కోట్లాది మంది ప్రజలకు అండగా నిలిచింది,ఈ ప్రాంత అభివృద్ధి లో పార్టీ కీలక పాత్ర పోషించింది,పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతాం,అని అన్నారు.జై తెలంగాణ,జై కేసీఆర్ నినాదాలతో నందికొండ పట్టణం మార్మోగింది.ఈ కార్యక్రమంలో 10వ వార్డు ఇంచార్జ్ కోడా విజయ్,1వ వార్డు ఇన్చార్జి పమ్మి జనార్దన్ రెడ్డి,2వ వార్డు ఇంచార్జ్ మహమ్మద్ గని,4వ వార్డు ఇన్చార్జి యాళ్ళ విజయ్,6వ వార్డు ఇంచార్జ్ చంద్రమౌళి నాయక్,9వ వార్డు ఇంచార్జ్ బత్తుల శేఖర్ బాబు,12వ వార్డు ఇంచార్జ్ మంజు శ్రీ,అలాగే ముఖ్య నాయకులు కోట్ల సైదులు కోదండరాం, గుడిసె రాజు, లలిత,లక్ష్మణ్ నాయక్ అర్జున్ నాయక్ శివ శేఖరాచారి నసీర్ పిట్ట సైదులు సుశీల,ఆటో యూనియన్ ప్రెసిడెంట్ నజీర్,జిలాని, రఫీ,అర్జున్ నాయక్, శివరాం, సుధాకర్ దేశ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం: మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు

కోదాడ టౌన్,ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ ఎర్నేని



కుసుమ, వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని 34వ వార్డులో స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు సహకారంతో కుర్రి సీతారాములు జ్ఞాపకార్థం ఆయన, 10 వ వర్ధంతి సందర్భంగా యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత



వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో దాదాపు 400 మందికి అన్ని రకాల వ్యాధులతో పాటు షుగర్, బీపీ, ఈసీజీ, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. లయన్స్ కంటి ఆసుపత్రి వారిచే కంటి పరీక్షలు చేసి మందులు అందించడంతోపాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. సామాజిక సేవలో స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర,పాండు లు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల తో పాటు వైద్యులను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కౌన్సిలర్లు నాగేశ్వరరావు, వంగూరి గోపి, తోట శ్రీను, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, గుండె పంగు రమేష్, కాంపాటి పుల్లయ్య, ఏర్పుల తిరుప్, శ్రావణ్, కుర్రి నాగరాజు, కుర్రి శ్రీను, కుర్రి వెంకమ్మ,కుడుముల శ్రీను, వంశీ, హేమావతి, చిట్టిప్రోలు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపూర్‌లో ఉపాధి హామీ పనుల పరిశీలన

– కూలీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం – పంచాయతీ కార్యదర్శి మాధవి లత



**కామారెడ్డి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న పనులను గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవి లత ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. పనుల నిర్వహణ, కూలీల హాజరు, పనుల నాణ్యత, కూలీలకు అందుతున్న సౌకర్యాలపై సమగ్రంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న నేపథ్యంలో ఉపాధి కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు మాత్రమే పనులు నిర్వహించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనోపాధి మెరుగుపర్చేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా నిరంతర ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు గ్రామాభివృద్ధి పనులు కూడా వేగవంతంగా కొనసాగుతున్నాయని, కూలీలు క్రమశిక్షణతో పనుల్లో పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అలాగే పనుల వద్ద తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ ఉప సర్పంచసి జి నరేష్ మెట్ కవిత, గ్రామ ఉపాధి సిబ్బంది, మొత్తం 55 మంది ఉపాధి కూలీలు పాల్గొన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పనులు పారదర్శకంగా మరియు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని స్థానికులు అభినందించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కూడా సాధ్యమవుతోందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# గర్గుల్ గ్రామంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– జెండా ఆవిష్కరించిన పార్టీ నాయకులు – మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే: కొట్టూరి జగదీశ్వర్



**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి ఎగురవేసి పార్టీ స్థాపన దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. గ్రామంలో పార్టీ శ్రేణులు నినాదాలతో ఉత్సాహభరిత వాతావరణం నెలకొల్పారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు కొట్టూరి జగదీశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతి, రాష్ట్ర సమగ్ర అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే పార్టీ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నాయకులు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కార్యకర్తలను మరింత ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మ శంకర్, బొంబోతుల కిష్టా గౌడ్, నిమ్మ భూంరెడ్డి, చంద్ పాషా, కట్లే నవీన్, జీవన్, స్వామి, హరీష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల

# కార్యక్రమంలో దత్తత సహాయ కేంద్రం ప్రారంభం





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 27. (ప్రజాజ్యోతి)** 2026: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఈరోజు అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు వారి చేతుల మీదుగా దత్తత సహాయ కేంద్రం ప్రారంభించబడింది. దత్తత ప్రక్రియలు, చట్టపరమైన నిబంధనలు, అవసరమైన పత్రాలు మరియు కౌన్సెలింగ్‌పై పౌరులకు మార్గదర్శకత్వం అందించడం ఈ సహాయ కేంద్రం ఉద్దేశం. దత్తత కోరుకునే తల్లిదండ్రులు, కుటుంబాలకు ఇది ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి (బి డబ్ల్యు ఓ), జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డిసిపిఓ), శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల పాలన కార్యక్రమంలో బాలల సంక్షేమ సేవలను బలోపేతం చేయడానికి, దత్తత సేవల్లో పారదర్శకత తీసుకురావడానికి ఈ కేంద్రం దోహదపడుతుందని తెలిపారు.

# గతుకుల' రోడ్డు.. ప్రయాణం ప్రాణాంతకం

గ్రామ ప్రధాన రోడ్డు పై నీటితో నిండిన

పెద్ద పెద్ద గుంతలతో వాహన చోదకుల నరకయాతన

అధికారుల నిర్లక్ష్యంతో అధ్వాన్నంగా మారిన గుమ్మిర్యాల్ రోడ్డు–లిపట్టించుకోని అధికారులు





**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** ఏర్గట్ల మండల పరిధిలోని గుమ్మిర్యాల్ గ్రామ ప్రధాన రహదారి అధ్వాన్నంగా తయారైంది. ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో రోడ్డంతా పెద్ద పెద్ద గుంతలమయంగా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు, గ్రామస్థులు భయ పడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రమాదం పొంచి ఉన్న గుంతలతో వాహన చోదకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భయం భయంగా వాహనాలు నడుపుతున్నారు. మూడు జిల్లాలను కలిపే సరిహద్దు గ్రామం కావడంతో అధిక సంఖ్యలో నిరంతరం వాహనాలు రాక పోకలు కొనసాగుతూ ఉంటాయి. రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంతల వల్ల వాహనదారులు ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ గుంతలు నిరంతరం నీటితో నిండి చెరువులను తలపిస్తున్నాయి. దీనివల్ల గుంత లోతు తెలియక వాహనదారులు పడిపోయి గాయాలపాలవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన పైపులు వేసి ఉంచినప్పటికీ కల్వర్టు పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. రోడ్డు పక్కన ఉన్న మట్టి కుప్పలు, నీటి నిల్వలు ప్రయాణికులకు అడ్డంకిగా మారాయి. కొత్తగా నిర్మించిన ఇళ్ల ముందు ఈ అధ్వాన్నమైన రోడ్డు గ్రామ రూపురేఖలను దెబ్బతీస్తోందని స్థానికులు మండిపడుతున్నారు.

**గ్రామస్థుల డిమాండ్**

నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారిని వెంటనే బాగు చేయాలని, నీరు నిలువ లేకుండా కల్వర్టు నిర్మించి మురికి నీరు , సాగు నీరు రోడ్డు కిందనుండి బయటికి వెళ్లేలా వెంటనే చర్యలు చేపట్టి తమ ఇబ్బందులను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# గర్గుల్ గ్రామంలో ఆధ్యాత్మిక వైభవం

– శ్రీశ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 40వ రథోత్సవ మహోత్సవాలు

– భక్తజన సందోహంతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం

– రెండో రోజు ఉదయం పడిపూజ సాయంత్రం రథోత్సవం వైభవంగా నిర్వహణ

– మూడు రోజులపాటు అన్నప్రసాద వితరణ – ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు






**కామారెడ్డి. రూరల్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతోంది. గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో జరుగుతున్న 40వ రథోత్సవ మహోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ మహోత్సవాలు గ్రామ ప్రజల్లో భక్తి ఉత్సాహాలను నింపుతూ, గర్గుల్ గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాయి. రథోత్సవ మహోత్సవాల రెండో రోజు అయిన ఆదివారం 27 -04-2026 ఉదయం 8 గంటలకు స్వామివారికి ప్రత్యేక పడిపూజ కార్యక్రమం అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. వేదమంత్రాల నడుమ ఆలయ పూరోహితులు వంగల ప్రసాద్ ఆచారి ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమం సందర్భంగా ఆలయ ప్రాంగణం "జై వీరబ్రహ్మేంద్ర స్వామి" నినాదాలతో మారుమోగింది. భజన మండలి సభ్యులు భక్తిగీతాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అలరించారు. గ్రామ యువకులు, బజరంగ్ దళ్ కార్యకర్తలు ఉత్సవాల నిర్వహణలో చురుకుగా పాల్గొని సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్, దేవస్థాన కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, భజన మండలి సభ్యులు, బజరంగ్ దళ్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రథోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా విద్యుద్దీపాలతో, పూలతోరణాలతో సుందరంగా అలంకరించగా, ఆలయ పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ మూడు రోజులపాటు అన్నప్రసాద వితరణ నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారి కృపతో గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని భక్తులు ప్రార్థించారు. గ్రామస్థుల సమిష్టి సహకారంతో ప్రతి ఏడాది కన్నా ఈసారి రథోత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ మహోత్సవాలు గ్రామ ఐక్యతకు, భక్తి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

### కోటలపల్లి గ్రామంలో బీఆర్ఎస్

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహణ

– అధ్యక్షులు జొన్నకంటి కిష్టయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ పాల్గొన్న సర్పంచ్ – ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కట్టుబడి పనిచేయాలని నాయకుల పిలుపు





**కామారెడ్డి రూరల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం, కోటలపల్లి:భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలం కోటలపల్లి గ్రామంలో వేడుకలను అత్యంత ఘనంగా, అట్టహాసంగా నిర్వహించారు. గ్రామ అధ్యక్షులు జొన్నకంటి కిష్టయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు మరియు పార్టీ సీనియర్ నాయకులు, యువకులు కార్యకర్తలు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమ ప్రారంభంలో పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించిన అనంతరం నాయకులు పార్టీ స్థాపన దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో బీఆర్ఎస్ పార్టీ పోషించిన పాత్రను స్మరించుకుంటూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన పార్టీగా కొనియాడారు. అనంతరం పార్టీ చరిత్ర, రాష్ట్ర అభివృద్ధి కోసం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలు, గ్రామీణాభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో విశేష మార్పు తీసుకువచ్చాయని తెలిపారు. గ్రామంలో కూడా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ కోటలపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి సేవ చేయడం ద్వారానే పార్టీకి మరింత ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. వేడుకల సందర్భంగా కార్యకర్తలు పార్టీ నినాదాలతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. గ్రామ ప్రజలు నాయకులకు అభినందనలు తెలియజేసి గ్రామాభివృద్ధి కోసం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ఘనంగా

# బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 27:** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, కమ్మర్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొంటికంటి నరేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు కార్యకర్తల కృషితోనే పార్టీ బలోపేతమైందని కొనియాడారు. ఈ వేడుకల్లో కమ్మర్‌పల్లి ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్, మాజీ సర్పంచ్ గడ్డం స్వామి, మైనార్టీ మండల అధ్యక్షులు హైమద్, పార్టీ సీనియర్ నాయకులు బద్దం రాజేశ్వర్, రేంజర్ల మహేందర్, తీగల హరీష్, కొత్తపల్లి రఘు, కటిక శ్రీను, తమ్మల రాకేష్, పత్రి శ్రావణ్, కోరి నరసయ్య, సుంకరి మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. చివరగా కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈ రోజు మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందితెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా 2001లో జలదృశ్యంలో పురుడు పోసుకున్న బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రయాణంలో అనేక ఒడిదుడుకులను తట్టుకుని నిలబడ్డది అని పార్టీ నాయకులు అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో 14 ఏళ్ల అలుపెరుగని పోరాటంచేసి 60 ఏళ్ల స్వరాష్ట్ర స్వప్నాన్ని సహకారం చేసి కేసీఆర్ కొత్త చరిత్ర సృష్టించాడని పోరాడి తెచ్చుకున్న తెలంగాణను 10 ఏండ్లు పాలించి అద్భుతాలు చేయడం జరిగింది అన్నారు . కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలపడం జరిగిందనీ 24 గంటల కరెంటుతో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల బతుకులు వెలుగులు నింపారన్నారు. మిషన్ కాకతీయకు అంకురార్పణ చేసి 46వేల చెరువులను పునరుద్ధరించి మిషన్ భగీరథ తో ఇంటి ఇంటికి నల్ల నీళ్లు అందించారనీ నిరుపేద తల్లిదండ్రులకు కల్యాణ లక్ష్మితో సాంత్వన కలిగించారని తెలిపారు. రైతు భరోసా ఇచ్చి అన్నదాతల బతుకులు మార్పులు తెచ్చారు ప్రపంచమే ఆశ్చర్యపోయేలా బృహత్తరమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి వ్యవసాయ రంగా రూపురే కలు మార్చి తెలంగాణ రైతన్న నీటి బాధ లేకుండా చేయడం జరిగిందనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న

# రాష్ట్ర నాయకులు పాశం కుమార్





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 27** ఇందల్వాయి మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చిలువరి దాస్ అనంతరం రాష్ట్ర నాయకులు పాశంకుమార్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈ రోజు మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందితెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా 2001లో జలదృశ్యంలో పురుడు పోసుకున్న బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రయాణంలో అనేక ఒడిదుడుకులను తట్టుకుని నిలబడ్డది అని పార్టీ నాయకులు అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో 14 ఏళ్ల అలుపెరుగని పోరాటంచేసి 60 ఏళ్ల స్వరాష్ట్ర స్వప్నాన్ని సహకారం చేసి కేసీఆర్ కొత్త చరిత్ర సృష్టించాడని పోరాడి తెచ్చుకున్న తెలంగాణను 10 ఏండ్లు పాలించి అద్భుతాలు చేయడం జరిగింది అన్నారు . కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలపడం జరిగిందనీ 24 గంటల కరెంటుతో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల బతుకులు వెలుగులు నింపారన్నారు. మిషన్ కాకతీయకు అంకురార్పణ చేసి 46వేల చెరువులను పునరుద్ధరించి మిషన్ భగీరథ తో ఇంటి ఇంటికి నల్ల నీళ్లు అందించారనీ నిరుపేద తల్లిదండ్రులకు కల్యాణ లక్ష్మితో సాంత్వన కలిగించారని తెలిపారు. రైతు భరోసా ఇచ్చి అన్నదాతల బతుకులు మార్పులు తెచ్చారు ప్రపంచమే ఆశ్చర్యపోయేలా బృహత్తరమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి వ్యవసాయ రంగా రూపురే కలు మార్చి తెలంగాణ రైతన్న నీటి బాధ లేకుండా చేయడం జరిగిందనీ చెప్పారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే పార్టీ బలోపేతానికి పిలుపునిస్తుందని రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పిలుపుమేరకు పార్టీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా ఉండాలని దాస్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మాజీ ఉప సర్పంచ్ రాము చంద్రాయన్ పల్లి సర్పంచ్ అరటి రఘు చింతల దాస్ పిండి గంగాధర్. క్రాంతి టీ కాశీరాం. రాజేందర్. శ్రీనివాస్. కమ్మరి శ్రీనివాస్ మండల్ నాయకులు పాల్గొన్నారు

# గులాబీ గుబాళింపు

– గ్రామ గ్రామాన ఎగిరిన గులాబీ జండా





**చిన్నకోదూరు, ఎప్రిల్27,(ప్రజా జ్యోతి):-** తెలంగాణ ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, ప్రజలే కేసీఆర్ ప్రాణమని భారాస పార్టీ మండల అధ్యక్షుడు కామని శ్రీనివాస్ పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన ఆపార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు.రాష్ట్ర అభివృద్ధిలో బిఆర్ఎస్ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో బిఆర్ఎస్ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో బిఆర్ఎస్ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధించింది మొదలుకొని రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రజల కోసమేనన్నారు. రైతులు, మహిళలు, యువత అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, మాజీ సర్పంచ్ ఉమేష్ చంద్ర, మెట్ పల్లి సర్పంచ్ ధర్మాజీపేట తిరుపతి రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, విద్యార్థి, యువజన, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

– గజ్వేల్ ఏఎంసీ ఛైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి







**గజ్వేల్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం అని గజ్వేల్ ఏఎంసీ ఛైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం జగదేవ్ పూర్ మండల పరిధిలోని తీగుల్, మునిగడప,చాట్లపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకెపి ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ లు రజిత, ముచ్చపతి బాలయ్య,ఐలయ్య,ఐకెపి ఏపీఎం గ్యార నర్సయ్య తో కలిసి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని,కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు తమ పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆరబెట్టుకొని,కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.రైతు పండించిన ప్రతి గింజను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా,అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కేసిరెడ్డి రవీందర్ రెడ్డి,మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి నర్సింలు, మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్,నాయకులు బట్టు దయానంద్ రెడ్డి, గుర్రం శ్రీధర్,ఐకెపి సీసీలు రవి,నాగరాజు,బాల కృష్ణ లింగం,అనురాధ,పుష్ప లత,సుమలత, వివోఏ లు కల్పన,రేణుక,వసంత సుదర్శన్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సంఘం మహిళా అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



**కొమురవెల్లి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):-** మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ యాస్మిన్ భర్త మహమ్మద్ బాబు జానీకి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.15,000 ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కును బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందేలా సహకరించిన జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గీస బిక్షపతి, మాజీ జెడ్పీటీసీ సిలివేరు సిద్ధప్ప, లెనిన్ నగర్ గ్రామ సర్పంచ్ దాసరి పర్శరాములు, మాజీ సర్పంచ్ పబ్బోజు విజేందర్, కరుణాకర్, ఏర్పుల మహేష్, తలారి కిషన్, దాసరి మచ్చేందర్, చదరపల్లి నర్సింగరావు, పాశం స్వామి, పోట్లచెరువు తిరుపతి, భైరి మహేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి శాస్త్రీయ వ్యవసాయం అవసరం

– కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన శిక్షణ





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27:** వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సమతుల్య ఎరువుల యాజమాన్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు ఆధునిక పద్ధతులపై కీలక సూచనలు అందించారు.సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ సంబాజీ దత్తాత్రేయ నల్కర్ మాట్లాడుతూ, రైతులు సమగ్ర పోషక యాజమాన్యాన్ని అనుసరించి ప్రతి పంటకు సూచించిన మోతాదులోనే ఎరువులు వినియోగిస్తే భూమి ఆరోగ్యం కాపాడబడుతుందని స్పష్టం చేశారు.సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. ప్రతాపరెడ్డి, మట్టి నమూనా సేకరణ మరియు పరీక్షల ప్రాముఖ్యతను వివరించి, వాటి ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని రైతులకు సూచించారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా వచ్చే ప్రయోజనాలపై కూడా అవగాహన కల్పించారు.వ్యవసాయ విస్తరణ అధికారి మాజిద్ అలీ మాట్లాడుతూ, యాసంగి పంట అనంతరం జీలుగు, జనుము వంటి పచ్చ ఎరువుల పంటలు వేసి 45 రోజుల తర్వాత భూమిని దున్నడం ద్వారా నేల సారం పెరిగి దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరెగూడెం సర్పంచ్ చైతన్య హనుమంత్ రెడ్డి, ఏఈఓ మాజిద్ అలీతో పాటు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణకు ప్రజలకు బిఆర్ఎస్ రక్షణగా ఉంటుంది

– మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి







**తొగుట, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** తెలంగాణా ఉద్యమం మొదలుకొని నేటివరకు తెలంగాణకు అండగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ భవిష్యత్ లో సైతం రక్షణగా ఉంటుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రమైన తొగుటలో నిర్వహించిన వేడుకల్లో మండల నాయకులతో కలిసి పాల్గొన్న రాంరెడ్డి మాట్లాడుతూ 2001 ఏప్రిల్ 27న ఇదే రోజున తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమే లక్ష్యంగా కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిడికెడు మందితో ప్రారంభమైన టీఆర్ఎస్ పార్టీ గురించి నాడు మఖలో పుట్టి పుబ్బలో పోతుందని, మర్రిచెన్నారెడ్డి లాంటి వారితోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధ్యం కాలేదని గేలిచేశారన్నారు. తెలంగాణకు పచ్చి వ్యతిరేకమైన సమైఖ్యాంధ్ర ప్రభుత్వాలు, బలమైన కాంగ్రెస్, టీడీపీ క్యాడర్ ను దాటుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతూ జాతీయ స్థాయిలో మద్దతు తీసుకొని తెలంగాణ సాధించడమేకాకుండా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంగా బిఆర్ఎస్ నిలిచిందన్నారు . అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం తొమ్మిదిన్నరేళ్లలో తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో ముందుకు సాగడం జరిగిందన్నారు. సముద్రంలో వృధాగాపోతున్న గోదావరి జలాలను కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మూడేళ్లలో వందల కిలోమీటర్ల వరకు ప్రాజెక్టులు, ఆనకట్టలు, పంప్ హౌజ్ లు, సబ్ స్టేషన్లు నిర్మించి బీడు భూముల్లో గోదావరి జలాలు పారించడం జరిగిందన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, చిన్న జిల్లాల, మండలాల ఏర్పాటు, జిల్లాకో మెడికల్ కళాశాలలు తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారని, కేసీఆర్ కోసం తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొగుట మండలంలోని గ్రామ గ్రామాన బీఆర్ఎస్ జెండాలను ఎగురవేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా వెంకట్రావుపేట, లింగంపేట, తుక్కాపూర్ తదితర గ్రామాల్లో బిఆర్ఎస్ శ్రేణులు పార్టీ జెండా ఎగురవేసి సంబరాలు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సిలువేరు శ్రీనివాస్ గౌడ్, నాయకులు సుతారి రమేష్, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, కుర్మ యాదగిరి, దోమల కొమురయ్య, వెల్పుల స్వామి, బిక్కునూరి శ్రీశైలం, భూపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, ప్రశాంత్, సత్తయ్య, సంతోష్, వెంకటేష్, మాదాసు అరుణ్ కుమార్, రడం భాస్కర్ గౌడ్, అనిల్ కుమార్, ఒర్రె అంజనేయులు, చిప్ప నర్సింహులు, అంజనేయులు, శీత మల్లయ్య, రాములు, కనకరాజు, బెజ్జనమైన నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

– సిఐటియు జిల్లా కోశాధికారి భాస్కర్



**తొగుట, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** ప్రపంచ కార్మిక దినోత్సవం మే ఒకటవ తేదీన జరిగే మీడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట జిల్లా తొగుట మండల కేంద్రంలో నిర్వహించిన సిఐటీయూ గ్రామ కన్వినర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ మేడే సందర్భంగా ప్రతి గ్రామంలో జండావిష్కరణలు చేయాలని, మేడే 2026 సందర్భంగా కార్మిక వర్గం మతతత్వ, అస్తిత్వ రాజకీయాలను నిశితంగా పరిశీలించి కార్మికవర్గ ఐక్యతకు కారణమవుతున్న అంశాలను విశ్లేషించుకుని రక్తం ఏరులై పారిన సందర్భంలో అవతరించిన కార్మికుల హక్కులు పూర్తిగా హరించుకు పోకుండా ఉండే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఎనిమిది గంటల పనిదినం కోసం 1885 వ సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో తమ రక్తాన్ని ధారపోసి హక్కులు సాధించారని అన్నారు. కార్మికులందరూ ఐక్యంగా పోరాడి సాధించుకున్న 29 కేంద్ర కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా తయారుచేసి గత సంవత్సరం నవంబర్ 22 న లేబర్ కోడ్‌లను నోటిఫై చేస్తూ ఈ ఏప్రిల్ 1 నుండి అమలుకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గం అన్నారు. ఇదే అదునుగా యాజమాన్యాలు తమ ఇష్టారీతిన పని గంటలను పెంచుకున్నాయనీ, నియామకాలను ఇష్టారీతిన తక్కువ కాలానికి లేదా అవసరమున్న సందర్భానికి నియమించుకొని వర్కర్ల భవిష్యత్తు పై ఎలాంటి హామీలు ఇవ్వకుండా పబ్బం గడుపుకుంటున్నాయని విమర్శించారు. మేడే స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక పోరాటాలు జరిగి కార్మికులకు చాలా వరకు విముక్తి కలిగించాయనీ, రష్యా విప్లవ నాయకుడు లెనిన్ ఆధ్వర్యంలో జరిగిన రష్యా విప్లవం విజయం సాధించిన అనంతరం కార్మిక హక్కులకు కార్మిక సంఘాల ఏర్పాటుకు అవకాశాలు కూడా పెరిగాయనీ తెలిపారు. అందువల్లనే 1926 నుండి అనేక దేశాలు, మరియు భారతదేశంలో కూడా కార్మిక హక్కులకు సంబంధించిన అనేక చట్టాలు రూపొందించ బడ్డాయన్నారు. ఇప్పుడు ఆ చట్టాలన్నీ మటుమాయం అయిపోయి లేబర్ కోడ్‌లలో కలిసిపోయి కార్మికులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దోపిడీ వర్గాలను ధీటుగా ఎదుర్కొనే గుణాత్మక పోరాటాలను నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కదిలి త్యాగాల ఫలితంగా సాధించుకున్న హక్కులు మేడేను జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల సిఐటీయూ కన్వీనర్ ఏ. వసంత, హేమలత, లావణ్య, మాణిక్యం, ప్రభాకర్, యాదగిరి, ఎండి సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# యావత్తు తెలంగాణ కేసీఆర్ సీఎం కావాలంటుంది

- కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్‌తోనే తెలంగాణ సాధన
- ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన పార్టీ బిఆర్ఎస్
- మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్
- పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు
- బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 27:** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తెలంగాణ రాష్ట్ర సాధనకు కీలక మలుపుగా నిలిచిందని మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన ఉద్యమం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిందని పేర్కొన్నారు.మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ కోసం ఎన్నో దశాబ్దాలుగా కొనసాగిన పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ ఒక వేదికగా మారిందన్నారు. కేసీఆర్ దూరదృష్టి, పట్టుదల వల్లే ఉద్యమం సాఫల్యం సాధించిందని తెలిపారు.తెలంగాణ ఉద్యమ కాలంలో విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఏకమై బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, ప్రాంతీయ అసమానతలను తొలగించేందుకు పార్టీ నిరంతరం కృషి చేసిందన్నారు. ఆ పోరాట ఫలితంగానే 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని చెప్పారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లిందన్నారు. రైతులకు సాగునీరు, 24 గంటల విద్యుత్, పేదలకు గృహాలు, మహిళలకు ఆర్థిక సహాయం వంటి అనేక పథకాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిందని వివరించారు. గ్రామీణ అభివృద్ధి, పట్టణ మౌలిక వసతుల మెరుగుదలలో కూడా ప్రభుత్వం విశేష కృషి చేసిందని తెలిపారు. ప్రస్తుతం కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తోందని, భవిష్యత్తులో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకిరెడ్డి.కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ గడ్డమీద కృష్ణ గౌడ్,లింగారెడ్డి,కౌన్సిలర్లు దీపక్ కుమార్,సోహెల్, మాజీ కౌన్సిలర్ లు మాయ. మల్లేశం, చంద్రకళ, విజయలక్ష్మి, ఆర్కే శ్రీనివాస్,నాయకులు ప్రభు రెడ్డి, ఏనుగుల రాజు,గట్టేష్,సాదిక్, ఇందాద్, సాయ గౌడ్, ఇస్మాయిల్, సునీల్, సాయికుమార్,మహిళా నాయకురాలు రాధా,లత తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతిఒక్కరు పాటుపడాలి

– కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్






**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి ;** హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ అన్నారు. పెద్ద శంకరంపేట లోని తిరుమలాపూర్ జ్యోతిర్లింగాల దేవాలయంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హిందూ సమ్మేళనం సందర్భంగా పేటలోని రామాలయం నుండి పట్టణ పురవీధుల గుండా యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంగ్రామ్ మహారాజ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ సహ కార్యవాహ బి నర్సింలు మాట్లాడుతూ హిందూ సంఘటన ధ్యేయంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కృషి చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తయిందని శతాబ్ది ఉత్సవాలలో భాగంగా దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలలో యువకులలో దేశభక్తి క్రమశిక్షణ సేవాభావం నిర్మాణం చేసేందుకు ఆర్ఎస్ఎస్ నిరంతరం పాటుపడుతుందన్నారు. ప్రపంచంలో భారతదేశ విశ్వ గురువు స్థానాన్ని సాధించేలా ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం తపస్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు గురు చరణం హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు డి నవీన్ కుమార్. ఆర్ఎస్ఎస్ హిందూ సంఘాల బాధ్యులు సీతారామారావు జైహింద్ రెడ్డి వీరప్ప సతీష్ గౌడ్ సర్వేశ్వర్ రవివర్మ అధిక సంఖ్యలో యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై వడ్లు పోయొద్దు

సర్పంచ్ హెచ్చరిక



**కొండపాక ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):-** రైతులు రోడ్లపై వడ్లు పోయడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలు చోట్ల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. బందారం గ్రామంలో నిన్న రాత్రి రోడ్డుపై వడ్ల కుప్పల కారణంగా ఒక వాహనం, ఆటో మధ్య ప్రమాదం చోటుచేసుకుంది. ఈ విషయంపై గ్రామస్థులు బందారం సర్పంచ్ కొలుపుల గంగాధర్‌కు ఫిర్యాదు చేయగా, ఆయన ఈరోజు ఉదయం అంకిరెడ్డిపల్లె సర్పంచ్‌తో మాట్లాడి రోడ్డుపై వడ్లు పోసిన రైతులను పిలిపించి వెంటనే ఖాళీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పార్టీ జెండాను ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్



**పెద్దేముల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** పెద్దేముల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ గులాబి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 26 సంవత్సరాలు గడిచిన ప్రజల్లో పార్టీపై ఉన్న విశ్వాసం చెక్కుచెదరలేదని గుర్తు చేశారు. అదేవిధంగా పార్టీ కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుతున్నారని గుర్తు చేశారు . రానున్న సార్వత్రిక ఎన్నికలలో పార్టీ ఘనవిజయం సాధించి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్టీ ఎన్నో ఉద్యమాలు చేసి చివరకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సంక్షేమం పథకాలు అందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతి రైతుకు రైతు బీమా, రైతుబంధు వంటి పథకాలతో ఎంతోమంది లబ్ధి పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యాదయ్య, నర్సింలు, విఠల్,శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, నర్సింలు గౌడ్, ఈశ్వర్ గౌడ్, మాధవరెడ్డి, గోపాల్ రెడ్డి, చందర్,వెంకట్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం...

కేసారం గ్రామంలో ఉత్సాహభరిత వేడుకలు



**మోమిన్ పేట్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేసారం గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య మరియు సీనియర్ నాయకుడు అబ్బాస్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పార్టీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ముందుండి పనిచేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పార్టీ పట్ల తమ అంకితభావాన్ని చాటుకున్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని, పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి, పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో సాయన్న ప్రవీణ్ శ్రీను ఫయాజ్ శ్రీకాంత్ అశోక్ ఆగమయ్య బిక్షపతి సుకుమార్ ఇమ్రాన్ బీరప్ప మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

- అలియాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ చంద్రశేఖర్





**శామీర్ పేట్, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి) :** 2027 జనాభా లెక్కల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అలియాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ చంద్రశేఖర్ ఆదేశించారు. సోమవారం అలియాబాద్ మున్సిపాలిటీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యూమరేటర్ మరియు సూపర్వైజర్ లకు మూడు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కలు ప్రతిపాదికగా ఉపయోగపడతాయన్నారు. వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వతసుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు.మొదటి విడతలో భాగంగా మే 11 నుండి జూన్ 9 వరకు గణన గృహాల సంఖ్య లెక్కించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ తిరుమలేష్, ఫీల్డ్ ట్రైనర్స్ రవీంద్ర చారి, యాదగిరి, మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్ ఫౌండేషన్‌లో ఘనంగా దాసరి నాగభూషణరావు 18వ వర్ధంతి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యులు దాసరి నాగభూషణరావు18 వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ కొండాపూర్ లోని సి ఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఆయనకు నివాళులు అర్పించడం జరిగింది.సి ఆర్ ఫౌండేషన్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు,ఉపాధ్యక్షులు కంభంపాటి అజయ్ కుమార్,ట్రెజరర్ వృద్ధాశ్రమం డైరెక్టర్ వి.చెన్నకేశవ రావు,సీఆర్ పాలీ క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కె.రజని,మహిళాసంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోస్యభట్ల కల్పన దాసరి నాగభూషణరావు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో దాసరి నాగభూషణరావు తుది శ్వాస వరకు ప్రజా అభ్యున్నతికి,సి ఆర్ ఫౌండేషన్ స్థాపనకు చేసిన కృషిని,ఆయన త్యాగనిరతిని వారు గుర్తు చేసుకున్నారు.దాసరి నాగభూషణ రావు గారు రాజ్యసభ సభ్యులుగా ఉన్న కాలంలో వారి వద్ద పీ ఏ గా పనిచేసిన వృద్ధాశ్రమ వాసి యెలినేని సత్యనారాయణ మాట్లాడుతూ... దాసరి నాగభూషణం రావు త్యాగనిరతి, పనిచేయటంలో పట్టుదల,నిబద్ధత,సి ఆర్ ఫౌండేషన్ స్థాపనలో ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ సలహా కమిటీ సభ్యులు యన్.రాజేంద్ర రావు, మల్లంపాటి వెంకటేశ్వర రావు,ఇందుకూరి అరుణకుమారి,వెలువోలు సాంబశివరావు, మహిళాసంక్షేమ కేంద్రం కమిటీ సభ్యులు వి లలిత,ఉపాధ్యాయినిలు,వృద్ధాశ్రమ వాసులు, హోమ్ మేనేజర్ శ్రీనివాస్,తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# షాపింగ్ కాంప్లెక్స్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- దేవాలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





**తాండూరు ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలోని శ్రీ పోట్లి మహారాజ్ దేవాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులతో కలిసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులతో పాటు నూతనంగా నిర్మిస్తున్న ఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణంలో చేపట్టిన పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించి, నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత దేవాదాయ శాఖ ఈఓ నరేందర్‌కు సూచించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అన్నారు.దేవాలయ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి ద్వారా భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రధాన రోడ్డు భాగంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులు పూర్తయిన తర్వాత స్థానిక వ్యాపారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు, పట్టణ ఆర్థికాభివృద్ధికి ఇది తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రతి పనిలో కూడ పారదర్శకత ఉండాలి అంతే కాకుండా నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, దేవాలయ కమిటీ చైర్మన్ ప్రసాద్ గౌడ్, అధికారులు, కౌన్సిలర్ లు, నాయకులు ఉన్నారు.

# తాండూరులో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- కేక్ కట్ చేసిన పార్టీ నేతలు - కాంగ్రెస్ పాలనపై విసుగు చెందిన ప్రజలు
- మళ్లీ అధికారంలోకి రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే - పార్టీ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి - మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు





**తాండూరు ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి :** తాండూర్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత్ రాష్ట్ర సమితి ( బిఆర్ఎస్ పార్టీ) 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ కార్యకర్తలు, అభిమానుల సందడి మధ్య పండుగ వాతావరణంలో జరుపుకోవడం సంతోషకరమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో మంది పేదలు లబ్ధి పొందారని గుర్తు చేశారు. రైతుబంధు రైతు బీమా ఎంతో ఉపయోగపడింది అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అయోమయ పాలనతో ప్రజలు విసుగు చెందారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి,మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ కోట్రీకే విజయలక్ష్మి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు, శోభారాణి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, తాండూర్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు నవీన, సుప్రియ, నాగలక్ష్మి, జావేద్, యోగానంద్, సురేష్ నాయక్, సలీం, సంతోష్ గౌడ్, రుద్రు పాటిల్, ఇంతియాజ్, భీమ్ సింగ్, అనంత రెడ్డి, దత్తాత్రేయ, ఇబ్రహీం, వినోద్, సోహెబ్, కోట్రీకే శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# "డ్రగ్స్ వల్ల యువత ప్రాణాలకు ముప్పు భవిష్యత్తుపై కత్తి" మోమిన్ పేట్‌లో ఎక్సైజ్ శాఖ అవగాహన సదస్సు



**మోమిన్ పేట్ ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రొహిబిషన్ ఽ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మోమిన్పేట్ గ్రామంలోని రైతు వేదికలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగం రోజు రోజుకు పెరుగుతూ యువతను తీవ్రంగా దెబ్బతీస్తోందని, ఇది వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా కుటుంబాలపై, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌కు బానిసలైతే జీవితం నాశనం అవుతుందని, యువత తమ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే సమాజంలో ఎక్కడైనా డ్రగ్స్ సంబంధిత అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారం ఉంటేనే ఈ సామాజిక సమస్యను సమూలంగా నిర్మూలించవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఽ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఓ. సహదేవుడు, మోమిన్ పేట్ ఎంపీడీవో సృజన సాహిత్య, వ్యవసాయ అధికారి రామకృష్ణ రెడ్డి,ఏపీఎం,శంకరయ్య సబ్-ఇన్స్పెక్టర్ భరత్ భూషణ్ గ్రామ సర్పంచ్ సంధ్యా సుభాష్ తదితరులు పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించడం అత్యవసరమని పేర్కొన్నారు. వివిధ గ్రామాలకు చెందిన యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ద్వారా డ్రగ్స్‌పై ప్రజల్లో చైతన్యం పెంపొందించడంతో పాటు, సమాజాన్ని రక్షించేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాల్సిన అవసరాన్ని అధికారులు పునరుద్ఘాటించారు.

# ఎకో టౌన్(డంపింగ్ యార్డ్)ను తరిమి కొడదాం





- దంపింగ్ యార్డ్ ఏర్పాటుతో గాలి నీరు విషతుల్యం
- ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- వ్యవసాయంపై ఆధారపడిన రైతుల జీవితాలపై కోలుకోలేని దెబ్బ
- డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఉపసంహరించుకోకపోతే భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బండ రావిరాల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 268లో 494 ఎకరాల విస్తీర్ణంలో ఏకో టౌన్ పేరుతో ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలంటూ బాధిత గ్రామాల సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చిన్న రావిరాల గ్రామపంచాయతీ పరిధిలోని గువ్వలేటి చౌరస్తాలో గల ఎస్సారెస్ గార్డెన్ లో బండ రావిరాల సర్పంచ్ కంది కంటి విజయ్ కుమార్,చిన్న రావిరాల సర్పంచ్ పద్ధతి బాలకిషన్ గౌడ్, పిల్లయి పల్లి సర్పంచ్ పెరుమాళ్ళ మహాలక్ష్మి దానయ్య,దేశ్ ముఖి సర్పంచ్ దుర్గం జంగయ్య యాదవ్, బలిజగూడ సర్పంచ్ ఉప్పు మాధవి నవీన్ కుమార్, జగత్ పల్లి సర్పంచ్ ఇట్ట మోని మహేష్ యాదవ్ లు ఆయా గ్రామాల బాధిత రైతులు,ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ పై వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బండ రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం జూలై మాసంలో ఒక దినపత్రికలో బండ రావిరాలకు డంపింగ్ యార్డ్ రాబోతుందంటూ ఒక వార్తా కథనం ప్రచురితమైందన్నారు.ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే ను వెళ్లి అడుగగా డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు అవుతుందన్న విషయం తమ నోటీసులో లేదని ఆయన తెలియజేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నామన్నారు.ఈ క్రమంలో మూలిగే నక్కపై తాటి పండు పడ్డచందంగా బండ రావిరాలలో డంపింగ్ యార్డ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని సమాచారం పరిసర గ్రామాల ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తుందన్నారు. మన గ్రామాల్లో ఉన్న పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన బాధ్యత అని డంపింగ్ యార్డ్ వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతాయని, చెత్తలోని వ్యర్థాలు భూమిలోకి ఇంకి నీరు విషతుల్యం అవుతుందని డంపింగ్ యార్డ్ ఏర్పాటును అడ్డుకునేందుకు రాజకీయ పార్టీల కతీతంగా ప్రతి ఒక్కరు ఏకం కావాలని అందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని భవిష్యత్తు కార్యాచరణ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇది ఏ ఒక్కరి వ్యక్తిగత సమస్య కాదని కొన్ని గ్రామాల ప్రజల ఆరోగ్యాలపై, వారు పీల్చే గాలి, త్రాగే నీటిపై తీవ్ర ప్రభావం చూపించి వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందన్నారు. బండరావిరాల చిన్న రావిరాల పిల్లాయిపల్లి దేశముఖ పెద్దగూడెం జగత్ పల్లి సత్తుపల్లి కవాడి పల్లి, బలిజగూడ బాచారం తారామతి పేట్ గౌరెల్లి గ్రామాల ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తం కావలసిన అవసరం ఉందన్నారు.అనంతరం చిన్న రావిరాల గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ జనావాసాలకు దూరంగా ఎక్కడో ఏర్పాటు చేయవలసిన డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేస్తే వ్యవసాయాన్ని నమ్ముకొని ఉన్న రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. డంపింగ్ యార్డ్ నుండి వెలుపడే భరించలేని దుర్వాసనతో ఈగలు దోమల సమస్యలు పెరిగి వింత వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉంటుందన్నారు. ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే డంపింగ్ యార్డ్ ఏర్పాటును బాధిత కుటుంబాలు అడ్డుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఉపసంహరించుకోకుంటే ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలతో కలిసి తమ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. అనంతరం అబ్దుల్లాపూర్ మెట్టు తాజా మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా మైనింగ్ జోన్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇప్పుడే కొద్దికొద్దిగా కోలుకుంటున్న తరుణంలో మూలిగే నక్కపై తాడిపండు పడ్డ చందంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు అంటూ చేదువార్తతో ప్రజలు కంటిమీద కునుకు లేకుండా ఉన్నారన్నారు. ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ఏదైనా తన నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు కావడానికి తాము ఒప్పుకోమని ప్రజలు ఏ పోరాటం చేసిన తన పూర్తి మద్దతు ఉంటుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అభయం ఇచ్చారన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం సత్తుపల్లి నివాసితురాలు ఇందిరా మాతాజీ మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాల్లో సుమారు 40 క్రషర్ మిషన్లు నడుస్తున్నాయన్నారు. తాము ఎన్జీటీ కి వెళ్లి దాదాపుగా క్రషర్ మిషన్లపై ఫిర్యాదు చేయడంతో వాటి దూకుడు కొంతవరకు తగ్గిందన్నారు, క్రషర్ మిషన్లకు ప్రభుత్వ అనుమతులు లేకపోయినా అడ్డదారిన నడుపుతున్నారన్నారు. రంగారెడ్డి జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్లకు ఎన్జీటీ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని ఆదేశించిన కూడా వారు పట్టించుకోలేదన్నారు. సద్దుపల్లి గ్రామంలో నివసిస్తున్న ప్రజలు పొల్యూషన్ బారిన పడి రెండు సంవత్సరాల కాలంలో పది మంది వరకు చనిపోవడం జరిగిందన్నారు. వాతావరణ కాలుష్యం నీటి కాలుష్యంతో ప్రజలకు తెలియకుండానే వారు అనారోగ్యం బారిన పడుతు న్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పరిసర ప్రాంతాల ప్రజలు వాతావరణ కాలుష్యంపై అవగాహన పెంచుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు, యువకులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేత

- మద్వాపూర్ సర్పంచ్ గోరిమియా





**బంట్వారం ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని మద్వాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ గోరేమియా ఆధ్వర్యంలో వేసవి ఎండల తీవ్రత రోజురోజుకు ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధిహామీ కూలీలకు సోమవారం మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ గోరేమియా మాట్లాడుతూ,,, వేసవికాలంలో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ఈ చిన్నపాటి సహాయం అయినా చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు, గ్రామ అభివృద్ధి మాత్రమే కాకుండా గ్రామ ప్రజల ఆరోగ్యం కూడా తమ బాధ్యత అని అన్నారు, కూలీలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడం తమ లక్ష్యం అని స్పష్టం చేశారు, ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## ప్రొ.కోదండరామ్‌కు జెనిగే విష్ణువర్ధన్ శుభాకాంక్షలు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు శాసన మండలి లో ప్రొఫెసర్ కోదండ రామ్ కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో పియుఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంత యాదిరెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానకి రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు తండా ఉపేంద్ర యాదవ్, రంగారెడ్డి ముఖ్య సమాధానం రాజు గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క జంగయ్య గౌడ్, బాలాపూర్ మండల అధ్యక్షుడు కర్నెకోట కృష్ణాజి తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం బొబ్బ నవతారెడ్డి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజికవర్గం చందానగర్ డివిజన్ బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి చందానగర్ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి బీ.ఆర్.ఎస్ పార్టీ జెండా ఎగుర వేసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ శర్మ, శ్రీకాంత్, రాజన్న, సలీం, చందర్ రావు, గౌస్, రామ రావు, బాబా, దివ్య రెడ్డి, సునీత, ప్రమోద్, సగేష్ రెడ్డి, శ్రీనివాస్, శివ శంకర, ఇబ్రహీం, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాలుగున్నర కోట్ల గొంతుకలను ఏకం చేసిన

## గులాబీ జెండా పండుగ 26వ ఆవిర్భావ దినోత్సవం

- జక్కిడి రఘువీర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



**ఎల్బీనగర్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 27 ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్‌లో భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీ చౌరస్తా వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ ఆవిర్భావం వెనుక ఉన్న ఆశయాలు, లక్ష్యాలను స్మరించుకుంటూ, ప్రజాసేవలో బిఆర్ఎస్ పార్టీ పాత్రను మరింత బలపర్చాలని సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కలిసికట్టుగా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి వెంకన్న, రుద్ర యాదగిరి, పండుగ ప్రవీణ్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత నివ్వాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27( ప్రజాజ్యోతి )
రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందువల్ల ప్రజావాణి దరఖాస్తులను వారానికి మించి పెండింగ్లో ఉంచొద్దని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. 226 దరఖాస్తు వచ్చాయి.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను





వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇప్పటికీ వారానికి మించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నీ పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తులు ఎక్కువ మొత్తంలో పెండింగ్లో ఉన్న పలు శాఖలను గుర్తించి వెంటనే క్లియర్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు సంబంధిత శాఖకు బదిలీ కావడంలో ఆలస్యమైనా ప్రజావాణి ఆన్లైన్లో దరఖాస్తులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తుపై తీసుకున్న చర్య గురించి అర్జీదారునికి తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎర్లీ బర్డ్ స్కీమ్ సద్వినియోగం చేసుకోవాలి.

### నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27( ప్రజాజ్యోతి )
నగర ప్రజలు " ఎర్లీ బర్డ్ స్కీమ్ "ను సద్వినియోగం చేస్కోని ఆస్తి పన్ను చెల్లింపులో 5% రాయితీ పొందాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మేయర్ మాట్లాడుతూ 2026-2027 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం " ఎర్లీ బర్డ్ " పథకంను ప్రజలకు అందు బాటులోకి తెచ్చిందని, ఈ పథకం ఈ నెల 30తో ముగుస్తుందని తెలిపారు. చివరి 3 రోజుల గడువు మాత్రమే ఉన్నందున నగర ప్రజలు తమ ఆస్తి పన్నును చెల్లించి.5% శాతం రాయితీని పొందాలని కోరారు.



ఆస్తి పన్నును నగరపాలక సంస్థ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో గానీ, వారి డివిజన్ కు సంబంధించిన వార్డు ఆఫీసర్ కు గానీ, ఆన్ లైన్ ద్వారా గానీ చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న రాయితీని పొంది నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## తెలంగాణ గర్వంగా గులాబీ జెండా... బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా

ముస్తాబాద్, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి):
తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన గులాబీ జెండా సాక్షిగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అలుపెరగని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి పథంలో ముందుకు నడిపిన పార్టీగా బీఆర్ఎస్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.
ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు



బొంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం చొప్పదండి లోని తెలంగాణ చౌరస్తాలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పార్టీని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజల పక్షాన ఏర్పాటు చేసి తెలంగాణ సాధించేంత వరకు ఉవ్వెత్తున



ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు. ఢిల్లీ మెడలు వంచి చావు దాకా పోయి తెలంగాణను తీసుకువచ్చిన వచ్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చుక్కారెడ్డి, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ సుమలత-గంగారెడ్డి, సాంబయ్య, రామకృష్ణ, శ్రీనివాస్, లోక రాజేశ్వర్ రెడ్డి, నరేష్, నరేష్ రావణ్, వడ్లకొండ శ్రీనివాస్, కొమ్మన వేణు అశోక్, రాజు, మంద నరసయ్య, శంకర్, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## మాజీ మంత్రి ఎం. సత్యనారాయణ రావు వర్ధంతి

కరీంనగర్ కలెక్టరేట్,ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, మాజీ పీసీసీ అధ్యక్షులు ఎం. సత్యనారాయణ రావు వర్ధంతి సందర్భంగా కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ, ఎం. సత్యనారాయణ రావు బాల్యం నుంచే కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ వివిధ హోదాల్లో విశేష కృషి చేశారని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా పార్టీని బలపరిచి, ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ నాయకత్వంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.మూడుసార్లు ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఆర్టీసీ చైర్మన్గా పనిచేసి ప్రజాసేవలో నిలిచిన ఎం.ఎస్.ఆర్ లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కరీంనగర్ పట్టణంలో ఎం. సత్యనారాయణ రావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురపాలక సంఘాన్ని కోరారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి స్వయంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి




చేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, పీసీసీ ఎస్.సి సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.అనంతరం బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో సి ఎస్ ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో కార్యక్రమాలు నిర్వహించగా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వృద్ధులు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం నిర్వహించారు.
ఈ కార్యక్రమాలలో బానోతు శ్రావణ్ నాయక్, లింగంపల్లి బాబు, సరిల్లా రతన్ రాజు, కుంభాల రాజ్ కుమార్, సిరిపురం లావణ్య నాగప్రసాద్, కోడూరు మారుతి, సాదిక్ పాషా, శుకూరు, మునిగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమేపరిష్కరించాలి:

జగిత్యాల, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి): ప్రజావాణిలో ప్రజల నుండి అందే వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.



సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణికి వస్తారని, అధికారులు వాటిపై సానుకూలంగా స్పందించి సమగ్ర విచారణ జరపాలని సూచించారు. అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్పష్టం చేశారు. నేటి కార్యక్రమంలో మొత్తం 63 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని సంబంధిత శాఖలకు బదిలీ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
జనగణన - 2027 డెమో నిర్వహణ:
ప్రజావాణి అనంతరం 'జనాభా లెక్కల - స్వీయ గణన (Self Enumeration) - 2027' పై అధికారులకు డెమో నిర్వహించారు. ఉన్నతాధికారుల నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ ఈరోజు సాయంత్రం లోపు స్వీయ గణన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ వారం నిర్వహించాల్సిన బాలల పరిరక్షణ, డ్రగ్స్ రహిత సమాజం కార్యక్రమాలపై రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీఓలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహారావుతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఘనంగా26వ బిఆర్ఎస్ వార్షికోత్సవం

### తెలంగాణ తల్లికి పూలమాల వేసిన బిఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజున పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పట్టణ అధ్యక్షుడు పెద్దవేని వెంకట యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లికి పూలమాల అలంకరణ చేసి అమరవీరులకు నివాళులర్పించి కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని తెలంగాణ ఉద్యమాన్ని ఏ విధంగా నడిపించడం జరిగిందో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే అద్భుతమైన రాష్ట్రంగా అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కండ్లుగా భావించి దేశంలోనే అగ్రగామిగా నిలిపిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గాంధ్యడపు రాజు, గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకటి యాదవ్, వార్డు సభ్యులు చిలుక ప్రశాంత్, రెడ్డిమల్ల రాజనర్సు, పిట్ల శ్రీమతి, ఎగదండి శ్రీనివాస్ గౌడ్, గడ్డమీది శ్రీకాంత్ రెడ్డి, పిట్ల బాబు, ఇరవేణి సంజీవ్, కల్వకుంట్ల బరుకుటం తిరపతి, మీను, బీరువా కుతుబ్, చిట్టెంపల్లి రాజు, ఇరిగి సందీప్, చిట్టెంపెల్లి బిక్షపతి,




స్వామి, గ్యార దేవరాజ్, ఎగదండి అర్జున్, బట్టు శంకర్, గోగు లింగం యాదవ్, నాగారపు దేవేందర్, సింగారపు నాగరాజు గౌడ్, పాపగారి బండరాజు, పిట్ల శ్రీధర్, కొత్తపెల్లి శ్రీనివాస్, కమ్మరి సత్తవ్వ, దోసల శంకర్. తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

వేములవాడ,ఏప్రిల్,27:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలో తెలం గాణ తల్లి విగ్రహం వద్ద భారత రాష్ట్ర సమితి 26వ





ఆవిర్భావది నోత్సవ వేడుకలు సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌక్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి జైతెలంగాణ జై కేసీఆర్ అం టూ నినాదాలు చేశారు.బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేసీఆర్ఉద్యమస్ఫూర్తినికొనియాడారు. వాహనదారులకు స్వీట్లను పంపిణి చేశారు. అనంతరం వా రు మాట్లాడుతూ కోట్లాడి సాధిం చుకున్న తెలంగాణ రాష్టాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధిచేసుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు అరిగోసపడుతున్నారని , తెలంగాణ రాష్ట్రము కాంగ్రెస్ పా లనలో అభివృద్ధి వెనక్కి వెళ్లింద ని ఆరోపించారు. ప్రజలంతా కేసీ ఆర్ పాలన కోసం ఎదురుచూస్తు న్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ సచ్చుడో తెలం గాణ వచ్చుడో అనే నినాదంతో ఉద్యమం కొనసాగిందని గుర్తుచే శారు
26 ఏండ్ల ప్రస్థానంలో 13ఏండ్లు ఉద్యమ పార్టీగా ఆ తర్వాత 10 ఏండ్లు పాలక పార్టీగా ఎన్నో చరి త్రక ఘట్టాలకు, అభివృద్ధి నమూనకు వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిలి చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనేపదాలకేకొత్తభాష్యంచెబుతూ దేశానికేమార్గదర్శకంగాబీఆర్ఎస్ నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏనుగు మనోహర్ రెడ్డి రామతీర్థం మాధవి రామతీర్థం రాజు నిమ్మచెట్టి విజయ్ వెంగళ శ్రీకాంత్ అంజద్ పాషా ఏనుగు తిరుపతిరెడ్డి రాపెల్లి రాంబాబు దుర్మట్ల వెంక టరెడ్డి సత్యనారాయణ రెడ్డి వాసాల శ్రీనివాస్ తీగల హరీష్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## గో సంరక్షణ చేపట్టాలని తాసిల్దార్ కి వినతి

### గోవు ప్రచార ఉద్యమ ప్రతినిధి ధ్యాప దేవయ్య

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండల కేంద్ర ంలో సోమవారం రోజు గో సంరక్షణ చేపట్టాలని ఓ గో ఆరాధన ప్రచార ఉద్యమ ప్రతినిధి ధ్యాప దేవయ్య ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల తాసిల్దార్ సుజాత కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గో ఆరాధనకు ప్రచార ఉద్యమము ప్రతినిధి ధ్యాప దేవయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో సహా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భారతీయ సంస్కృతి రాజ్యా ంగం సారాంశంగా అహింస మార్గాలలో భారతీయ గో సంరక్షణ కొరకు జరిగే ఆరాధన కార్యక్రమాలను గౌరవించే ఆదరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. భారతదేశంతో పాటు మన మండల మన గ్రామంలో గో హత్యను రూపుమాపుట కొరకు అందరూ కృషి చేయాలని అందుకు అధికారులు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బందారు బాల్రెడ్డి, తడకల దేవరాజు, దుంపిన రమేష్ ,సాయి ,మహేందర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు



## రెవిన్యూ సదస్సుల దరఖాస్తులు హుళక్కేనా?

చొప్పదండి, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి):
గత సంవత్సరం జూలైలో రెవెన్యూ సదస్సు పేరుతో అట్టహాసంగా రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోవడం లేదు. చొప్పదండి జడ్పీహెచ్ఎస్ లో నాటి సదస్సులో స్వీకరించిన దరఖాస్తులు తొమ్మిది నెలలు కావస్తున్న ఇంతవరకు అతి గతి లేదు. సాదా బైనామాలు, విస్తీర్ణ సవరణలు, పేర్లు పొరపాటుగా రావడం, విస్తీర్ణం ఎక్కువ తక్కువ కావడం, విరాసత్ తదితర సమస్యలపై రైతులు దరఖాస్తులు సమర్పించారు. గంపెడాశతో తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్న రైతుల ఆశ అడియాస గానే మిగిలింది. రైతులను కార్యాలయాల చుట్టూతిప్పించుకుంటున్నారని,సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దరఖాస్తులు సమర్పించిన రైతులు రెవెన్యూ కార్యాలయానికి వెళ్తే నిర్లక్ష్యంగా జవాబిస్తున్నారని, ప్రజలకు సంబంధించిన రెవెన్యూ కార్యాలయాన్ని కొందరు అధికారులు తమ జాగీరుగా భావిస్తున్నారని పలువురు రైతులు విమర్శించారు. ప్రజలు కట్టే పన్నుల నుంచి జీతాలు తీసుకునే అధికారులు ప్రజల్ని చిన్నచూపు చూస్తున్నారని వాపోయారు. చోటామోటా నాయకులు లేదా ప్రజా ప్రతినిధులు ఫోన్ చేస్తేనే పనులు అవుతున్నాయని, సామాన్యులను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా ప్రతినిధులు చెబితే జీ హుజూర్ అంటూ పనులు చేసి పెట్టే కొందరు అధికారులు పన్నులు కట్టే ప్రజలను మాత్రం లైట్ గా తీసుకుంటున్నారని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ వేతనాలుగా తీసుకునేది ప్రజలు కట్టే పన్నుల డబ్బులని, ఆ విషయం విస్మరించరాదని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా తాము భూ సమస్యలపై రెవిన్యూ సదస్సులో సమర్పించిన దరఖాస్తులను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

## "తెలంగాణ త్యాగాల ఫలితమే బిఆర్ఎస్ ..మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి"

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి;
పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గల పార్టీ జెండాను ఎగురవేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రోజు కేవలం



క్యాలెండర్లోని తేదీ మాత్రమే కాకుండా, కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, పోరాటాలు, త్యాగాల ఫలితంగా నిలిచిన చారిత్రాత్మక దినమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక మంది అమరవీరుల త్యాగాలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ గారి పిలుపు మేరకు వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి "జై తెలంగాణ" నినాదాలతో ఉద్యమాన్ని ఉద్ధృతం చేసిన సందర్భాలను ఆయన స్మరించుకున్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని అన్నారు.
ప్రత్యేకంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా ఎండిన నేలలు సస్యశ్యామలం కావడం, పేద ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు వారి జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని వివరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ, తెలంగాణ ప్రజలందరికీ 26వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, నాయకులు పెంచాల శ్రీదర్, పూదరి చంద్రశేఖర్, రామగిరి చంద్రమౌళి, బెక్కం ప్రశాంత్, కాశీపాక వాసు, ఫహీం, దాసరి శ్రీనివాస్, పల్లె మధు, ముఖీం, రఫియొద్దిన్, జుబేర్, స్వామి వివేక్ పటేల్, జక్కుల శ్రీకాంత్, ఆతిక్, నాగులమల్యాల శ్రవణ్, నుగిళ్ళ వీరేశం, మనోజ్, అజార్, ముభాషీర్, మునీర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు ₹13,500 గౌరవ వేతనం ఇవ్వాలి

### - జూన్ 12 నుంచి నిరవధిక సమ్మె: ఏఐటీయూసీ హెచ్చరిక

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి;
కేరళ రాష్ట్రంలో అమలులో ఉన్నట్లుగా మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు ₹13,500 గౌరవ వేతనం ఇవ్వాలని,




లేనిపక్షంలో 2026 జూన్ 12న పాఠశాలలు ప్రారంభం నుంచే పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త విద్యా సంవత్సరంలో పాలు, అల్పాహారం అందించడం శుభపరిణామమే అయినప్పటికీ, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. అల్పాహారం పాత పద్ధతిలో తక్కువ మొత్తాలతో కొనసాగిస్తే ఈ పథకం విఫలమవుతుందని, పాల బిల్లులు, అల్పాహారం బిల్లులు నెలల తరబడి చెల్లించకపోతే పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని తెలిపారు.
పాఠశాలలు ప్రారంభానికి ముందే కార్మికులకు ₹13,500 గౌరవ వేతనం అమలు చేయడంతో పాటు అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనానికి అవసరమైన అన్ని నిత్యవసర వస్తువులను అంగన్వాడీ తరహాలో సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మె తప్పదని స్పష్టం చేశారు.
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం మాటలు మాత్రమే చెబుతోందని, ప్రైవేట్ పాఠశాలలకు ప్రోత్సాహం ఇస్తున్నంతకాలం ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి మారదని విమర్శించారు.
ప్రాథమిక విద్యను పూర్తిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే అందించేలా చర్యలు తీసుకోవాలని, అన్ని వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సూచించారు.
అలాగే ఉన్నత విద్యలో కూడా విద్యార్థులు ప్రభుత్వ కాలేజీలకు దూరమవుతున్న పరిస్థితిని పరిశీలించి, విద్యా వ్యవస్థపై సమగ్ర ప్రక్షాళన చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత నివ్వాలి

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27( ప్రజాజ్యోతి ) రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందువల్ల ప్రజావాణి దరఖాస్తులను వారానికి మించి పెండింగ్లో ఉంచొద్దని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. 226 దరఖాస్తు వచ్చాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను





వారం రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇప్పటికీ వారానికి మించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నీ పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తులు ఎక్కువ మొత్తంలో పెండింగ్లో ఉన్న పలు శాఖలను గుర్తించి వెంటనే క్లియర్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు సంబంధిత శాఖకు బదిలీ కావడంలో ఆలస్యమైనా ప్రజావాణి ఆన్లైన్లో దరఖాస్తులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తుపై తీసుకున్న చర్య గురించి అర్జీదారునికి తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎర్లీ బర్డ్ స్కీమ్ సద్వినియోగం చేసుకోవాలి.

## నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27( ప్రజాజ్యోతి ) నగర ప్రజలు " ఎర్లీ బర్డ్ స్కీమ్ "ను సద్వినియోగం చేస్కోని ఆస్తి పన్ను చెల్లింపులో 5% రాయితీ పొందాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మేయర్ మాట్లాడుతూ 2026-2027 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం " ఎర్లీ బర్డ్ " పథకంను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని, ఈ పథకం ఈ నెల 30తో ముగుస్తుందని తెలిపారు. చివరి 3 రోజుల గడువు మాత్రమే ఉన్నందున నగర ప్రజలు తమ ఆస్తి పన్నును చెల్లించి.5% శాతం రాయితీని పొందాలని కోరారు.



ఆస్తి పన్నును నగరపాలక సంస్థ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో గానీ, వారి డివిజన్ కు సంబంధించిన వార్డు ఆఫీసర్ కు గానీ, ఆన్ లైన్ ద్వారా గానీ చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న రాయితీని పొంది నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## తెలంగాణ గర్వంగా గులాబీ జెండా... బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా

ముస్తాబాద్, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి): తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన గులాబీ జెండా సాక్షిగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అలుపెరగని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి పథంలో ముందుకు నడిపిన పార్టీగా బీఆర్ఎస్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు



బొంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం చొప్పదండి లోని తెలంగాణ చౌరస్తాలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పార్టీని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజల పక్షాన ఏర్పాటు చేసి తెలంగాణ సాధించేంత వరకు ఉవ్వెత్తున



ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు. ఢిల్లీ మెడలు వంచి చావు దాకా పోయి తెలంగాణను తీసుకువచ్చిన వచ్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చుక్కారెడ్డి, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ సుమలత-గంగారెడ్డి, సాంబయ్య, రామకృష్ణ, శ్రీనివాస్, లోక రాజేశ్వర్ రెడ్డి, నరేష్, నరేష్ రావణ్, వడ్లకొండ శ్రీనివాస్, కొమ్మన వేణు అశోక్, రాజు, మంద నరసయ్య, శంకర్, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# మాజీ మంత్రి ఎం. సత్యనారాయణ రావు వర్ధంతి

కరీంనగర్ కలెక్టరేట్,ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి ) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, మాజీ పీసీసీ అధ్యక్షులు ఎం. సత్యనారాయణ రావు వర్ధంతి సందర్భంగా కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ, ఎం. సత్యనారాయణ రావు బాల్యం నుంచే కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ వివిధ హోదాల్లో విశేష కృషి చేశారని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా పార్టీని బలపరిచి, ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ నాయకత్వంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.మూడుసార్లు ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఆర్టీసీ చైర్మన్గా పనిచేసి ప్రజాసేవలో నిలిచిన ఎం.ఎస్.ఆర్ లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కరీంనగర్ పట్టణంలో ఎం. సత్యనారాయణ రావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురపాలక సంఘాన్ని కోరారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి స్వయంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి




చేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, పీసీసీ ఎస్.సి సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.అనంతరం బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో సి ఎస్ ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో కార్యక్రమాలు నిర్వహించగా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వృద్ధులు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం నిర్వహించారు.

ఈ కార్యక్రమాలలో బానోతు శ్రావణ్ నాయక్, లింగంపల్లి బాబు, సరిల్లా రతన్ రాజు, కుంభాల రాజ్ కుమార్, సిరిపురం లావణ్య నాగప్రసాద్, కోడూరు మారుతి, సాదిక్ పాషా, శుకూరు, మునిగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమేపరిష్కరించాలి:

జగిత్యాల, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి): ప్రజావాణిలో ప్రజల నుండి అందే వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.



సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణికి వస్తారని, అధికారులు వాటిపై సానుకూలంగా స్పందించి సమగ్ర విచారణ జరపాలని సూచించారు. అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్పష్టం చేశారు. నేటి కార్యక్రమంలో మొత్తం 63 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని సంబంధిత శాఖలకు బదిలీ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జనగణన – 2027 డెమో నిర్వహణ: ప్రజావాణి అనంతరం 'జనాభా లెక్కల – స్వీయ గణన (Self Enumeration) – 2027' పై అధికారులకు డెమో నిర్వహించారు. ఉన్నతాధికారుల నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ ఈరోజు సాయంత్రం లోపు స్వీయ గణన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ వారం నిర్వహించాల్సిన బాలల పరిరక్షణ, డ్రగ్స్ రహిత సమాజం కార్యక్రమాలపై రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీఓలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహారావుతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఘనంగా26వ బిఆర్ఎస్ వార్షికోత్సవం

## తెలంగాణ తల్లికి పూలమాల వేసిన బిఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజున పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పట్టణ అధ్యక్షుడు పెద్దవేని వెంకట యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లికి పూలమాల అలంకరణ చేసి అమరవీరులకు నివాళులర్పించి కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని తెలంగాణ ఉద్యమాన్ని ఏ విధంగా నడిపించడం జరిగిందో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే అద్భుతమైన రాష్ట్రంగా అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కండ్లుగా భావించి దేశంలోనే అగ్రగామిగా నిలిపిన గొప్ప మహానీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గాంధ్యడపు రాజు, గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకటి యాదవ్, వార్డు సభ్యులు చిలుక ప్రశాంత్, రెడ్డిమల్ల రాజనర్సు, పిట్ల శ్రీమతి, ఎగదండి శ్రీనివాస్ గౌడ్, గడ్డమీది శ్రీకాంత్ రెడ్డి, పిట్ల బాబు, ఇరవేణి సంజీవ్, కల్వకుంట్ల బరుకుటం తిరపతి, మీను, బీరువా కుతుబ్, చిట్టెంపల్లి రాజు, ఇరిగి సందీప్, చిట్టెంపెల్లి బిక్షపతి,



స్వామి, గ్యార దేవరాజ్, ఎగదండి అర్జున్, బట్టు శంకర్, గోగు లింగం యాదవ్, నాగారపు దేవేందర్, సింగారపు నాగరాజు గౌడ్, పాపగారి బందరాజు, పిట్ల శ్రీధర్, కొత్తపెల్లి శ్రీనివాస్, కమ్మరి సత్తవ్వ, దోసల శంకర్. తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

వేములవాడ,ఏప్రిల్,27:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలో తెలం గాణ తల్లి విగ్రహం వద్ద భారత రాష్ట్ర సమితి 26వ



ఆవిర్భావది నోత్సవ వేడుకలు సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌక్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి జైతెలంగాణ జై కేసీఆర్ అం టూ నినాదాలు చేశారు.బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేసీఆర్ఉద్యమస్ఫూర్తినికొనియాడారు. వాహనదారులకు స్వీట్లను పంపిణి చేశారు. అనంతరం వా రు మాట్లాడుతూ కోట్లాడి సాధిం చుకున్న తెలంగాణ రాష్టాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధిచేసుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు అరిగోసపడుతున్నారని , తెలంగాణ



రాష్ట్రము కాంగ్రెస్ పా లనలో అభివృద్ధి వెనక్కి వెళ్లింద ని ఆరోపించారు. ప్రజలంతా కేసీ ఆర్ పాలన కోసం ఎదురుచూస్తు న్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ సచ్చుడో తెలం గాణ వచ్చుడో అనే నినాదంతో ఉద్యమం కొనసాగిందని గుర్తుచే శారు

26 ఏండ్ల ప్రస్థానంలో 13ఏండ్లు ఉద్యమ పార్టీగా ఆ తర్వాత 10 ఏండ్లు పాలక పార్టీగా ఎన్నో చరి త్రక ఘట్టాలకు, అభివృద్ధి నమూనకు వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిలి చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనేపదాలకేకొత్తభాష్యంచెబుతూ దేశానికేమార్గదర్శకంగాబీఆర్ఎస్ నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏనుగు మనోహర్ రెడ్డి రామతీర్థం మాధవి రామతీర్థం రాజు నిమ్మచెట్టి విజయ్ వెంగళ శ్రీకాంత్ అంజద్ పాషా ఏనుగు తిరుపతిరెడ్డి రాపెల్లి రాంబాబు దుర్మట్ల వెంక టరెడ్డి సత్యనారాయణ రెడ్డి వాసాల శ్రీనివాస్ తీగల హరీష్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# గో సంరక్షణ చేపట్టాలని తాసిల్దార్ కి వినతి

## గోవు ప్రచార ఉద్యమ ప్రతినిధి ధ్యాప దేవయ్య

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్ర ంలో సోమవారం రోజు గో సంరక్షణ చేపట్టాలని ఓ గో ఆరాధన ప్రచార ఉద్యమ ప్రతినిధి ధ్యాప దేవయ్య ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల తాసిల్దార్ సుజాత కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గో ఆరాధనకు ప్రచార ఉద్యమము ప్రతినిధి ధ్యాప దేవయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో సహా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు భారతీయ సంస్కృతి రాజ్యా ంగం సారాంశంగా అహింస మార్గాలలో భారతీయ గో సంరక్షణ కొరకు జరిగే ఆరాధన కార్యక్రమాలను గౌరవించే ఆదరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. భారతదేశంతో పాటు మన మండల మన గ్రామంలో గో హత్యను రూపుమాపుట కొరకు అందరూ కృషి చేయాలని అందుకు అధికారులు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండారు బాల్రెడ్డి, తడకల దేవరాజు, దుంపిన రమేష్ ,సాయి ,మహేందర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు



# రెవిన్యూ సదస్సుల దరఖాస్తులు హుళక్కేనా?

చొప్పదండి, ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి): గత సంవత్సరం జూలైలో రెవెన్యూ సదస్సు పేరుతో అట్టహాసంగా రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోవడం లేదు. చొప్పదండి జడ్పీహెచ్ఎస్ లో నాటి సదస్సులో స్వీకరించిన దరఖాస్తులు తొమ్మిది నెలలు కావస్తున్న ఇంతవరకు అతి గతి లేదు. సాదా బైనామాలు, విస్తీర్ణ సవరణలు, పేర్లు పొరపాటుగా రావడం, విస్తీర్ణం ఎక్కువ తక్కువ కావడం, విరాసత్ తదితర సమస్యలపై రైతులు దరఖాస్తులు సమర్పించారు. గంపెడాశతో తమ సమస్యలు పరిష్కారం అవుతాయన్న రైతుల ఆశ అడియాస గానే మిగిలింది. రైతులను కార్యాలయాల చుట్టూతిప్పించుకుంటున్నారని,సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దరఖాస్తులు సమర్పించిన రైతులు రెవెన్యూ కార్యాలయానికి వెళ్తే నిర్లక్ష్యంగా జవాబిస్తున్నారని, ప్రజలకు సంబంధించిన రెవెన్యూ కార్యాలయాన్ని కొందరు అధికారులు తమ జాగీరుగా భావిస్తున్నారని పలువురు రైతులు విమర్శించారు. ప్రజలు కట్టే పన్నుల నుంచి జీతాలు తీసుకునే అధికారులు ప్రజల్ని చిన్నచూపు చూస్తున్నారని వాపోయారు. చోటామోటా నాయకులు లేదా ప్రజా ప్రతినిధులు ఫోన్ చేస్తేనే పనులు అవుతున్నాయని, సామాన్యులను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా ప్రతినిధులు చెబితే జీ హుజూర్ అంటూ పనులు చేసి పెట్టే కొందరు అధికారులు పన్నులు కట్టే ప్రజలను మాత్రం లైట్ గా తీసుకుంటున్నారని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ వేతనాలుగా తీసుకునేది ప్రజలు కట్టే పన్నుల డబ్బులని, ఆ విషయం విస్మరించరాదని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా తాము భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులో సమర్పించిన దరఖాస్తులను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

## "తెలంగాణ త్యాగాల ఫలితమే బిఆర్ఎస్ ..మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి"

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి; పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గల పార్టీ జెండాను ఎగురవేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రోజు కేవలం



క్యాలెండర్లోని తేదీ మాత్రమే కాకుండా, కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, పోరాటాలు, త్యాగాల ఫలితంగా నిలిచిన చారిత్రాత్మక దినమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక మంది అమరవీరుల త్యాగాలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ గారి పిలుపు మేరకు వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి "జై తెలంగాణ" నినాదాలతో ఉద్యమాన్ని ఉద్ధృతం చేసిన సందర్భాలను ఆయన స్మరించుకున్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని అన్నారు.

ప్రత్యేకంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా ఎండిన నేలలు సస్యశ్యామలం కావడం, పేద ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు వారి జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని వివరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ, తెలంగాణ ప్రజలందరికీ 26వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, నాయకులు పెంచాల శ్రీదర్, పూదరి చంద్రశేఖర్, రామగిరి చంద్రమౌళి, బెక్కం ప్రశాంత్, కాశీపాక వాసు, ఫహీం, దాసరి శ్రీనివాస్, పల్లె మధు, ముఖీం, రఫియొద్దిన్, జుబేర్, స్వామి వివేక్ పటేల్, జక్కుల శ్రీకాంత్, ఆతిక్, నాగులమల్యాల శ్రవణ్, నుగిళ్ళ వీరేశం, మనోజ్, అజార్, ముభాషీర్, మునీర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు ₹13,500 గౌరవ వేతనం ఇవ్వాలి

– జూన్ 12 నుంచి నిరవధిక సమ్మె: ఏఐటీయూసీ హెచ్చరిక

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి; కేరళ రాష్ట్రంలో అమలులో ఉన్నట్లుగా మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు ₹13,500 గౌరవ వేతనం ఇవ్వాలని,




లేనిపక్షంలో 2026 జూన్ 12న పాఠశాలలు ప్రారంభం నుంచే పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త విద్యా సంవత్సరంలో పాలు, అల్పాహారం అందించడం శుభపరిణామమే అయినప్పటికీ, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. అల్పాహారం పాత పద్ధతిలో తక్కువ మొత్తాలతో కొనసాగిస్తే ఈ పథకం విఫలమవుతుందని, పాల బిల్లులు, అల్పాహారం బిల్లులు నెలల తరబడి చెల్లించకపోతే పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని తెలిపారు.

పాఠశాలలు ప్రారంభానికి ముందే కార్మికులకు ₹13,500 గౌరవ వేతనం అమలు చేయడంతో పాటు అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనానికి అవసరమైన అన్ని నిత్యవసర వస్తువులను అంగన్వాడీ తరహాలో సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మె తప్పదని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం మాటలు మాత్రమే చెబుతోందని, ప్రైవేట్ పాఠశాలలకు ప్రోత్సాహం ఇస్తున్నంతకాలం ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి మారదని విమర్శించారు. ప్రాథమిక విద్యను పూర్తిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే అందించేలా చర్యలు తీసుకోవాలని, అన్ని వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అలాగే ఉన్నత విద్యలో కూడా విద్యార్థులు ప్రభుత్వ కాలేజీలకు దూరమవుతున్న పరిస్థితిని పరిశీలించి, విద్యా వ్యవస్థపై సమగ్ర ప్రక్షాళన చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరారు.

# తాళం వేసిన ఇళ్లే లక్ష్యం

– దొంగ అరెస్టు బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం
– కారేపల్లి ఎస్సై గోపి



కారేపల్లి, ఏప్రిల్ 27,ప్రజా జ్యోతి: రాత్రుల్లో తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను సోమవారం సిసిఎస్, కారేపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై గోపి తెలిపారు. నిందితుడు నుండి నుంచి సుమారు మూడు తులాల బంగారు, 20 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కారేపల్లి ఎస్సై వెల్లడించిన వివరాల ప్రకారం ఖమ్మం ఖిల్లా బజార్ నివాసి అయిన యండి.మతిన్ ఆరు కేసుల్లో ప్రధాన నిందుతుడని, కారేపల్లి పోలీస్ స్టేషన్ లో మూడు చోరి కేసులు నమోదు కాగా మధిర, బోనకల్, పెద్దపల్లి జిల్లాలో ఒక్కొక్క కేసు నమోదు అయినట్లు తెలిపారు. ఆయా కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేసి నిందితుడిని కారేపల్లి ఆటో స్టాండ్ వద్ద గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం
# ప్రారంబించిన ఎఎమ్ చైర్మన్ అంబటి





చింతకాని ఏప్రిల్25ప్రజాజ్యోతి ప్రతినిధి :కొదుమూరు గ్రామంలో శివయ్య గ్రామ సమాఖ్య వారి అధ్వర్యంలో ఏర్పటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మత్కేపల్లి ఎఎమ్ సి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళారుల ప్రమేయం లేకుండా రైతులకు అండగా నిలవాలన్న సదుద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు తేమ శాతాన్ని సరిచేసుకుని, కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొదమూరు సర్పంచ్ భయ్యా నాగరాణి వందనము సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు ఆత్మ కమిటీ జిల్లా సభ్యులు కొప్పుల గోవిందరావు,మత్కేపల్లి మర్కెట్ డైరెక్టర్ బందెల నాగర్జున,నాయకులు ఆలస్యం బసవయ్య పెంట్యాల అప్పారావు, చిట్టి మోదు ఆదినారాయణ కొదమూరు ఉప సర్పంచ్ చిట్టి మోదు రాంబాబు నారపోగు లచ్చయ్య, కొనుగొలు కెంద్రం ఇంచార్జి నాగమణి, కమిటి మెంబర్ తిరుపతమ్మ,సిసి నరేందర్ రెడ్డి ,ఎఇఒ అయేషా ,ఎపి ఎమ్ నాగపుల్లారావు తదితరాలు పాల్గున్నారు

# ఘనంగా ఎంపీ ఓ పుట్టినరోజు వేడుకలు



కారేపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సింగరేణి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, మీడియా మిత్రులు కలిసి ఎంపీఓ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఆయనను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ కుమార్, సర్పంచులు ధారావత్ మంగీలాల్, మాలోత్ లలిత బావసింగ్,గుమ్మడి సందీప్, భూక్య బాలు, హౌసింగ్ ఏఈ నాగేంద్రబాబు, స్వప్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్, సింగరేణి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు జి నెహ్రూ,పంచాయతీ కార్యదర్శులు, ఆఫీస్ సిబ్బంది, మీడియా మిత్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఎంపీఓ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పార్టీ బలోపేతంకు
# శక్తి వంచన లేకుండా కృషి చేయాలి

– మాజీ డీసీయంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు





నేలకొండపల్లి, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి: బీఆర్ఎస్ బలోపేతం కు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు సూచించారు. మండలం లోని పైనంపల్లి లో సోమవారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. పార్టీ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా..క్షేత్ర స్థాయిలో ఆహర్నిషలు శ్రమించాలని సూచించారు. పార్టీ కి కార్యకర్తలే బలం అన్నారు. స్థానిక నాయకుల మధ్య చిన్న చిన్న అభిప్రాయ బేధాలు వీడి పార్టీ కోసం పని చేయాలని పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేంత వరకు కృషి చేస్తామని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిల్ పెట్రోల్ కొరతను పరిష్కరించాలి: పరిష్క రవి



గుండాల మార్చి 27 ప్రజాజ్యోతి గత మూడు నాలుగు రోజుల నుండి పెట్రోల్ కొరత తో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెట్రోల్ కొరతను వెంటనే పరిష్కరించాలని పివైఎల్ జిల్లా కార్యదర్శి పరిష్క రవి పేర్కొన్నారు. సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు, జిల్లాలో పౌరసరపర అధికారులు డీజిల్ పెట్రోల్ కు ఎలాంటి కొరత లేవని వాహనా దారులు ప్రయాణికులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రకటిస్తూనప్పటికీ జిల్లాలోని బంకులలో తీవ్ర డీజిల్ పెట్రోల్ కొరత ఏర్పడిందని తద్వారా ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు, ఇప్పటికైనా పౌరసర శాఖ అధికారుల స్పందించి కొరతను నివారించాలన్నారు పెట్రోల్ డీజిల్ నిల్వలను ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు

# ఖమ్మం జిల్లాకి నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన, దివాకర

– టీఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీడబ్ల్యూజెఎఫ్ హెచ్ 2843 ఖమ్మం జిల్లా కమిటి



ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి ఖమ్మం నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన దివాకర టీ.ఎస్ కి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన,టీడబ్ల్యూజెఎఫ్ హెచ్-2843 ఖమ్మం జిల్లా కమిటీ. ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్ మాట్లాడుతూ, 2017 లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఎటువంటి మచ్చ లేకుండా, పలు జిల్లాలలో పనిచేసి ఖమ్మం జిల్లా లో పదవి బాధ్యతలు చేపట్టిన, కలెక్టర్ దివాకర కి శుభాకాంక్షలు తెలియజేసారు. బాధ్యతలు నిర్వర్తించిన,ప్రతి జిల్లాని ఎంతో సర్వాంగ సుందరంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారు. అదేవిధంగా మా ఖమ్మం జిల్లాని కూడా హైదరాబాద్ కి ధీటుగా మరో హైదరాబాద్ గా మీరు సుపరిపాలన అందించి,ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. మా జర్నలిస్టు లు సమాజానికి నాలుగో స్తంభంగా ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధి లాగా పనిచేస్తున్నారు. జర్నలిస్టులకు దక్కాల్సిన 23.02 ఎకరాల భూమి కేటాయించారు. అట్టి భూమిని ఇండ్ల స్థలాలుగా ఇప్పించాలని,అదేవిధంగా హెల్త్ కార్డులు, జర్నలిస్టుల పిల్లలు ప్రైవేట్ స్కూళ్లలో విద్యను అభ్యసిస్తున్నారు,ఫీజులో రాయితీని మీ చొరవతో కల్పించాల్సిందిగా కోరుతూ,బడుగు, బలహీన వర్గాలకు, మీరు ఎప్పుడూ చేదోడు వాదోడుగా,పేదల పెన్నిధిగా ఉండాలని,కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ హెచ్-2843 కోశాధికారి వేములకొండ రమేష్,ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు,టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్,టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్,టీబీజేఏ నగర సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని తెలుసుకుందాం.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..

– రాజ్యాంగ రక్షణ సమితి (ఆర్ఆర్ఎస్) – తెలంగాణ అవగాహన కార్యక్రమం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి రాజ్యాంగాన్ని తెలుసుకుందాం -- రాజ్యాంగాన్ని కాపాడుకుందాం" అనే ప్రధాన లక్ష్యంతో రాజ్యాంగ రక్షణ సమితి ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ నందు టీఎన్జీవోస్ కాలనీ 22వ వార్డులో నిర్వహించిన అవగాహన సభ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజ్యాంగ రక్షణ సమితి వ్యవస్థాపకులు డాక్టర్. ఎమ్. ఫ్ గోపినాథ్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి ప్రాణాధారం అని ప్రతి పౌరుడు దానిని తెలుసుకోవడం కాపాడుకోవడం అత్యవసరం అని స్పష్టం చేశారు. రాజ్యాంగ విలువలు కేవలం పుస్తకాల్లో కాకుండా ప్రజల జీవితాల్లో ప్రతిబింబించాలి అని పిలుపునిచ్చారు. డిలిమిటేషన్ గురించి వివరిస్తూ దక్షిణ భారతదేశానికి జరుగుతున్న అన్యాయాన్ని ఏ విధంగా అయితే మనం హక్కులు కోల్పోతున్నాము రాజ్యాంగంలో ఉన్నవి పార్లమెంట్ లో మన యొక్క మెజారిటీని మనం కోల్పోయే అవకాశాలు ఉన్నాయని వివరించడం జరిగింది. అదేవిధంగా మహిళ బిల్లులో అనేక లోపాలు ఉన్నాయి అని వివరిస్తూ మహిళలకు కావాల్సింది 33% రిజర్వేషన్స్ కాదు 50% అందించాలని కోరుకుంటూ 50 శాతం ఉన్నటువంటి మహిళ లందరికీ కూడా వారి యొక్క రిజర్వేషన్ వారి వాట వారికీ కేటాయించాలి. అందులో మనమందరం కూడా సపోర్ట్ చేయాల్సి నటువంటి బాధ్యత ఉందన్నారు మహిళ లందరూ కూడా తెలుసు కోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని విరించడం జరిగింది. అతిథిగా విచ్చేసిన ఎల్లయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని తెలుసు కోవడం ప్రతి పౌరుని బాధ్యత అని స్వేచ్ఛ సమానత్వం సోదరభావం ఈ సర్వహక్కులు ఎక్కడైనా ఉండవచ్చు ఎక్కడైనా జీవించొచ్చు ప్రతి పౌరుడు జీవించేటువంటి మౌలిక సదుపాయాలను కూడా కల్పించే హక్కులు ఈ భారత రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నాయి కావున ఈ దేశం లో ఉన్న ప్రతి పౌరుని యొక్క బాధ్యత కూడా భారత రాజ్యాంగం వహిస్తుంది దాని యొక్క మూల సూత్రాన్ని మనం అందరం కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని కోరారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు టేక్మాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ బాధ్యత మన అందరి మీద ఉందని ప్రతి ఇంటిలో ఒక రాజ్యాంగ గ్రంథం ఉండాలని ప్రతి వ్యక్తి దానిని చదవాలని సూచించారు. భారతదేశం రాజ్యాంగంలో లోబడి పని చేస్తుంది అంతిమంగా సుప్రీం రాజ్యాంగమే అని వివరించారు. తదుపరి ఉపాధ్యక్షులు యాస వెంకటరెడ్డి తమ సందేశంలో రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప పత్రం అని దానిని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవడం సమాజ పురోగతికి కీలకమని వివరించారు. జనరల్ సెక్రటరీ చిలకపత్తిని కనకయ్య మాట్లాడుతూ రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు అమూల్య మైనవని వాటిని కాపాడుకోవడం కోసం ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని చక్కగా వివరించారు. రాష్ట్ర నాయకులు మల్లెల లక్ష్మీపతి తమ ప్రసంగంలో భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరిస్తూ ఇది ప్రతి పౌరుని జీవనానికి ఆధారం అని పేర్కొన్నారు. ప్రభాకర్ చారి మాట్లాడుతూ ముస్లింలకు ఖురాన్ క్రిస్టియన్లకు బైబిల్ హిందువులకు భగవద్గీత ఎంత పవిత్రమో భారత పౌరులందరికీ రాజ్యాంగం కూడా అంతే పవిత్రమని భావించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ రక్షణ యాత్రలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర నాయకులు రాజ్యాంగ రక్షణ సమితి మహబూబాద్ జిల్లా ప్రతినిధులు చిలకబత్తిని మాణిక్యరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని తెలుసుకునే అవసరం ఎంతైనా ఉందని అదేవిధంగా ఒక చక్కటి పాట ద్వారా వివరించడం జరిగింది. మహిళా ప్రతినిధి హెల్త్ సూపర్వైజర్ మాట్లాడుతూ ఈరోజు మనం పొందుతున్న విద్య ఉద్యోగాలు గౌరవం అన్నీ రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ఫలితమని ముఖ్యంగా రిజర్వేషన్ల ద్వారా అనేక మంది అభివృద్ధి చెందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు కూడా పాల్గొని తమ అభి ప్రాయాలను వ్యక్తపరిచి రాజ్యాంగ రక్షణ కోసం కలిసి పనిచేయాలని వ్యక్తం చేశారు. సభాధ్యక్షులుగా రాష్ట్ర నాయకులు తెలగమళ్ళ గోవింద్ వ్యవహరించగా ఈ కార్యక్రమం రాజ్యాంగ రక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాజ్యాంగ రక్షణ సమితి పిలుపునిస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడే ఈ మహత్తర ఉద్యమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రాజ్యాంగ విలువలను తెలుసుకుని వాటిని వచ్చే తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని వివరించారు.

# తప్పు దొర్లకుండా నమోదు చేయాలి

– స్వీయ గణనను విజయవంతంగా పూర్తి చేయాలి



నేలకొండపల్లి, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి: తప్పులు దొర్లకుండా స్వీయ గణన ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి తహశీల్దార్ జీ.రాంప్రసాద్ సూచించారు. మండల కేంద్రం లోని స్థానిక ఉన్నత పాఠశాలలో జనగణన ఎన్యూమరేటర్ల కు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జనగణన లో ఎలాంటి తప్పిదాలు లేకుండా అప్రమత్తంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోనే మండలం ఆదర్శంగా ఉండేలా గణన పూర్తి చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు. అల్లం రవికుమార్, ట్రైనర్స్, నాగేశ్వరరావు, -రావెళ్ల అరవింద్, ప్రతినిధులు టి. వెంగళరావు, తొర్తి సురేష్, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ
# ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

– ఆవిర్భదినోత్సవ వేడుకల్లో పాల్గొని సంబరాలు చేసుకున్న నాయకులు



అశ్వాపురం, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు, తెలంగాణ రాష్ట్రం సాధించిన రథసారథి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో పాటు, గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనల వర్గాల అభివృద్ధి కోసం కేసీఆర్ కృషి చేశారని అన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ సర్కార్ అధికారంలోకి రానుందని తెలిపారు. అనంతరం మిఠాయిలు, పండ్లు పంచి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రజలకు అండగా ఉచిత హెల్త్ క్యాంప్

కొత్తగూడెం / కలెక్టరెట్, ఏప్రిల్ 27 ( ప్రజాజ్యోతి ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృతి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు విచ్చేసిన ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. శేఖరం బంజర వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజలకు తక్షణ సహాయకారిగా నిలిచింది. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో దూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, మహిళలు అలసటతో ఇబ్బందులకు ఎదుర్కొనే వారికి అందుబాటులో ఉండేందుకు ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఉచిత హెల్ప్ క్యాంప్ నందు సూపర్‌వైజర్ శంకుంతల, ఏఎన్ఎం రోజా , ఆశా కార్యకర్త శ్రీలత సేవలందిస్తూ అవసరమైన టాబ్లెట్లు ప్రజలకు అందజేశారు. అలాగే డీహైడ్రేషన్ నివారణకు ఓఆర్ఎస్ (ఓఆర్ఎస్ ) ప్యాకెట్లు పంపిణీ చేయడం విశేషం. అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఈ సేవలను వినియోగించుకుని ఊరట పొందారు. గ్రీవెన్స్ హాల్ సమీపంలో నిర్వహించిన ఈ ఉచిత హెల్త్ క్యాంప్‌పై ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ ఇలాంటి సేవలు నిరంతరం కొనసాగించాలని కోరారు. ప్రజలకు దగ్గరగా ఆరోగ్య సేవలు అందించిన ఈ ప్రయత్నం అభినందనీయం అని పలువురు పేర్కొన్నారు.




# కష్టపడ్డారు.. పదవులు పొందారు..

ముత్తయ్య, ఖదీర్‌లకు సన్మానం






గుండాల మార్చి 27. ప్రజా జ్యోతి కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీకి ఇటీవల ఎంపికైన తుంబోయిన ముత్తయ్య, ఎస్.కె ఖదీర్ లను పలువురు ఘనంగా సన్మానించారు సోమవారం మండల కేంద్రంలో వాంకుడు బికోజి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ. నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు వ్యాపారస్తులు గ్రామస్తులు సర్పంచులు వారి ఇరువురిని ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ఈనెల 13న జరిగిన జిల్లా కమిటీలో పొంబోయిన ముత్తయ్యను ఉపాధ్యక్షులుగా, ఎస్.కె ఖదీర్ ను కార్యదర్శిగా జిల్లా కమిటీ లోకి తీసుకున్నారు దీంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపడంతో పాటు వారి ఇరువురిని సన్మానించారు, ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వారి ఉద్దేశించి మాట్లాడారు పార్టీ నిర్మాణానికి కట్టుబడి కష్టపడి పనిచేసిన ఫలితం పదవులు దక్కాయని ఈ పదవులను ప్రజల సమస్యలు పరిష్కరించడానికి మండలం అభివృద్ధికి పునాదులు వేయాలని కోరారు ముత్తయ్య, ఖదీర్ లు మాట్లాడుతూ తమతోపాటు కార్యకర్తలు కష్టపడి పనిచేయడం వల్లనే కాంగ్రెస్ పార్టీ గుర్తించి జిల్లా కమిటీలకు తీసుకుందని ఈ ఫలితం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయడం వల్లనేనని గుర్తింపు దక్కిందన్నారు కాంగ్రెస్ పార్టీ తమపై పెట్టిన బాధ్యతను నెరవేరుస్తామని ఇకముందు పార్టీ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామన్నారుఇకముందు మండల అభివృద్ధికి తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త మానాల వెంకటేశ్వర్లు, మాడే మంగయ్య, సిపిఐ నాయకులు వాగబోయిన ,రమేష్, టిడిపి నాయకులు తోలం సాంబయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాసారపు తిరుపతి, సర్పంచులు ఈసం సంజీవరావు ధిల్లీ వసంతరావు. ఈసం సుమలత ,కాంగ్రెస్ నాయకులు ఓకే బుచ్చయ్య, అబ్దుల్ నవి, కాసిం, మాజీ ఎంపీపీ పద్మ గ్రామస్తులు షాబీర్, బత్తిని సాయన్న, తవిడిశెట్టి నాగరాజు, మానాల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఎరువుల దుకాణాల బంద్ విజయవంతం

**డీలర్ల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన**

**ఎఫ్ఓఎల్ విధానంలోనే ఎరువుల సరఫరా చేయాలి**

**లింక్ ప్రొడక్ట్స్ రద్దు చేయాలి**

**డీలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి**

**నాగూర్ల వెంకటేశ్వర్లు**



వరంగల్ సిటీ ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి): డీలర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎరువులు, పురుగుమందులు, విత్తనాల దుకాణాలు సోమవారం బంద్ నిర్వహించాయి. జాతీయ అసోసియేషన్ పిలుపు మేరకు ఈ ఆందోళన చేపట్టినట్లు తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. వరంగల్ జిల్లా అసోసియేషన్ భవనంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరువుల కంపెనీలు ఫ్రైట్ ఆన్ లొకేషన్ (ఎఫ్ఓఎల్) విధానం సక్రమంగా అమలు చేయకపోవడంతో పాటు యూరియా, కాంప్లెక్స్ ఎరువులపై లింక్ ప్రొడక్ట్స్ పేరుతో బలవంతపు విక్రయాలు చేస్తున్నాయని ఆరోపించారు. హెచ్‌టీ బీటీ విత్తనాలు, గడువు ముగిసిన స్టాక్స్ వంటి సమస్యలు డీలర్లను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని చెప్పారు. డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ బంద్ నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చలవిడిగా లైసెన్సులు మంజూరు చేయకుండా చర్యలు తీసుకోవాలని, బినామీ లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అవగాహన కలిగిన వ్యక్తులు, గుర్తింపు పొందిన సంస్థలకే లైసెన్సులు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైల్వే బ్రేక్ పాయింట్



కారణంగా దూర ప్రాంతాలకు సరుకు రవాణా చేయాల్సి రావడంతో రవాణా ఖర్చులు పెరిగి డీలర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. మార్క్‌ఫెడ్‌కు ఎఫ్ఓఎల్ సౌకర్యం ఉన్నప్పటికీ ప్రైవేటు డీలర్లకు అందకపోవడం అన్యాయమని విమర్శించారు.రైతులకు ఉపయోగపడని విత్తనాలు, మందుల విషయంలో డీలర్లపై కాకుండా తయారీ సంస్థలపై చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలపై కట్టుదిట్టమైన నిఘా అవసరమని సూచించారు. రైతులు ఆన్‌లైన్ లేదా బయటి రాష్ట్రాల నుంచి విత్తనాలు, మందులు కొనుగోలు చేయకుండా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. డీలర్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం డీలర్ల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రైతు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు గౌరీశెట్టి నాగరాజు,పున్నమి రాజేందర్ రెడ్డి,గాయత్రి రాంచంద్ర రెడ్డి,గుర్రం మధు సుదన్ రావు, జిల్లా నాయకులు అమూల్య ప్రవీణ్, పరమేశ్వర్, హరిందర్, రాజేశ్వర్ రావు, రాజేంద్ర యాదవ్, యాదగిరి, జగన్, సంపత్ రెడ్డి, నారాయణ రెడ్డి, ఎలందర్ రెడ్డి, వెంకన్న, పైడి, ఆనందం తో పాటు అనేకమంది డీలర్ లు పాల్గొన్నారు.

## జాతీయ పతాక గద్దెపై గులాబీ జెండా: సదాశివపేటలో రాజకీయ రచ్చ!

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో జాతీయ జెండా గద్దెకు అవమానం జరిగింది. జాతి గౌరవాన్ని దశదిశలా చాటిచెప్పే





జాతీయ జెండా గద్దె రాజకీయ రంగు పులుముకుంది. సదాశివపేట మునిసిపల్ పట్టణంలో జరిగిన ఈ ఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. స్వాతంత్ర గణతంత్ర దినోత్సవాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడాల్సిన చోటా బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగిరింది. దేశ గౌరవానికి చిహ్నమైన జాతీయ పతాక గద్దెను, రాజకీయ ప్రచార వేదికగా మార్చేశారూ బిఆర్ఎస్ నాయకులు.పదేళ్ల పాటు అధికారాన్ని వెలగబెట్టి, రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు పొందిన సీనియర్ నాయకులే ఈ పని చేయడం గమనార్హం. జాతీయ జెండా కోడ్ పట్ల కనీస అవగాహన లేకపోవడమా? లేక కావాలనే చేసిన నిర్లక్ష్యమా? అని స్థానికులు మండిపడుతున్నారు."రాజకీయాలు పార్టీ ఆఫీసులకే పరిమితం కావాలి కానీ, దేశ గౌరవానికి ప్రతీకలైన వేదికల వరకు రావడం దురదృష్టకరం. ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## మరో ఆయిల్ టాంకర్‌పై ఇరాన్ దాడి

మొదటిపేజీ తరువాయి..



జలమార్గాల శాఖ మంత్రి మన్‌దీప్ సింగ్ రణ్‌ధావా తెలిపారు. ఇతర నౌకలతో పాటూ వెళుతున్న ఎమ్‌టీ సిరోన్ నౌకను ఇరాన్ కోస్ట్ గార్డు దళాలు అడ్డగించి హెచ్చరికగా కాల్పులు జరిపాయని చెప్పారు. అయితే, నౌకలో భారతీయ సిబ్బంది అంతా సేఫ్‌గా ఉన్నారని అన్నారు. విదేశాంగ శాఖతో పాటూ ఇతర వర్గాల సమన్వయంతో అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని చెప్పారు. భారత నావికుల భద్రతకు కట్టుబడి ఉన్నామని చెప్పారు.

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవిపై ఆశ లేదని వ్యాఖ్యానించారు. పదవులు అనేవి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. ఒకాయన తాను పోరాడాతానా లేదా అని అన్నారని.. తాను పోరాడి చూపిస్తానని చెప్పుకొచ్చారు. గతంలో తనపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన తన పని ఆగలేదని.. కొనసాగుతోందని స్పష్టం చేశారు. వివాదాస్పద సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. లక్ష్యాలను ఎంచుకొని పనిచేస్తానని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యమకారుల సమస్యలు, ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఇప్పటివరకు చేస్తున్న పనిని సమర్థవంతంగా పూర్తి చేయడానికి తనకు ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని వెల్లడించారు. జయశంకర్‌కు ఇచ్చిన మాట ప్రకారం ముందుకు పోతానని తెలిపారు. గతంలో ఏ రకంగా తన జీవన శైలి ఉందో.. భవిష్యత్తులో కూడా అదేవిధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిలబడతానని.. వారికి ఎప్పుడు అందుబాటులో ఉంటానని కోదండరాం పేర్కొన్నారు మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, మంత్రి మండలికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానన్నారు. రాజకీయాల్లో, జీవితంలో ఎత్తుపల్లాలు వస్తుంటాయి. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు సాగాలి. జూబ్లీహిల్స్‌లో ముస్లింల ఓట్ల కోసమే మంత్రి పదవి ఇచ్చారనేది వాస్తవం కాదు. సీఎం రేవంత్‌రెడ్డి మొదట్నుంచీ మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.

## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం

మొదటిపేజీ తరువాయి..

గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు సూచనలు చేసారు. ఈసందర్భంగా పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం ఉండాలని అభిప్రాయపడ్డారు. సభ గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మెంబర్స్‌కి మరింత ప్రైవసీ ఉండాలన్నారు. పబ్లిక్ గార్డెలో మెంబర్స్ కోసం క్లబ్ ఏర్పాటు చేయాలన్నారు. మెంబర్స్ కోసం వాకింగ్ ట్రాక్,క్రీడల కోసం ఏర్పాట్లు ఉండాలన్నారు. వచ్చే సెషన్ నాటికి సెంట్రల్ హాల్ సిద్ధం కావాలని అన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో ఉండాలని సిఎం రేవంత్ గతంలోనే సూచనలు చేశారు. హెరిటేజ్ భవనాలకు నష్టం జరగకుండా చర్యలు ఉండాలని కూడా సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం భద్రతని పటిష్టం చేయాలన్నారు.

## త్యాగాల పునాదులపై ఏర్పడ్డదే బీఆర్ఎస్



మొదటిపేజీ తరువాయి..

సబ్బండ వర్ణాలను ఏకతాటిపైకి తెచ్చి తెలంగాణ కలను సాకారం చేశారన్నాను. అడుగడుగునా పోరాటాలు చేస్తూ ఢిల్లీ మెడలు వంచిన పార్టీ బీఆర్ఎస్ అని కేటీఆర్ అన్నారు. పదేళ్ల పాలనలో మాజీ సీఎం కేసీఆర్.. రాష్టాన్ని అగ్రభాగాన నిలబెట్టారన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన పార్టీ జెండా ఎగురవేశారు. కాంగ్రెస్, భాజపా పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి.. మళ్లీ బీఆర్ఎస్‌ను పట్టాలెక్కించేందుకు పోరాటం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు పార్టీ పునరంకితం అవుతుందని అన్నారు. సాధించిన తెలంగాణ కోసం అధికారం అప్పగిస్తే పదేండ్ల కాలంలో బాధ్యతగా పని చేసి అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. కానీ, రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఆరాచక పాలన మొదలైందన్నారు.

కాంగ్రెస పాలనకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల తరఫున పోరాడుతున్నది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఏ బాధ్యత అప్పగించినా బీఆర్ఎస్ పార్టీ సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ ప్రజలకు స్వీయ రాజకీయ అస్తిత్వం ఉండాలని ప్రొ.జయశంకర్ అనేవారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్, బీజేపీ నుంచి రక్షించుకునేందుకు ఐక్యంగా పోరాడుదామన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్‌ను సీఎంగా చేసేదాకా దండుగా కదం తొక్కుదామని పిలుపునిచ్చారు. కేసీఆర్ దిశానిర్దేశర కోసం గులాబీ దండు ఎదురుచూస్తోందన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వారియర్స్, పార్టీ కార్యకర్తలకు, జర్నలిస్టులకు,కవులు, కళాకారులు, ఉద్యోగులు సమస్త ప్రజానికానికి వినమ్ర ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ జెండా పండుగ వాడవాడలా పండుగలా కొనసాగింది. తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమ సంస్థగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని సాధించి, రాష్ట్రం పురోగతి సాధించిన గులాబీ జెండా 25 వసంతాలు పూర్తిచేసుకుని 26 వసంతంలోకి అడుపెట్టింది. తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంది. భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ప్లలెలు, పట్నాలు, ఆయా ప్రాంతాల పార్టీల కార్యాలయాల్లో ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణులు గులాబీ జెండాలు ఎగరవేసి పటాకులు కాల్చి, స్వీట్లు పంచి పెట్టి సంబురాలు జరుపుకున్నారు. జైతెలంగాణ, జై కేసీఆర్ నినాదాలతో హోరెత్తించారు. తెలంగాణ రాజకీయ యవనికపై అలుపెరుగని పోరాట పటిమతో, స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన భారత రాష్ట్ర సమితి నేటితో 25 వసంతాలను పూర్తి చేసుకుని, 26వ ఏట అడుగుపెట్టింది. ఈ మైలురాయిని పురస్కరించుకుని ఆ పార్టీ అగ్రనేతలు, మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదని.. ఓ విప్లవమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేటీఆర్ తన సందేశంలో బీఆర్ఎస్ ప్రస్థానాన్ని ఒక మహోజ్వల విప్లవంగా అభివర్ణించారు. నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండాగా, స్వీయ రాజకీయ అస్తిత్వ పతాకం నేటికి 25 వసంతాల మైలురాయిని అధిగమించిందని పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ ముగింపు వేడుకల సందర్భంగా కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్లకు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ ఓ రాజకీయ పార్టీ మాత్రమే కాదని, అది ఒక విప్లవమని, తెలంగాణ అస్తిత్వం కోసం మళ్లీ పునరంకితం కావాల్సిన సమయం వచ్చిందని కేటీఆర్ పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను విమర్శిస్తూ, కేసీఆర్ నాయకత్వ ప్రాముఖ్యాన్ని హరీశ్‌రావు వివరించారు. నాలుగు కోట్ల గొంతులను ఏకం చేసిన ధిక్కార వేదిక బీఆర్ఎస్ అని, ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిందని కొనియాడారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం అడుగంటిందని, అరాచకం తాండవిస్తోందని ఆరోపించారు. ప్రజల గుండెల్లో ఇప్పుడు 'రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలి' అనే నినాదం మార్మోగుతోందని తెలిపారు. నిలిచిపోయిన తెలంగాణ ప్రగతి రథం మళ్లీ పరుగులు తీసే రోజు దగ్గరలోనే ఉందని, గులాబీ జెండా సగర్వంగా మళ్లీ ఎగురుతుందని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967